


Published From Hyderabad, Mahabubnagar and Kadapa

# వార్తా తరంగాలు

జాతీయ దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :26 సంచిక :149 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు గురువారం 08 అక్టోబర్ 2026 పేజీలు :12 వెల రూ5 /-

## ఓటు విలువను కాపాడే రాహుల్ పోరాటాన్ని

# బారికేడ్లు ఆపలేవు..

**ఓటు చోరీ ఆరోపణలకు ఎన్నికల సంఘం బహిరంగ సమాధానాలు ఇవ్వాలి**

**ప్రజాప్రతినిధులను అదుపులోకి తీసుకున్నంత మాత్రాన వారి ప్రశ్నలను అణచలేరు**

**ఎన్నికల పారదర్శకతపై దేశవ్యాప్త చర్చకు దారితీసిన రాహుల్ గాంధీకి అభినందనలు**

**హైదరాబాద్, అక్టోబర్ 7:**"ప్రజల ఓటు విలువను కాపాడాలంటూ రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటాన్ని పోలీసు బారికేడ్లతో ఆపలేరు. ప్రజాప్రతినిధులను అదుపులోకి తీసుకున్నంత మాత్రాన వారు లేవనెత్తిన ప్రశ్నలు మాయమైపోవు. సమాధానం కోసం నిలబడిన గొంతును అడ్డుకుంటే, ఆ ప్రశ్న మరింత బలంగా దేశమంతటా ప్రతిధ్వనిస్తుంది," అని నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖల మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎన్నికల పారదర్శకత కోసం దృఢంగా నిలబడి, ప్రతిపక్ష నిరసనకు నాయకత్వం వహించిన రాహుల్ గాంధీకి ఆయన అభినందనలు తెలిపారు. ఢిల్లీలో ఎన్నికల సంఘం వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించిన రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకోవడం, అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య జవాబుదారీతనంపై మరింత చర్చకు దారితీసిందని ఉత్తమ్ పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల సవరణ, ఎన్నికల ప్రక్రియ నిష్పాక్షికతపై వివరణ కోరుతున్న నాయకులను అడ్డుకున్న దృశ్యాలు ప్రజల దృష్టిని ఆకర్షించాయని అన్నారు. "బారికేడ్ల ఎత్తుతో ప్రజాస్వామ్య - మిగతా3లో



## ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల

# మైలురాయి పూర్తి

**అందుకు దేశ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా**

**ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల మైలురాయిని పూర్తి చేసుకున్న మోదీ**

**ఈ స్థాయికి చేరుకుంటానని తాను ఎన్నడూ ఊహించలేదని వ్యాఖ్య**

**ప్రజల నిరంతర ఆశీర్వాదంతోనే ఇది సాధ్యమైందంటూ దేశ ప్రజలకు కృతజ్ఞతలు**

**దేశ ప్రజలే తనకు దైవ స్వరూపమని, వారి నమ్మకమే తన బలమన్న ప్రధాని**

**2001 అక్టోబర్ 7న గుజరాత్ సీఎంగా మొదలైన ఆయన ప్రస్థానం**



ప్రభుత్వాధినేతగా తాను నిరంతరాయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకమే తనకు అతిపెద్ద బాధ్యత అని, తనపై ఈ దేశంలోని ప్రతి పౌరుడికీ గొప్ప హక్కు ఉందని ఆయన అన్నారు. నేడు ఢిల్లీలో జరిగిన 'వికసిత్ భారత్ సంకల్ప్ సభ'లో పాల్గొన్న మోదీ, ఈ చారిత్రక మైలురాయి సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీకి ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలు చల్లుతూ, బీజేపీ జెండాలు ఊపుతూ 'భారత్ మాతా కీ జై', 'స్వాగత్ హై భాయ్ స్వాగత్ హై, మోదీజీ కా స్వాగత్ హై' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చాలామంది - మిగతా3లో

## తెలంగాణను అత్యుత్తమ పెట్టుబడి

# గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి

: సీఎస్



**హైదరాబాద్, అక్టోబరు 7** : పెట్టుబడులను ఆకర్షించేందుకు సమన్వయంతో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశాన్ని సీఎస్ సంజయ్ జాజు అధ్యక్షతన సచివాలయంలో ఈరోజు (బుధవారం) నిర్వహించారు. తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎస్ ఆదేశించారు.

**తెలంగాణను అగ్రగామిగా నిలపాలి..**

పారిశ్రామికవేత్తలకు వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు కల్పించాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు. పెట్టుబడుల అవకాశాలను దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన సంస్థలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని సూచించారు. పెట్టుబడుల ప్రతిపాదనలను వేగంగా పరిశీలించి కాలపరిమితిలో కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో పెట్టుబడుల ప్రక్రియను వేగవంతం చేయాలని మార్గనిర్దేశం చేశారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా ఇన్వెస్ట్ తెలంగాణ కీలక వేదిక కానుందని వెల్లడించారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో తెలంగాణను అగ్రగామిగా నిలపాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు.

## యాదాద్రి ప్లాంట్‌పై

# హరీశ్‌కు భట్టి సవాల్..

**రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!**

**బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ**

**గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి**

**జెన్‌కో, ట్రాన్స్‌కోల ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన డిప్యూటీ సీఎం**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని



తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం - మిగతా3లో



## కొనసాగుతున్న

# రుతుపవనాల నిష్క్రమణ..

**హైదరాబాద్, అక్టోబరు 7:**తెలుగురాష్ట్రాలకు భారత వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. శీతాకాలంలో కూడా వేసవి తలపించే ఉక్కపోత నుంచి తెలుగురాష్ట్రాల ప్రజలకు ఉపశమనం కల్పిస్తూ.. నేడు ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బంగాళాకాతంలోని ఉపరితల ఆవర్తనం, నైరుతి రుతుపవనాల ఉపసంహరణ కొనసాగుతున్న ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. అలాగే కొన్ని ప్రాంతాల్లో పొడి వాతావరణం, మరికొన్ని ప్రాంతాల్లో - మిగతా3లో

## ఏ బాధ్యత అప్పగించినా

# శిరసావహిస్తానని వ్యాఖ్య

**త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం..**

**బండి సంజయ్ నోట ఆసక్తికర మాటలు!**

**బీజేపీ తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న కేంద్ర మంత్రి**

**పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని వెల్లడి**

**కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి డ్రామాలని విమర్శ**



కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు త్వరలో తెలంగాణ బీజేపీలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే ప్రచారం జరుగుతున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు ఎన్నో పదవులు, అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని, కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పడం అంతా డ్రామానేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై పోరాడే సత్తా బీఆర్ఎస్‌కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపించారు. 1946లో కాంగ్రెస్ పీసీసీలన్నీ సర్దార్ పటేల్ ప్రధాని కావాలని ప్రతిపాదించినా.. నెహ్రూను ప్రధాని చేశారని విమర్శించారు. దేశంలో బోగస్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్సే చెప్పిందని, ఇప్పుడు వాటిని తొలగిస్తుంటే ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు. ప్రధాని మోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదన్నారు.

# ఉద్యోగులకు రెండు డీఏలు

## ప్రభుత్వంపై ఏటా రూ. 2,500 కోట్ల అదనపు భారం...

**హైదరాబాద్, అక్టోబరు 7:**దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరవు భత్యాన్ని (డీఏ) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 1వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2024 జనవరి 1 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి, 2024 జులై 1 నుంచి 40.04 శాతానికి పెరగనుంది. దీంతో ఉద్యోగుల డీఏ మొత్తం 6.37 శాతం పెరిగినట్లయింది. పెరిగిన డీఏను అక్టోబరు నెల వేతనంతో కలిపి చెల్లించనున్నారు. అంటే నవంబరు 1వ



తేదీన ఈ మొత్తం ఉద్యోగుల ఖాతాల్లో జమ కానుంది. 2024 జనవరి నుంచి 2026 సెప్టెంబర్ వరకు పేరుకుపోయిన బకాయిలను జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) ఖాతాల్లో జమ చేస్తారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) పరిధిలోకి వచ్చే వారికి ఈ బకాయిలను విడతల వారీగా చెల్లించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ ఖజానాపై ఏటా సుమారు రూ. 2,500 కోట్ల అదనపు భారం పడనుందని అంచనా. కేవలం బకాయిల చెల్లింపు కోసమే దాదాపు రూ. 6,174 కోట్లు అవసరమవుతాయి. తాజా పెంపుతో రాష్ట్రంలోని సుమారు 7 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, ఇతర అర్హత కలిగిన సిబ్బంది లబ్ధి పొందనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే వెల్లడించారు.

# హైదరాబాద్ లో తగ్గిన బస్సు చార్జీలు

**హైదరాబాద్, అక్టోబరు 7:**హైదరాబాద్ ప్రజలకు టీజీఎస్‌ఆర్టీసీ దసరా రానున్న క్రమంలో శుభవార్త అందించింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు తిరుగుతున్న పుష్పక్ బస్సుల్లో ఛార్జీలకు సంబంధించి ఆర్టీసీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. పుష్పక్ బస్సుల్లో ఛార్జీలను భారీగా తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఏకంగా ఛార్జీలను 40 శాతం వరకు తగ్గిస్తున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అంచూరి శ్రీధర్ ప్రకటన జారీ చేశారు. బుధవారం నుంచే ఈ చార్జీలను అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ తగ్గింపు తర్వాత ఏయే ప్రాంతాల నుంచి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే బస్సుల్లో ఛార్జీలు ఎలా ఉన్నాయనేది ఒకసారి





చూద్దాం. లింగంపల్లి నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు నడుస్తున్న పుష్పక్ బస్సుల్లో - మిగతా3లో

వార్తాతరంగాలు
గురువారం 08 అక్టోబర్ 2026

# సంపాదకీయం

## అమెరికా నిజంగానే దివాళా తీస్తుందా?

మొదటి నుంచీ ఎలాన్ మస్క్‌కి ఒక ప్రత్యేకత ఉంది. ఇతరులు భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నప్పుడు.. తాను ఆ భవిష్యత్తును తయారు చేయాలని ప్రయత్నిస్తుంటారు. ఎలక్ట్రిక్ కార్ల నుంచి అంతరిక్ష ప్రయాణం వరకు ఆయన చేసిన ప్రయోగాలు అందుకు ఉదాహరణ. అందుకే అమెరికా ఆర్థిక భవిష్యత్తుపై ఆయన చేసిన హెచ్చరికను కూడా మార్కెట్లు, టెక్ ప్రపంచం, పెట్టుబడిదారులు ఆసక్తిగా గమనిస్తున్నాయి. " అమెరికా దివాళా తీసే అవకాసం ఉంది" అని చెప్పినప్పుడు అది సాధారణ కామెంట్‌గా మిగలలేదు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వర్గాల్లో చర్చ మొదలైంది.మస్క్ చెప్పింది నిజంగా అమెరికా రేపే దివాళా తీస్తుందన్న హెచ్చరికేనా? లేక భారీగా పెరుగుతున్న అప్పులు, వడ్డీ భారం, బడ్జెట్ లోటు గురించి ఆయన చెబుతున్న అసలు సమస్యను మనం మరో కోణంలో చూడాలనా? అమెరికా జాతీయ రుణం గురించి మాట్లాడినప్పుడు మస్క్ ఈ తీవ్రమైన హెచ్చరిక చేశారు. ఏఐ రోబోటిక్స్ సాంకేతికతలు గనుక లేకపోతే అమెరికా ఆర్థికంగా తీవ్ర చిక్కుల్లో పడుతుందని, అప్పుల ఊబి నుంచి గట్టెక్కడానికి ఇవి తప్ప మరో మార్గం లేదని ఆయన స్పష్టం చేశారు.అయితే మస్క్ మాటల అంతరార్థం "అమెరికా దగ్గర రూపాయి (డాలర్) కూడా లేకుండా పోయింది" అని కాదు; పెరుగుతున్న అప్పుల వేగాన్ని దేశ ఆర్థిక వృద్ధి దాటలేకపోతే అసలు సమస్య మొదలవుతుందనేదే ఆయన ఆందోళన. అమెరికా ఇప్పటికే అప్పులపై చెల్లిస్తున్న వడ్డీ ఖర్చు రికార్డు స్థాయికి చేరడమే ఈ భయానికి ప్రధాన కారణం.అమెరికా జాతీయ రుణం ఇప్పటికే 40 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న ఆర్థిక విధానాలు దీర్ఘకాలంలో స్థిరంగా కొనసాగలేవని, రుణం–జీడీపీ నిష్పత్తి భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని అమెరికా ట్రెజరీ స్వయంగా అంగీకరించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందిఇక్కడ అసలు సమస్య అప్పు చేయడం మాత్రమే కాదు, దానిపై చెల్లిస్తున్న వడ్డీ భారం ఏటికేటా కొండలా పెరిగిపోవడం. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వం కేవలం అప్పులపై వడ్డీ చెల్లించడానికే ఏడాదికి సుమారు 1 ట్రిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది. అంటే ప్రభుత్వం సేకరించే ప్రతి ఐదు డాలర్ల ఆదాయంలో దాదాపు ఒక డాలర్ కేవలం వడ్డీలకే సరిపోతోంది. "అప్పు చేసి పప్పు కూడు తిన్నంత కాలం బాగానే ఉన్నా, అసలు కంటే వడ్డీయే ఎక్కువైనప్పుడు" అసలు కథ మొదలవుతుంది. అమెరికా విషయంలో సరిగ్గా ఇదే జరుగుతుండటంతో ఆర్థిక నిపుణులు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆమోదయోగ్యమైన 'రిజర్వ్ కరెన్సీ' అయిన డాలర్‌ను ముద్రించే అధికారం అమెరికాకు ఉంది. కాబట్టి దేశం పూర్తిగా దివాళా తీసి, మూతపడిపోతుందనే కోణంలో మస్క్ వ్యాఖ్యలను చూడలేం. కానీ, పెరుగుతున్న అప్పుల వల్ల వడ్డీ భారం పెరిగి, దానికోసం మరింత అప్పు చేయాల్సి రావడం, దానివల్ల మార్కెట్‌లో వడ్డీ రేట్లు మరింత పెరిగిపోవడం లాంటి 'డెట్ స్పైరల్' ఏర్పడే ప్రమాదం ఖచ్చితంగా ఉంది. దిగ్గజ ఆర్థికవేత్త రే డాలియో, జేపీ మోర్గాన్ సీఈఓ జేమీ డైమన్ వంటి వారు కూడా ఇదే రుణ విషవలయం గురించి అమెరికాను హెచ్చరించడం గమనార్హం.అప్పుల సుడిగుండం నుంచి బయటపడటానికి ఏ దేశానికైనా రెండే మార్గాలుంటాయి: ఒకటి ఖర్చులు తగ్గించుకోవడం, రెండు ఆర్థిక వ్యవస్థను వేగంగా పెంచడం. మస్క్ రెండవ మార్గాన్ని ఎంచుకున్నారు. రోబోటిక్స్ రంగాల వల్ల మానవ ఉత్పాదకత పదింతలు పెరిగితే, వస్తువులు, సేవల ఉత్పత్తి విపరీతంగా పెరుగుతుంది. తద్వారా ఆర్థిక వ్యవస్థ పరిమాణం పెరిగి, ప్రభుత్వానికి పన్నుల రూపంలో భారీ ఆదాయం వస్తుంది.ఫలితంగా అప్పు–జీడీపీ నిష్పత్తి తగ్గుతుందని మస్క్ భావిస్తున్నారు. ఆయన ఆలోచనలో రోబోట్ అనేది కేవలం ఒక యంత్రం కాదు, దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు తీగెత్తించే గ్రోత్ ఇంజిన్. అయితే, అంత త్వరగా అంతటి ఉత్పాదకతను సాధించగలదా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి.అమెరికాలో పెద్ద ఆర్థిక సంక్షోభం తలెత్తితే అది వారి సొంత సమస్య మాత్రమే కాదని, గ్లోబల్ ఎకానమీలో భాగంగా భారత్‌పై కూడా దాని ప్రభావం ఖచ్చితంగా ఉంటుందని మనం గ్రహించాలి. అమెరికా బాండ్ యీల్డ్స్ పెరిగితే విదేశీ పెట్టుబడిదారులు భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి తమ డబ్బును ఉపసంహరించుకుని అమెరికా ఆస్తుల్లో పెట్టుబడి పెడతారు. దీనివల్ల భారత స్టాక్ మార్కెట్లలో హెచ్చుతగ్గులు రావడమే కాకుండా రూపాయి విలువ పడిపోయే అవకాశం ఉంది.డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడితే మన దిగుమతుల ఖర్చు భారీగా పెరుగుతుంది. ముఖ్యంగా భారత్ అత్యధికంగా దిగుమతి చేసుకునే క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగి, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు రవాణా ఖర్చులు ప్రియమవుతాయి. రవాణా ఖర్చులు పెరిగితే నిత్యావసరాలు, కూరగాయల ధరలు పెరిగి హైదరాబాద్‌లో ఉండే ఒక సామాన్య కుటుంబం నెలవారీ బడ్జెట్‌పై నేరుగా ప్రభావం పడుతుంది. భారతీయ ఐటీ రంగానికి ఇది రెండు రకాల పరిణామాలను తెచ్చిపెట్టవచ్చు. ఒకవైపు అమెరికా కంపెనీలు ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రాజెక్టులను కుదిస్తే ఐటీ అవుట్‌సోర్సింగ్‌పై ఒత్తిడి పెరుగుతుంది. మరోవైపు, తమ ఖర్చులను వేగంగా తగ్గించుకోవడానికి వారు ఆశ్రయిస్తే, మన ఐటీ కంపెనీలకు సరికొత్త అవకాశాలు తలుపు తడతాయిమొత్తానికి, మస్క్ చెప్పినట్లుగా అమెరికా వెంటనే దివాళా తీయకపోవచ్చు కానీ, పెరుగుతున్న అప్పులు మరియు వడ్డీ భారం నిజంగానే ఆ దేశానికి పెద్ద తలనొప్పిగా మారాయి. మస్క్ హెచ్చరికలో కొంత అతిశయోక్తి ఉన్నప్పటికీ, అమెరికా అప్పుల సమస్యను ప్రపంచం ఇక ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయలేదనేది పచ్చి నిజం.అందుకే ఇప్పుడు ఆలోచించాల్సింది "అమెరికా దివాళా తీస్తుందా,లేదా?" అని కానే కాదు, పెరుగుతున్న అప్పుల భారం కంటే వేగంగా, అమెరికా తన ఆర్థిక వ్యవస్థను పరుగులు తీగెత్తించగలదా లేదా అనేదే! దీనికి కాలమే సమాధానం చెప్పాలి.

## 40 మంది పౌరసత్వాల రద్దుకు అమెరికా రంగం సిద్ధం!

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:**అమెరికా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మోసపూరిత మార్గాల్లో, నేర చరిత్రను దాచిపెట్టి అమెరికా పౌరసత్వం పొందిన 40 మంది విదేశీయుల పౌరసత్వాలను రద్దు చేయడానికి రంగం సిద్ధం చేసింది. వీరిలో ఒక భారతీయుడు కూడా ఉండటం గమనార్హం. అమెరికా ఆధునిక చరిత్రలో ఇదే అతిపెద్ద 'డీ–న్యాచురలైజేషన్' (పౌరసత్వ రద్దు) చర్యగా ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు అమెరికా న్యాయశాఖ (డీవోజే) ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది.న్యాయశాఖ వివరాల ప్రకారం, ఈ ఏడాది ఆగస్టు 21 నుంచి అక్టోబర్ 2 మధ్య దేశంలోని 19 ఫెడరల్ డిస్ట్రిక్ట్ కోర్టుల్లో మొత్తం 40 మందిపై సివిల్ కేసులు దాఖలు చేశారు. వీరంతా తీవ్రమైన నేరాలకు పాల్పడటం లేదా పౌరసత్వం కోసం దరఖాస్తు చేసేటప్పుడు కీలక వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా దాచి, తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. "గూఢచర్యం నుంచి మైనర్లపై లైంగిక నేరాల వరకు అనేక తీవ్రమైన నేరాలకు పాల్పడిన వీరు, తమ గతాన్ని దాచిపెట్టి పౌరసత్వం పొందారు" అని అటార్నీ జనరల్ టాడ్ బ్లాంచ్



తెలిపారు. పౌరసత్వ ప్రక్రియలో మోసాన్ని ఎంతమాత్రం సహించేది లేదని సివిల్ డివిజన్ అసిస్టెంట్ అటార్నీ జనరల్ బ్రెట్ ఎ. షుమేట్ స్పష్టం చేశారు.పౌరసత్వం రద్దు జాబితాలో కాలిఫోర్నియాలో నివసిస్తున్న 55 ఏళ్ల భారతీయుడు బల్విందర్ సింగ్ కూడా ఉన్నారు. ఇతను రెండు వేర్వేరు గుర్తింపులతో అమెరికా అధికారులను మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. 1992లో ఒక ఐడెంటిటీతో ఇమ్మిగ్రేషన్ కోసం దరఖాస్తు చేసుకుని, ఆ తర్వాత 2003లో మరో ఐడెంటిటీతో పర్మినెంట్ రెసిడెంట్ హోదా పొందాడు. 2009లో రెండో ఐడెంటిటీతోనే పౌరసత్వం కూడా సంపాదించాడు. అయితే, వేలిముద్రల ఆధారంగా రెండు దరఖాస్తులు చేసింది ఒకే వ్యక్తి అని అధికారులు గుర్తించారు.ఈ జాబితాలో చైనాకు గూఢచర్యం చేశాడన్న ఆరోపణలపై 200 నెలల జైలు శిక్ష అనుభవిస్తున్న అమెరికా నౌకాదళ మాజీ సైనికుడు జిన్‌చావో వీ కూడా ఉన్నాడు. ఇతరులపై హత్య, మనీ లాండరింగ్, లైంగిక నేరాలు, పన్ను ఎగవేత, వివాహ మోసాలు వంటి తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ఈ 40 మందిలో మెక్సికో, పాకిస్థాన్, చైనా, నేపాల్, ఇరాన్, నైజీరియాతో పాటు 20కి పైగా దేశాలకు చెందిన వారున్నారు.ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ చట్టం ప్రకారం, కోర్టులు వీరిపై వచ్చిన ఆరోపణలు నిజమని తేలిస్తే పౌరసత్వం రద్దవుతాయి. ఆ తర్వాత వారిని దేశం నుంచి బహిష్కరించే (డిపోర్టేషన్) ప్రక్రియను ప్రారంభిస్తారు. ప్రస్తుతం ఈ కేసులన్నీ ప్రారంభ దశలోనే ఉన్నాయి.

## సైబర్ మోసాల నుంచి రక్షణకు అప్రమత్తతే ఆయుధం

**ఫేక్ ఆఫర్లు, డిజిటల్ అరెస్టులను నమ్మొద్దు..**

**విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి**

**సైబర్ సురక్షిత సమాజ నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర:**

**సైబర్ భద్రత పోస్టర్స్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డా. శబరీష్,**




**మహబూబాబాద్:**సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండటమే వాటి బారిన పడకుండా రక్షించుకునేందుకు ప్రధాన ఆయుధమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, అన్నారు. కురవి మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్వహించిన సైబర్ అవగాహన కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్య, బ్యాంకింగ్, షాపింగ్, కమ్యూనికేషన్ వంటి ప్రతి రంగంలో సాంకేతికత వినియోగం పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తత అవసరమన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, డిజిటల్ పేమెంట్స్, ఆన్‌లైన్ షాపింగ్ వంటి వాటిని ఉపయోగించే సమయంలో వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.

ఫేక్ ఆఫర్లు, బహుమతుల పేరుతో మోసాలకు గురికావద్దు

పండుగలు, ప్రత్యేక సందర్భాలను ఆసరాగా చేసుకుని తక్కువ ధరలు, భారీ డిస్కౌంట్లు, ఉచిత బహుమతులు, లక్కీ డ్రాలు అంటూ సైబర్ నేరగాళ్లు పంపే ఫేక్ లింకులు, మెసేజ్‌లను నమ్మవద్దన్నారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయడం, తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం ద్వారా వ్యక్తిగత, ఆర్థిక సమాచారం నేరగాళ్ల చేతికి వెళ్లే అవకాశం ఉందని హెచ్చరించారు.డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులకు భయపడొద్దుపోలీసులు, సీబీఐ, ఈడీ, కోర్టు అధికారులు అంటూ వీడియో కాల్స్ చేసి కేసుల పేరుతో బెదిరించడం, విచారణ పేరుతో గంటల తరబడి ఆన్‌లైన్‌లో ఉంచడం, డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేయడం వంటి డిజిటల్ అరెస్ట్ మోసాలు పూర్తిగా నకిలీవని ఎస్పీ స్పష్టం చేశారు. నిజమైన ప్రభుత్వ సంస్థలు వీడియో కాల్‌లో అరెస్ట్ చేసి డబ్బులు చెల్లించాలని ఆదేశించవని తెలిపారు. ఇలాంటి కాల్స్ వస్తే భయపడకుండా వెంటనే కాల్‌ను డిస్‌కనెక్ట్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**ఫేక్ ఐడీలు, సోషల్ మీడియా మోసాలపై జాగ్రత్త**

సోషల్ మీడియాలో పరిచయం లేని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలు పంచుకోవద్దని ఎస్పీ సూచించారు. ఇతరుల పేరుతో సృష్టించిన ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు, ఫేక్ ప్రొఫైల్స్ ద్వారా మోసాలు జరిగే అవకాశం ఉందన్నారు. స్నేహితులు లేదా బంధువుల పేరుతో డబ్బులు అడిగే మెసేజ్‌లు వచ్చినప్పుడు, వారికి నేరుగా ఫోన్ చేసి నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని తెలిపారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు, వృద్ధులు సైబర్ నేరగాళ్ల మోసాలకు గురికాకుండా పిల్లలు వారికి డిజిటల్ భద్రతపై వివరించాలని అన్నారు.

మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం

ఆన్‌లైన్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు. వీలైనంత త్వరగా ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన మొత్తాన్ని నిలిపివేసే అవకాశం ఉంటుందని చెప్పారు. సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసులతో పాటు ప్రజలు, విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని కోరారు.

**సైబర్ సురక్షిత సమాజ నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర**

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి ప్రయోజనాల కోసం వినియోగించుకోవాలని, సైబర్ నేరాలపై తమకు తెలిసిన సమాచారాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులతో పంచుకోవాలని ఎస్పీ సూచించారు. అప్రమత్తత, అవగాహన, బాధ్యతాయుతమైన డిజిటల్ వినియోగంతోనే సైబర్ సురక్షిత సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు.

## రెండు వద్దు..మూడు ముద్దు...

**హైదరాబాద్, అక్టోబరు 7:**దేశంలో ఇళ్ల కొనుగోలుదారుల ప్రాధాన్యతల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు 2బీహెచ్ కే ఇళ్లకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ప్రజలు, ఇప్పుడు విశాలమైన 3బీహెచ్ కే ఇళ్ల వైపు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ 'అనరాక్' నిర్వహించిన తాజా 'వినియోగదారుల సెంటిమెంట్ సర్వే – ౧1 2026'లో ఈ ఆసక్తికర విషయం వెల్లడైంది. దేశవ్యాప్తంగా 14 ప్రధాన నగరాల్లో 8,320 మందిపై ఈ సర్వే నిర్వహించారు.సర్వే ప్రకారం, ఇల్లు కొనాలనుకుంటున్న వారిలో అత్యధికంగా 48% మంది 3బీహెచ కే ఫ్లాట్లకే తమ మొదటి ఓటు వేశారు. ఆ తర్వాత 38% మంది 2బీహెచ్ కే ఇళ్లను ఎంచుకున్నారు. కేవలం 3బీహెచ్ కే లే కాకుండా, 4బీహెచ్ కే లేదా అంతకంటే పెద్ద ఇళ్లపై ఆసక్తి చూపుతున్న వారి సంఖ్య కూడా 2024 ప్రథమార్థంలో 3% ఉండగా, ఇప్పుడు 5 శాతానికి పెరగడం గమనార్హం.నగరాల వారీగా చూస్తే, అహ్మదాబాద్‌లో అత్యధికంగా 57% మంది 3బీహెచ్ కే ఇళ్లను కోరుకుంటుండగా, చెన్నై, ఢిల్లీ–ఎన్సీఆర్ లో 53% మంది, హైదరాబాద్‌లో 52% మంది పెద్ద ఇళ్లవైపే



మొగ్గుచూపుతున్నారు. బెంగళూరు, కోల్‌కతాలలో 46% మంది ఉండగా, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో మాత్రం అత్యల్పంగా 39% మంది మాత్రమే 3 బీహెచ కేలను ఇష్టపడుతున్నారు.ఈ మార్పు కేవలం విస్తీర్ణంలోనే కాకుండా బడ్జెట్‌లోనూ కనిపిస్తోంది. కొనుగోలుదారులలో 34% మంది రూ. 90 లక్షల నుంచి రూ. 1.5 కోట్ల మధ్య ధర ఉండే ఇళ్లను ఎంచుకుంటున్నారు. మరో 27% మంది రూ. 1.5 కోట్లకు పైబడిన ఇళ్లపై ఆసక్తి చూపడం విశేషం. రూ. 45 లక్షలలోపు బడ్జెట్ ఇళ్లకు ఆదరణ గణనీయంగా తగ్గింది. సర్వేలో పాల్గొన్న వారిలో 68% మంది సొంత వాడకం కోసమే ఇల్లు కొంటున్నామని చెప్పగా, 32% మంది పెట్టుబడి కోసం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.ఆస్తుల ధరలు పెరుగుతున్నాయని 65% మంది ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ, కొనుగోలు ప్రణాళికల నుంచి ఎక్కువ మంది వెనక్కి తగ్గడం లేదు. 44% మంది ఎలాగైనా కొనాలని భావిస్తుండగా, 38% మంది కొద్దికాలం వాయిదా వేయొచ్చని తెలిపారు. ఈ మార్పులపై అనరాక్ గ్రూప్ ఛైర్మన్ అనూజ్ పురి మాట్లాడుతూ, "ధరలు పెరుగుతున్నప్పటికీ, కొనుగోలుదారులు విశాలమైన, నాణ్యమైన జీవనశైలికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రీమియం ఇళ్లపై ఆకాంక్ష కేవలం ధనవంతులకే పరిమితం కాదని, మధ్యతరగతిలోనూ ఈ ధోరణి బలపడుతోందని" వివరించారు. ఇప్పటికీ 60% మంది భారతీయులు స్టాక్స్, బంగారం, ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే రియల్ ఎస్టేట్‌నే అత్యుత్తమ పెట్టుబడిగా భావిస్తున్నట్లు ఈ సర్వే స్పష్టం చేసింది.

## కొత్త ల్యాండ్ పూలింగ్ తో అభివృద్ధి చేసిన ప్లాట్లు

**హైదరాబాద్, అక్టోబరు 7:**భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులకు భూసేకరణ ఖర్చు పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. భూములు తీసుకుని డబ్బులు చెల్లించే విధానానికి బదులుగా.. భూయజమానులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇచ్చేలా రాష్ట్రవ్యాప్తంగా కొత్త ల్యాండ్ పూలింగ్ విధానాన్ని తీసుకురానున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం మూసీ ప్రక్షాళన, హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ పరిధిలోని కొన్ని ప్రాజెక్టుల్లో ఈ విధానం అమలవుతోంది. అక్కడ మంచి ఫలితాలు వస్తే రాష్ట్రంలోని సాగునీరు, రహదారులు, భవనాలు సహా వివిధ శాఖల ప్రాజెక్టులకు దీనిని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇందుకోసం తెలంగాణ సమగ్ర ప్రాంత అభివృద్ధి, ప్రణాళిక బిల్లు–2026ను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ విధానం అమల్లోకి వస్తే హెచ్ఎండీఏ, పట్టణాభివృద్ధి సంస్థలు, జిల్లా కలెక్టర్లు సహా ప్రభుత్వం గుర్తించే ఇతర సంస్థలు ల్యాండ్ పూలింగ్ చేపడతాయి.రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే, ప్రతిపాదిత బుల్లెట్ రైలు టెర్మినల్ వంటి ప్రాజెక్టులకు వేల ఎకరాలు అవసరం. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో భూముల అవసరం ఎక్కువగా ఉంది. దీంతో ప్రభుత్వం ఈ విధానంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.ఈ పథకంలో పట్టా భూముల యజమానులతో పాటు అసైన్డ్ భూములు, సీలింగ్ మిగులు భూములు, భూదాన్ భూములు, కొన్ని ప్రభుత్వ భూముల ఆక్రమణదారులకు కూడా ప్రయోజనం కల్పించనున్నారు. అయితే తిరిగి ఇచ్చే భూమి విస్తీర్ణం, భూమి హక్కు, ప్రాంతాన్ని బట్టి మారుతుంది.ఈ విధానంలో రెండు మార్గాలను ప్రతిపాదించారు. యజమానులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పూలింగ్ కోరితే దాన్ని 'కన్సెంట్ బేస్డ్ ల్యాండ్ పూలింగ్'గా పరిగణిస్తారు. రింగ్ రోడ్లు, పారిశ్రామిక కారిడార్లు, కొత్త పట్టణాల వంటి కీలక ప్రాంతాల్లో ప్రభుత్వం స్వయంగా చేపట్టే పూలింగ్‌ను 'గైడెడ్ ల్యాండ్ పూలింగ్'గా పేర్కొన్నారు.మూసీ ప్రాజెక్టు, హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ ప్రాజెక్టులకు ఇప్పటికే ప్రభుత్వం జీవో 240, జీవో 243 జారీ చేసింది. వీటి ప్రకారం పట్టా భూములకు ఎకరానికి గరిష్ఠంగా 1,400 చదరపు గజాలు లేదా అభివృద్ధి చేసిన భూమిలో 50 శాతం వాటా.. ఏది తక్కువైతే అది లభిస్తుంది. సరస్సులు, నదుల బఫర్ ప్రాంతాల్లో ఎకరానికి 800 చదరపు గజాలు, ఎఫ్‌టీఎల్ ప్రాంతాల్లో 400 చదరపు గజాల వరకు ఇవ్వనున్నారు.భూసేకరణ చట్టాన్ని పక్కన పెట్టేందుకే ఈ విధానం కాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలకు నోటీసులు, అభ్యంతరాలకు అవకాశం, పరిహారం, పునరావాసం వంటి నిబంధనలు కొనసాగుతాయని చెబుతున్నారు.

## హుస్నాబాద్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ :**మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి ఆందోళన చేశారు . నిరసనలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ లు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,సర్పంచ్ లు ముఖ్య నేతలు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ సాక్షిగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని సంకల్పంతో ఇక్కడ నిరసన తెలుపుతున్నాం. ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నాం అదే విధంగా మరోసారి రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతున్న పరిస్థితుల్లో వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. రాజ్యాంగబద్ధంగా స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం ప్రజల విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉంది కానీ ఎన్నికల ప్రక్రియలో ఓట్ల తొలగింపు, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అనేక సందర్భాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని, ఓటర్ల



జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరింది. అయినప్పటికీ దేశవ్యాప్తంగా ఓట్ల తొలగింపు జరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అందుకే కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ఓటు బచావో-దేశ్ బచావో అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు.ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గే,కేసీ వేణుగోపాల్ తదితర నాయకులను అరెస్ట్ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది ప్రజల తరపున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ప్రజల గొంతుకను అణచివేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచలేరు. ఈ అరెస్టులకు నిరసనగా దేశ రాజధాని ఢిల్లీ నుంచి హైదరాబాద్ వరకు కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి కూడా ఢిల్లీలో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో పాల్గొని అరెస్టులను ఖండించారు. మనమందరం కూడా ఇక్కడ గాంధీజీ సాక్షిగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరసన వ్యక్తం చేస్తున్నాం.రాజీవ్ గాంధీ హయాంలో 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించబడింది ఆ ఓటు హక్కు ప్రతి భారతీయుడి ప్రజాస్వామ్య గుర్తింపు అలాంటి ఓటును ఎవరైనా అక్రమంగా తొలగిస్తే ప్రజాస్వామ్యానికి తీవ్ర నష్టం జరుగుతుంది.అందుకే ఈ ఉద్యమం కేవలం ఒక రాజకీయ పార్టీకి సంబంధించినది కాదు ఇది ప్రతి ఓటరు హక్కుకు సంబంధించిన ఉద్యమం. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి ఈ విషయం తెలియాలి.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలి.

## 3 వేల చెట్లు...300 కోట్లు..

# వీటి రివకరీ ఎవరు చేస్తారు...

**హైదరాబాద్, అక్టోబరు 7:**హైదరాబాద్ నగరంలో కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ ను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం భారీ హెచ్ సి ఐ టి ఐ ప్రాజెక్టును ప్రతిపాదించింది. అయితే ఇందులో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. దాదాపు 1090 కోట్ల అంచనాథ దీనిని చేపట్టాలని ప్రభుత్వం భావించింది. ఫ్లై ఓవర్లు.. అండర్ పాస్ లు నిర్మించాలని అనుకుంది. అయితే దీనిని ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పక్కనపెట్టింది. అయితే దీని అర్థం కేబీఆర్ ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టు పూర్తిగా రద్దు అయిపోయిందని కాదు.. దీని స్థానంలో కొత్త కాన్సెప్ట్ తో ఎలివేటెడ్ కారిడార్ ను తీసుకొస్తున్నది.కె.వి.ఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ప్రభుత్వం గతంలో భారీగా ప్రణాళిక రూపొందించింది. పలు జంక్షన్ ల వద్ద ఫ్లై ఓవర్లు.. అండర్ పాసులు.. స్టీల్ బ్రిడ్జిలు నిర్మించాలని అనుకుంది. 2024 లో ముందుగా ఈ పనులకు పరిపాలన అనుమతి తీసుకుంది. మొత్తంగా వీటి విలువ 826 కోట్లు అని అంచనావేసింది. ఆ తర్వాత వీటి విలువ పెరిగిపోయింది. మొత్తంగా 1090 కోట్లకు చేరుకుంది. కె.వి.ఆర్ పార్కు చుట్టూ ఉన్న ఎకో సెన్సిటివ్ జోన్ లో చెట్ల తొలగింపు విషయంలో న్యాయపరమైన అడ్డంకులు వచ్చాయి. దీంతో పనులు ముందుకు సాగలేదు. 2026 ఆగస్టులో కె.వి.ఆర్ పార్కు చుట్టూ క్లాక్ వైస్ వన్ వే ట్రాఫిక్ సిస్టంలో హైదరాబాద్ పోలీసులు అందుబాటులో తీసుకొచ్చారు. ముందుగా వాహనదారులకు కొంత గందరగోళం ఎదురైంది. ఆ తర్వాత సిగ్నల్ ప్రాంతాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోయింది. దీంతో ట్రాఫిక్ సమస్య కాస్త తగ్గిపోయింది.. ఇటీవల ట్రాఫిక్ పోలీస్ కమిషనర్.. జిహెచ్ఎంసి కమిషనర్



కలిసి పరిస్థితిని సమీక్షించారు. వన్ వే విధానం సజావుగా సాగుతున్నట్టు గుర్తించారు.వన్ వే తో ట్రాఫిక్ మొత్తాన్ని సమర్థవంతంగా నిర్వహించగలిగితే వందల కోట్లు ఖర్చు చేసి ప్రతి జంక్షన్ వద్ద భారీ నిర్మాణాలు ఎందుకు అనే ప్రశ్న తెరమీదకి వచ్చింది. దీంతో పాత హెచ్ సిటీ విధానాన్ని పక్కనపెట్టి కొత్త పరిష్కారం మీద జిహెచ్ఎంసి దృష్టి పెట్టింది. అంటే కేబీఆర్ ఫ్లైఓవర్లు పూర్తిగా క్యాన్సిల్.. కాకపోతే పాత డిజైన్ మాత్రం కొనసాగుతుంది. మొత్తం హెచ్ సి ఐ టి ఈ ఆలోచన మాత్రం అలానే ఉంటుంది. జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ అక్టోబర్ 3న పాత ప్రణాళికలోని పలు ఫ్లై ఓవర్లు.. అండర్ పాస్ లను తొలగిస్తూ సవరించిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.రోడ్ నెంబర్ 45.. ఫిలింనగర్.. మహారాజా అగ్రసేన్.. క్యాన్సర్ హాస్పిటల్ వంటి ప్రాంతాలలో ప్రతిపాదించిన పలు నిర్మాణాలను జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ పక్కన పెట్టాలని నిర్ణయించింది. అదేవిధంగా ఎన్ఎఫ్సీఎల్ జంక్షన్.. టీవీ9 జంక్షన్ వద్ద ఉన్న కొన్ని పాత ప్రతిపాదనలు మారే అవకాశం ఉంది.. పంజాగుట్ట ఎన్ఎఫ్సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్పోస్ట్ వరకు దాదాపు నాలుగు నాలుగు కిలోమీటర్ల ఆరు లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని ప్రతిపాదనకు జిహెచ్ఎంసి మొగ్గు చూపించింది. ఈ కారిడా ద్వారా పంజాగుట్ట పేపర్ నుంచి ఐటీ కాలర్ దిశగా వెళ్లే వాహనాలకు సిగ్నల్ ఫ్రీ ప్రయాణం కల్పించాలి అనేది ప్రధాన ఉద్దేశం.ఇక ప్రాథమిక ప్రతిపాదన ప్రకారం ఎన్ ఎఫ్ సి ఎల్ జంక్షన్.. ముపాకం జ కాలేజీ ప్రాంతం.. జూబ్లీ చెక్పోస్ట్ అనే దిశలో ఎలివేటెడ్ మార్గం నిర్మించబోతున్నారు. ఇక ఇదే సమయంలో బంజర హిల్స్ రోడ్ నెంబర్ 1 వెళ్లే వాహనాల కోసం జలగం వెంగళరావు పార్క్ వైపు ప్రత్యేక ర్యాంపు ఏర్పాటు చేసే ఆలోచన కూడా ఉంది.. గతంలో కేబీఆర్ చుట్టూ ఉన్న ప్రతి జంక్షన్లో ఒక ఫ్లైఓవర్ లేదా అండర్పాస్ అన్నట్టుగా ఉండేది. ఇప్పుడు జంక్షన్ల దగ్గర సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరించడం కంటే ప్రధాన ట్రాఫిక్ ను ఒక పొడవైన ఎలివేటెడ్ కారిడార్ పైకి ఎక్కించి సిగ్నల్ ని మొత్తం దాటించడం.. అనే దిశగా మారిపోయింది.ప్రస్తుతం వన్ వే విధానం బాగానే పనిచేస్తుంది. కానీ హైదరాబాద్ కి రోజురోజుకు పెరుగుతోంది. ఐ టీ కాలర్ వైపు వెళ్లే వాహనాల సంచి కూడా భారీగానే ఉంటుంది. కాబట్టి ఈరోజు వన్ మీతో ట్రాఫిక్ కంట్రోల్ అయిందని రేపటి అవసరాలను అదే పరిష్కరిస్తుందా అనేది చూడాలి.. అందుకే ప్రభుత్వం పూర్తిగా నిర్మాణాలను వదిలేయకుండా ప్రధాన ప్రభాహానికి ఉపయోగపడే ఒక భారీ ఎలివేటెడ్ కారిడార్ వైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది.

# ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో 45.5 ఎకరాల వ్యత్యాసం..

**నివేదికపై సీఎం రేవంత్ ఆరా**

**సిద్దిపేట, అక్టోబర్ 7:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325పై తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన భూసర్వే నివేదికపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఈ సర్వేలో మొత్తం 343 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించిన రెవెన్యూ అధికారులు.. ఆ నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. గత రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 325లో 388.5 ఎకరాల భూమి ఉన్నట్లు నమోదై ఉండగా, తాజా సర్వేలో 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఇంకా 45.5 ఎకరాల భూమి వ్యత్యాసంపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు తెలుస్తోంది. సర్వే నంబర్ 325 పరిధిలో ఉన్న పట్టా భూములపై కూడా అవసరమైతే సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసి, రికార్డులను పరిశీలించాలని సీఎం ఆదేశించినట్లు సమాచారం. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కూడా నోటీసులు జారీ చేసి, ఫాంహౌస్ పరిధిలో ఉన్న భూములను కూడా సర్వే చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. తాజా పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆధ్వర్యంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, మర్కూక్ తహసీల్దార్ సరితతో పాటు రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. సర్వే నంబర్ 325కు సంబంధించి పాత రికార్డుల్లో నమోదైన భూమి, ప్రస్తుతం సర్వేలో గుర్తించిన భూమి మధ్య



ఉన్న వ్యత్యాసానికి కారణాలు ఏమిటన్నది ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మిగిలిన భూమి వివరాలను రికార్డుల ఆధారంగా అధికారులు పరిశీలించనున్నట్లు సమాచారం.

## ఓటు విలువను కాపాడే

# రాహుల్ పోరాటాన్ని బారికేడ్లు ఆపలేవు..

- మొదటి పేజీ తరువాయి

బలాన్ని కొలవలేరు. ప్రజల సందేహాలకు ఇచ్చే సమాధానాల స్పష్టతలోనే వ్యవస్థల బలం కనిపిస్తుంది," అని వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం తన రాజ్యాంగబద్ధమైన బాధ్యతలకు అనుగుణంగా పూర్తి నిష్పాక్షికతతో వ్యవహరించాలని మంత్రి స్పష్టం చేశారు. "రాజ్యాంగ సంస్థల ప్రతిష్ఠను నిలబెట్టేది అధికార దర్పం కాదు; ప్రజల విశ్వాసం. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే నిర్ణయాల్లో పారదర్శకత, అభ్యంతరాల పరిశీలనలో నిజాయితీ, సమాధానాల్లో స్పష్టత ఉండాలి. సంస్థను ప్రశ్నించడం దాని ప్రతిష్ఠను దెబ్బతీయడమంటూ భావించే ధోరణి ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం," అని అన్నారు.ఓటర్ల జాబితాలపై వచ్చిన అభ్యంతరాలను రాజకీయ విమర్శలంటూ కొట్టిపారేయడం సరికాదని ఉత్తమ్ పేర్కొన్నారు."అర్హుడైన ఒక్క పౌరుడి పేరు అన్యాయంగా తొలగినా, అది ఆ వ్యక్తి హక్కుకు జరిగిన నష్టం. అలాంటి అభ్యంతరాన్ని చిన్న విషయంగా తీసుకునే అవకాశం ఎవరికీ లేదు. జాబితాల సవరణకు అనుసరించిన ప్రమాణాలు, పేర్ల తొలగింపునకు కారణాలు, అభ్యంతరాల పరిష్కార విధానం ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి. ఆధారాలతో లేవనెత్తిన ఆరోపణలను నిష్పాక్షికంగా పరిశీలించి, ఆ పరిశీలన ఫలితాలను బహిరంగంగా వెల్లడించాలి," అని డిమాండ్ చేశారు.ఓటు చోరీ ఆరోపణలను దేశవ్యాప్త చర్చలోకి తీసుకురావడంలో రాహుల్ గాంధీ కీలక పాత్ర పోషించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. "సామాన్యుడి చేతిలోని ఓటు అతడి ఆత్మగౌరవానికి ముద్ర. పాలకులను ఎన్నుకునే అతడి స్వేచ్ఛకు ఆయుధం. ఆ ఓటుపై అనుమానపు నీడ పడితే ప్రజాస్వామ్య పునాదులే దెబ్బతింటాయి." ప్రతి ఓటుకూ విలువ ఉండాలని, ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును వినియోగించుకోవాలని రాహుల్ గాంధీ పట్టుబడుతున్నారని పేర్కొన్నారు.ఈ లక్ష్యంతో ఆయన చేస్తున్న పోరాటం దేశ ప్రజలందరికీ సంబంధించినదని స్పష్టం చేశారు.అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే హక్కు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఉందని ఉత్తమ్ అన్నారు. "ప్రతిపక్షం లేవనెత్తిన అంశాలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత నుంచి పాలకులు తప్పించుకోలేరు. విమర్శలను అవహేళన చేయడం, ప్రశ్నించే వారిపై రాజకీయ దాడులకు దిగడం ద్వారా సందేహాలు తొలగవు. ప్రజల తీర్పుతో ఏర్పడే ప్రభుత్వాల విశ్వసనీయతను కాపాడాలంటే, ఆ తీర్పు వెలువడే ఎన్నికల ప్రక్రియపై పూర్తి నమ్మకం ఉండాలి," అని పేర్కొన్నారు.ప్రజల జీవితాలను ప్రభావితం చేసే నిర్ణయాలపై పట్టుదలగా ప్రశ్నించడం రాహుల్ గాంధీ నాయకత్వంలో కనిపించే లక్షణమని మంత్రి అన్నారు. 2016లో పెద్ద నోట్ల రద్దుతో పేదలు, చిన్న వ్యాపారులు ఎదుర్కొన్న ఇబ్బందులపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారని గుర్తుచేశారు. 2020 మార్చిలో కోవిడ్ కారణంగా పొంచి ఉన్న తీవ్రమైన ఆర్థిక దెబ్బపై హెచ్చరించారని, లడఖ్ సరిహద్దు పరిణామాలపై దేశానికి స్పష్టత ఇవ్వాలని పదేపదే కోరారని అన్నారు. ప్రజల ఆందోళనలను అధికార వ్యవస్థల ముందుంచడంలో ఆయన చూపిన పట్టుదల ఇప్పుడు ఎన్నికల పారదర్శకత పోరాటంలోనూ కనిపిస్తోందని పేర్కొన్నారు.

# ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల మైలురాయి పూర్తి

- మొదటి పేజీ తరువాయి

ఈ దృశ్యాలను తమ ఫోన్లలో బంధించేందుకు ఉత్సాహం చూపారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ మైలురాయిని చేరుకుంటానని అస్సలు ఊహించలేదు. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదానికి నిదర్శనం. ప్రజాస్వామ్యంపై అపారమైన విశ్వాసం ఉన్న భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏ, ఇతర రాజకీయ సహచరులందరికీ నా కృతజ్ఞతలు. దేశ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికలు ఏవైనా, గత 25 ఏళ్లుగా ప్రజలు నన్ను తమ సేవకుడిగా ఎంచుకున్నారు" అని తెలిపారు. "నాకు ప్రజలే దైవ స్వరూపం. లక్షలాది మంది దేశప్రజల నమ్మకం, కార్యకర్తల కష్టమే నాకు ఎప్పటికీ అతిపెద్ద బలం. ఈ దేశం నాకు ఎంతో ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత కూడా అతిపెద్దది. నాపై ఈ దేశంలోని ప్రతి పౌరుడికీ గొప్ప హక్కు ఉందని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను" అని మోదీ భావోద్వేగంగా ప్రసంగించారు. ఈ 25 ఏళ్ల ప్రస్థానం పూర్తయిన సందర్భంగా ఈరోజు ఉదయం ఢిల్లీలోని సరోజినీ నగర్‌లో ఉన్న శ్రీ వినాయక మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న తన కుటుంబ సభ్యుల (ప్రజల) సంతోషం, శ్రేయస్సు, ఆరోగ్యం కోసం ప్రార్థించినట్లు ఆయన వివరించారు. 2001 అక్టోబర్ 7న కేశూభాయ్ పటేల్ స్థానంలో నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. వినాశకరమైన భూజ్ భూకంపం అనంతర పరిణామాలు, రాజకీయ, పరిపాలనాపరమైన సవాళ్లతో రాష్ట్రం సతమతమవుతున్న క్లిష్ట సమయంలో ఆయన ఆ పదవిని అలంకరించారు. 2014 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగి, ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి మూడుసార్లు ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. ప్రధానమంత్రిగా మోదీ హయాంలో అంతర్జాతీయంగా భారత్‌కు గుర్తింపు గణనీయంగా పెరిగింది. ప్రభుత్వం దౌత్యపరమైన సంబంధాలను బలోపేతం చేయడం, ప్రపంచంలోని ప్రధాన దేశాలతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించడం, 'గ్లోబల్ సౌత్' దేశాలకు భారత్‌ను కీలక గొంతుకగా నిలబెట్టడంలో ప్రత్యేక చొరవ తీసుకుంది.

## యాదాద్రి ప్లాంట్‌పై

# హరీశ్‌కు భట్టి సవాల్..

మొదటి పేజీ తరువాయి

ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఇలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని, కానీ ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని భట్టి గుర్తుచేశారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, మిగిలింది దిగుమతి చేసుకుంటామని ఒప్పందాలు చేసుకున్నా, బీఆర్ఎస్ హయాంలో వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. బొగ్గు అనుసంధానం లేకుండానే ప్లాంట్‌ను నిర్మించారా లేదా అనే దానిపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేసి మూడు యూనిట్లను ప్రారంభించిందని భట్టి వివరించారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలను ప్రైవేటీకరిస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు విద్యుత్ అంశంపై రాద్ధాంతం చేస్తున్నాయని, తమ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

## కొనసాగుతున్న రుతుపవనాల నిష్క్రమణ..

మొదటి పేజీ తరువాయి

ఉక్కపోతలు కూడా ఉంటాయని స్పష్టం చేసింది.ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఉదయం పూట ఆహ్లాదకరమైన చల్లని వాతావరణం, చల్లటి గాలులు వీస్తాయని.. మధ్యాహ్నం మాత్రం నిన్నటితో పోల్చుకుంటే ఒకటి రెండు రేట్లు ఎక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచానా వేసింది. దీంతో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నగరవాసుల ఉక్కపోతను ఎదుర్కోవసి రావచ్చు.. ఇక సాయంత్రం మళ్లీ వాతావరణం మారుతుంది. సాయంత్రం సమయంలో నగరంలో చాలా ప్రాంతాల్లో తేలిపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఇక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు జిల్లాల్లో కూడా ఇదే తరహా వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కొన్ని జిల్లాల్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డిలో మాత్రం నేడు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలిపింది. వర్షాల సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు కూడా వీస్తాయని అంచనా వేసింది.బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నేడు ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే చాన్స్ ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా తీరప్రాంత జిల్లాలైన విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళంలో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడే ఛాన్స్ ఉందని అంచానా వేసింది. అలాగే దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# హైదరాబాద్ లో తగ్గిన బస్సు చార్జీలు

- మొదటి పేజీ తరువాయి

ఇప్పటివరకు చార్జీలు రూ.350గా ఉండగా.. ఇప్పుడు రూ.200కి తగ్గించారు. ఇక శిల్పారామం, గచ్చిబౌలి, కొత్తగూడ నుంచి ఎయిర్‌పోర్ట్ బస్సుల్లో రూ.350 నుంచి రూ.150కి తగ్గించినట్లు వెల్లడించారు. ఇక అల్విన్ ఎక్స్‌రోడ్ నుంచి మొన్నటివరకు రూ.350 చార్జీ ఉండగా.. ఇప్పుడు రూ.200కు తగ్గించారు. అలాగే మియాపూర్ ఎక్స్‌రోడ్ నుంచి ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లే పుష్పక్ బస్సులో చార్జీ రూ. 350 ఉండగా.. రూ.250కు తగ్గించారు. జేబీఎస్-శంషాబాద్ ఎయిర్పోర్ట్, జేఎన్‌టీయూ-ఎయిర్‌పోర్ట్ పుష్పక్ బస్సుల్లోనూన రూ.350 నుంచి రూ.200కి తగ్గించారు. మొత్తాన్నికి అన్ని రూట్లలో రూ.150 మేర టికెట్ ధరలు తగ్గించారు. ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికులకు ఛార్జీల భారం తగ్గనుంది.ఇక జేబీఎస్--మెహదీపట్నం, జేబీఎస్--ఆరాంఘర్ మార్గంలో కూడా కొన్ని బస్సుల్లో టికెట్ చార్జీలను రూ.100 మేర తగ్గించారు. దీంతో ప్రయాణికులకు జర్నీ ఖర్చు తగ్గనుంది. ప్రైవేట్ క్యాబ్‌లు, ట్యాక్సీలలో ఎయిర్‌పోర్టుకు వెళ్లాలంటే అధిక చార్జీలు ఉంటాయి. అదే ఆర్టీసీ బస్సుల్లో తక్కువ ధరతో ప్రయాణించవచ్చు. ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణం అందించేందుకు టీజీఎస్ఆర్టీసీ ఈ మార్పులు చేసింది. కుటుంబంతో కలిపి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లేవారికి మరింత ఆదా అవుతుంది. ఇటీవల శంషాబాద్ విమానాశ్రయానికి ప్రయాణికుల తాకిడి పెరగడం, పుష్పక్ బస్సుల్లో డిమాండ్ కారణంగా ఛార్జీలను సవరించారు. దీని వల్ల ఎయిర్‌పోర్ట్‌కు ప్రజా రవాణా మెరుగుపడనుంది. పుష్పక్ బస్సుల్లో ఏసీ సౌకర్యం కూడా ఉంటుంది. కాగా ఇటీవల రవాణశాఖ కామన్ పాస్‌ను విడదుల చేసింది. ఈ పాస్ ద్వారా మెట్రో, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చు. విడివిడిగా టికెట్ తీసుకోవాల్సిన అవసరం ఉండదు. రోజువారీ పాస్ ధర రూ.400గా ఉండగా.. నెలవారీ పాస్ ధర రూ.8 వేలుగా ఉంది. మెట్రో స్టేషన్లు, బస్టాండ్లలో ఈ పాస్ తీసుకోవచ్చు

# వరంగల్లో హైడ్రా తరహా ఆపరేషన్



**వరంగల్:**వరంగల్ లోని భద్రకాళి ఆలయ సమీపంలోని చెరబండ రాజు కాలనీ లో అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు. ఈ నేపధ్యంలో అక్కడికి పోలీసులు భారీగా చేరుకున్నారు. భారీ ఎత్తున కూల్చివేతలు కొనసాగాయి. అడ్డుకున్న వాళ్లని పోలీసు బలగాలు ఈడ్చి పడేశాయి. దాంతో కాలనీవాసులు పోలీసులపై తిరగబడ్డారు. మహిళలు సీఐ కరుణాకర్తో వాగ్వాదానికి దిగారు. బాధితులు బోరున విలపిస్తూ కన్నీరు మున్నీరయ్యారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని మట్టెవాడ పోలీస్ స్టేషను తరలించారు. వారంతా పోలీస్ స్టేషన్లో ఆందోళన నిర్వహించారు. పలుసార్లు పోలీసులు, గుడిసెవాసుల మధ్య తోపులాట జరిగింది. ఘటనలో ఇద్దరికి గాయాలు అయ్యాయి. మరో వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేయడంతో అతడిని అరెస్ట్ చేసి మట్టేవాడ పోలీస్ స్టేషన్కు తరలించారు.

# ఓట్, సీట్ చోరీ పేటెంట్స్ కాంగ్రెస్ వే

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**





**కరీంనగర్:**ఓట్ చోరీ, సీట్ చోరీ పేటెంట్ రైట్స్ కాంగ్రెస్ కే ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశంలో మొట్టమొదటి ఓట్, సీట్ చోరీకి పాల్పడిన ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని చెప్పారు. 1946లో మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బ్రిటీష్ పాలకులు కాంగ్రెస్ కోరిన సమయంలో దేశంలోని ప్రదేశ కాంగ్రెస్ కమిటీలన్నీ తొలి ప్రధాని అభ్యర్థిగా పటేల్ పేరు ప్రతిపాదిస్తూ ఓట్లేస్తే ఒక్క పీసీసీ మద్దతు కూడా నెహ్రూను ప్రధాని చేసిన ఘనత కాంగ్రెస్ దేనని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీకి ఓట్, సీట్ చోరీకి పాల్పడాల్సిన కర్మ లేనేలేదన్నారు. ఆయనకు కుటంబమే లేదని, బ్యాంకు బ్యాలెన్స్, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు అవసరమే లేదన్నారు. ప్రధాని పదవి నుండి దిగిపోయిన వెంటనే జబ్బకు సంచి తగిలించుకుని సామాన్యుడిలా ప్రజా సేవలో తరించే మహనీయుడు మోదీ అని అభివర్ణించారు. మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో గీతాభవన్ చౌరస్తా నుండి హౌజింగ్ బోర్డు కాలనీ పడవ చౌరస్తా వరకు 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సభకు భారీ ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, బీజేపీ జాతీ అధ్యక్షుడు నితిన్ నబిన్ వర్చువల్ గా ప్రసగించి కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమం అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. దేశం కోసం, ప్రజల కోసం 25 ఏళ్ల ప్రజా సేవను గుర్తుగా సేవా జ్యోతి నిర్వహించాం. మోదీ దేశానికి చిరకాలం సేవలందించాలని ప్రజలంతా కోరుకుంటున్నారు. ప్రతి పేదింట్లో వెలుగులు నింపడం ద్వారా దేశాభివృద్ధి సాధించేలా మోదీ శ్రమిస్తున్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ నిర్విరామంగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ సహా కొన్ని రాజకీయ మాటలు విని మోసపోయిన యువకులకు నా విజఙ్ఞప్తి.మోదీ రాజకీయ నేపథ్యం, చరిత్ర, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోండి. మోదీ లేని భారత్ ను ఊహించలేం. స్వార్థం వీడి దేశం కోసం ఆలోచించండి. 2014కు ముందు నేడు భారత్ ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో ఆత్మ విమర్శ చేసుకోండి.మోదీకి సొంత కుటుంబం లేదు దేశ ప్రజలే ఆయన కుటుంబం. ఆయనకు డబ్బులు, బినామీ ప్రాపర్టీలు అవసరమే లేదు. దేశ సేవే ఆయన లక్ష్యం. ప్రధాని పదవి నుండి దిగిపోయినా జబ్బకు సంచి వేసుకుని ప్రజాసేవలో తరించే మహనీయుడు మోదీ. మోదీకి ఆయురారోగ్యాలు అందించాలని సేవా జ్యోతి నిర్వహించాం.

# శిశువు వైద్యం కోసం మంత్రిని ఆశ్రయించిన దంపతులు..

# అండగా నిలిచిన కోమటిరెడ్డి

**బధిర దంపతుల బిడ్డ వైద్యానికి మంత్రి కోమటిరెడ్డి చేయూత**

**తక్షణ సాయంగా రూ. 2 లక్షల ఆర్థిక సహాయం**

**చిన్నారి సర్జరీ ఖర్చు మొత్తం భరిస్తానని హామీ**



తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. పుట్టుకతో మాట, వినికిడి లోపంతో బాధపడుతున్న నవజాత శిశువు వైద్యం కోసం ఓ నిరుపేద బధిర దంపతులకు ఆయన రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందించారు. చికిత్సకు అయ్యే పూర్తి ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చి వారికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఫణిగిరి గ్రామానికి చెందిన జంపాల మహేశ్ కుమార్, రజిత దంపతులు పుట్టుకతోనే మూగ, బధిరులు. ఇటీవల వారికి జన్మించిన శిశువుకు కూడా ఇదే సమస్య ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. చిన్న వయసులోనే సర్జరీ చేస్తే బిడ్డకు మాట, వినికిడి వచ్చే అవకాశం ఉందని, అయితే అందుకు లక్షల్లో ఖర్చవుతుందని తెలిపారు. ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆ దంపతులు హైదరాబాద్లో మంత్రి కోమటిరెడ్డిని ఈరోజు కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. వారి పరిస్థితికి చలించిపోయిన మంత్రి, చిన్నారిని చేతుల్లోకి తీసుకుని వారికి ధైర్యం చెప్పారు. తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం వెంటనే రూ. 2 లక్షల రూపాయల సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "మీ చిన్నారి గురించి ఆందోళన వద్దు. ఆ బిడ్డకు మాటలు వచ్చేలా చేసే బాధ్యత నాది. మీకు ఎలాంటి సహాయం కావాలన్నా నేనున్నాను" అని వారికి భరోసా ఇచ్చారు. అంతేకాకుండా, మెరుగైన శస్త్రచికిత్స కోసం ప్రత్యేక వైద్యులతో తానే స్వయంగా మాట్లాడతానని హామీ ఇచ్చారు. మంత్రి హామీతో ఆ దంపతులు భావోద్వేగానికి గురై కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న మంత్రి కోమటిరెడ్డిని స్థానికులు ప్రశంసించారు.

# హైదరాబాద్ - శ్రీశైలం హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

**బైకర్ మృతి, రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ గా గుర్తింపు**

**హైదరాబాద్:** శ్రీశైలం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ పై వెళుతున్న వ్యక్తిని టాటా ఏసీ వాహనం ఢీకొట్టి బోల్తా కొట్టింది. ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పహాడీశరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్దార్ నగర్ గేట్ వద్ద హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది . ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తిని చనిమిల్ల కృషగా గుర్తించారు. మృతుడు కృష్ణ ఆర్టిసి రిటైర్డ్ డ్రైవర్గా ప్రస్తుతం ప్రైవేట్ బస్సు నడుపుతున్నట్లు తెలుస్తుంది . మృతుడు సర్దార్ నగర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ప్రమాదానికి కారణమైన టాటా ఏసీ ఆటోలో కొందరు ఆవులను తరలిస్తున్నట్లు స్థానికులు వెల్లడించారు. సమాచారం అందుకున్న పహాడీషరీఫ్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# ఇక పాదయాత్రల సీజన్...

**హైదరాబాద్, అక్టోబరు 7:**తెలంగాణ రాజకీయాలు రానున్న కాలంలో పూర్తిగా వీధులు, పల్లె బాట పట్టనున్నాయి. 2028 సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలకు సెమీఫైనల్ కానున్న 2027 సంవత్సరం రాష్ట్రంలో అక్షరాలా పాదయాత్ర నామ సంవత్సరం గా మారబోతోంది. తెలుగు నాట అధికారం దక్కించుకోవడానికి లేదా నిలబెట్టుకోవడానికి కాలినడకనే అత్యంత శక్తివంతమైన రాజకీయ అస్త్రంగా గట్టిగా నమ్ముతున్నారు. అధికార కాంగ్రెస్తో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ, స్వతంత్ర గళాలు సైతం బూట్ల లేసులు కట్టుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. ఎవరి వ్యూహాలు వారికున్నప్పటికీ, 2027లో రాష్ట్రంలోని ప్రధాన రహదారులన్నీ రాజకీయ నేతల పాదయాత్రలతో కిక్కిరిసిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.ప్రధానంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 2027లో చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త పాదయాత్రపై ఇప్పటికే ఆ పార్టీ శ్రేణుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అధికారం కోల్పోయిన తర్వాత ప్రజల్లో పట్టు పెంచుకునేందుకు, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఈ పాదయాత్రనే గేమ్ ఛేంజర్ గా ఆయన భావిస్తున్నారు. మరోవైపు, తెలంగాణ రక్షణ సేన పెట్టి సీఎం అయిపోతానని శపథం చేస్తున్న కల్వకుంట్ల కవిత సైతం మహిళా లోకం,



shutterstock.com · 272186495

సింగరేణి సహా క్షేత్రస్థాయి కార్మిక వర్గాలతో మమేకమయ్యేలా సమాంతర పాదయాత్ర ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు.ప్రతిపక్షాలకు ఆ ఒక్క స్పేస్ కూడా వదిలిపెట్టకూడదని అధికార కాంగ్రెస్ శిబిరం కూడా భారీ సన్నాహాలు చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరు గ్యారెంటీల క్షేత్రస్థాయి ఫలితాలను ప్రజలకు వివరిస్తూ ప్రతిష్టాత్మక పాదయాత్రకు రంగం సిద్ధం చేసుకుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది. సీఎంకు తోడుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ వేర్వేరు ప్రాంతాలను ఎంచుకుని పాదయాత్రల ద్వారా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. గతంలో భట్టి చేసిన పీపుల్స్ మార్చ్ కాంగ్రెస్ను అధికారంలోకి తేవడంలో కీలక పాత్ర పోషించగా, ఈసారి అధికారాన్ని నిలబెట్టుకునే రక్షణ కవచం గా కాంగ్రెస్ త్రయం పాదయాత్రలను మలచుకోనుంది.ఇక బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావుతో పాటు ఇతర కాషాయ నేతలు కూడా ప్రజా సమస్యలపై పాదయాత్రలతో ప్రజల్లోకి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తుండగా, ఇప్పటికే పలు అంశాలపై క్షేత్రస్థాయిలో ఉన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తనదైన శైలిలో ప్రజా గొంతుకగా పాదయాత్రను కొనసాగించే యోచనలో ఉన్నారు. ఇలా అధికార పార్టీ నుంచి ముగ్గురు కీలక నేతలు, ప్రధాన ప్రతిపక్షం నుంచి కేటీఆర్, కవితలతో పాటు బీజేపీ, ఇతర గళాలు ఏకకాలంలో రోడ్లపైకి వస్తే ప్రజలు ఎవరి నడకను నమ్ముతారు, ఎవరికి జై కొడతారన్నది ఆసక్తికరంగా మారింది. ఎన్నికలకు ఏడాదిన్నర ముందే మొదలయ్యే ఈ పాదయాత్రల హోరుతో 2027లో తెలంగాణ రాజకీయాలు తారాస్థాయికి చేరడం ఖాయమని అనుకోవచ్చు.

# రేవంత్ ఎలివేషన్ మాములుగా లేదుగా

**ఏఐసీసీ భేటీలో స్వాగ్**

**హైదరాబాద్, అక్టోబరు 7:**కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి ఇప్పటివరకు రేవంత్ రెడ్డి దూకుడుగానే వెళ్తున్నారు. పిసిసి అధ్యక్షుడిగా.. పార్లమెంటు సభ్యుడిగా.. ముఖ్యమంత్రిగా ఇలా భిన్న రకాల పాత్రలను పోషించారు. అందులో విజయవంతమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మహాసముద్రం లాంటిది. కాళ్లలో కట్టెలు పెట్టేవారు పెడుతూనే ఉంటారు. ఇబ్బంది పెట్టేవారు పెడుతూనే ఉంటారు. కాకపోతే వాటిని అధిగమించి ఆ స్థాయిలోకి రావడం అంటే మామూలు విషయం కాదు. దీనిని రేవంత్ రెడ్డి విజయవంతంగా పూర్తి చేశారు.ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ భేటీ జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. వారంతా కూడా సర్ నిబంధన మీద తీవ్రంగా చర్చించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రూప్ ఫోటో దిగారు. ఈ ఫోటో చాలా ఆలస్యంగా సోషల్ మీడియాలోకి వచ్చింది. అందులో కేరళ ముఖ్యమంత్రి.. కర్ణాటక ముఖ్యమంత్రి.. రాహుల్ గాంధీ.. సోనియాగాంధీ.. ప్రియాంక గాంధీ.. మల్లికార్జున కార్గే వంటి వారు ఉన్నారు. వారందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగారు. గ్రూప్ ఫోటోలో రేవంత్ రెడ్డి మాత్రమే తన స్వాగ్ చూపించారు. కాలు మీద



కాలు వేసుకుని కే జి ఎఫ్ ఎలివేషన్ ను కళ్ళ ముందు కనిపించేలా చేశారు.రేవంత్ రెడ్డి మొదట్లో కాస్త అధిష్టానం వైఖరి వల్ల ఇబ్బంది పడ్డారు. అధిష్టానం కూడా ఆయనను ఇబ్బంది పెట్టింది. కొన్ని విషయాలలో రేవంత్ రెడ్డి మాట చెల్లుబాటు కాలేదు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ తీవ్రస్థాయిలో రేవంత్ రెడ్డి మీద వ్యతిరేక కథనాలను ప్రసారం చేసింది. సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా కామెంట్లు పెట్టింది. ఆ తర్వాత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని తన దారికి తెచ్చుకున్నారు. కేరళలో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించారు. కర్ణాటక రాష్ట్రంలో ప్రభుత్వ పెద్దలను కలిసి రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించుకునేలా చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడారు. ఒకరకంగా నేషనల్ పాలిటిక్స్ లో రేవంత్ రెడ్డి ఎక్స్పోజ్ అవుతున్నారు. మరోసారి తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత నేషనల్ పాలిటిక్స్ లోకి వెళ్లి పోతానని ఇటీవల కాలంలో రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. దీనికి తగ్గట్టుగానే రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఇటీవల అస్సాంలో ఓ పత్రిక నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. తన రాజకీయ వ్యవహారాలను బయటపెట్టారు.ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్నికల నిబంధనలను మొహమాటం లేకుండా వ్యతిరేకించారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే తన లక్ష్యమని ప్రకటించారు. అంతేకాదు నరేంద్ర మోడీ పరిపాలన విధానాన్ని బ్రిటిష్ పరిపాలన విధానంతో పోల్చి విమర్శించారు. తద్వారా రేవంత్ రెడ్డి బిజెపితో యుద్ధమే అన్నట్టుగా సంకేతాలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ.. బిజెపి దోస్తీ వ్యవహారం సాగుతోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కాలు మీద కాలు వేసుకుని కూర్చున్న ఫోటోను ఆయన అభిమానులు సోషల్ మీడియాలో విపరీతంగా సర్కులేట్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మీద రేవంత్ రెడ్డికి పట్టు పెరిగిపోయిందని.. ఇక ఆయనకు డోకా లేదని కామెంట్లు చేస్తున్నారు.

# డిసెంబర్ తర్వాత నీటికి కటకటే...



**హైదరాబాద్, అక్టోబరు 7:**భాగ్యనగరానికి తాగునీటి గండం పొంచి ఉంది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్ నగరంలో తీవ్రమైన తాగునీటి సంక్షోభం తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావంతో నగరం యొక్క ప్రధాన నీటి వనరులైన జలాశయాల్లో నీటిమట్టాలు ప్రమాదకర స్థాయికి పడిపోవడమే ఇందుకు ప్రధాన కారణం. అధికారులు ముందుగానే హెచ్చరికలు జారీ చేస్తూ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించారు.హైదరాబాద్లోని ఐటీ కారిడార్, పశ్చిమ ప్రాంతాలకు నీటిని సరఫరా చేసే కీలకమైన సింగూర్ జలాశయం పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారింది. ఈ జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 29.9 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 3.9 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఇది మొత్తం సామర్థ్యంలో కేవలం 13 శాతం మాత్రమే. వేసవిలో ఉన్న నీటి నిల్వలతో పోలిస్తే ఇది సగానికి పడిపోవడం గమనార్హం. ఇదే పరిస్థితి కొనసాగితే మరో 60 రోజుల్లో, అంటే డిసెంబర్ మధ్య నాటికే సింగూర్ జలాశయం పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని అధికారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.పాతబస్తీ, చుట్టుపక్కల ప్రాంతాలకు నీరందించే మరో ముఖ్యమైన వనరు ఉస్మాన్సాగర్ (గండిపేట) నీటిమట్టం కూడా గణనీయంగా తగ్గింది. గతంలో సుమారు 3.5 టీఎంసీలుగా ఉన్న నీటి నిల్వ ఇప్పుడు 2.2 టీఎంసీలకు పడిపోయింది. వీటికి తోడు, నాగార్జున సాగర్తో అనుసంధానమైన జలాశయాలతో సహా ఇతర ప్రధాన రిజర్వాయర్లకు కూడా ఇన్ఫ్లోలు (నీటి చేరిక) భారీగా తగ్గిపోయాయి. దీంతో నగరంపై నీటి సంక్షోభ మేఘాలు మరింత దట్టంగా కమ్ముకుంటున్నాయి.పరిస్థితి తీవ్రతను గ్రహించిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ) వెంటనే అప్రమత్తమైంది. సింగూర్, మంజీరా జలాలపై ఆధారపడిన ప్రాంతాలకు ప్రత్యామ్నాయ నీటి వనరులు, సరఫరా మార్గాలను గుర్తించి, అత్యవసర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది.సాధారణంగా వేసవి కాలంలో ఎదురయ్యే నీటి ఎద్దడి, ఈసారి ముందుగానే డిసెంబర్ లేదా జనవరి నెలల నుంచే ప్రారంభమయ్యే అవకాశం ఉందని నీటిపారుదల శాఖకు చెందిన ఓ చీఫ్ ఇంజనీర్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 17 శాతం వర్షపాతం లోటు ఉందని అధికారికంగా ప్రకటించింది. వ్యవసాయ అవసరాల కంటే తాగునీటికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. మొత్తం మీద రాబోయే రోజుల్లో భాగ్యనగర వాసులు నీటి కష్టాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దుర్గం చెరువు హైదరాబాద్లోని ప్రఖ్యాత దుర్గం చెరువు సమగ్ర అభివృద్ధి, పునరుద్ధరణ కోసం ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) సిద్ధమవుతోంది. సుమారు 140 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టే ఈ ప్రతిపాదనకు సోమవారం జరిగిన సీఎంసీ స్థాయీ సంఘం సమావేశంలో ఆమోదం లభించిందని అధికారులు తెలిపారు. ఈ ఎస్పీవీ ద్వారా చెరువు అభివృద్ధి ప్రాజెక్టును ప్రత్యేకంగా చేపట్టడంతో పాటు, ఈ కార్యక్రమానికి అవసరమైన నిధుల సమీకరణ కూడా సులభతరం అవుతుందని భావిస్తున్నారు.దుర్గం చెరువులోకి మురుగునీరు చేరకుండా అరికట్టేందుకు అధికారులు కొంతకాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే చెరువు చుట్టూ నాలుగు ప్రధాన మురుగునీటి మార్గాలను గుర్తించి, వాటిని అడ్డగించి శుద్ధి చేసేందుకు చర్యలు ప్రారంభించారు. గతంలోనూ దుర్గం చెరువు చుట్టూ వాకింగ్, జాగింగ్ ట్రాక్లు, ఇతర ప్రజా సౌకర్యాలు కల్పించారు. తాజా నిర్ణయంతో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి.ఇదే సమావేశంలో మరికొన్ని కీలక ప్రతిపాదనలకు కూడా స్థాయీ సంఘం ఆమోదం తెలిపింది. చింతల కుంట చెరువు పునరుద్ధరణ కోసం రూ.21.59 కోట్లు, కూకట్పల్లి జోన్లో బాక్స్ డ్రెయిన్ పనుల పూర్తికి రూ.5.95 కోట్లు, గజులరామారం సర్కిల్ ఆఫీస్ భవన నిర్మాణానికి రూ.5.18 కోట్లు కేటాయించారు. మున్సిపల్ సమస్యలకు సాంకేతిక పరిష్కారాల కోసం తెలంగాణ ప్రభుత్వ సంస్థ అయిన టీ–వర్క్స్తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ)కు కూడా ఆమోదం లభించింది.

# సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో మంటలు.. తప్పిన ముప్పు

**సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో స్వల్ప అగ్నిప్రమాదం**

**యాదాద్రి జిల్లా బీబీనగర్ సమీపంలో ఘటన**

**బ్రేక్ లైనర్, చక్రం రాపిడితో చెలరేగిన మంటలు**

**ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడి**

**మరమ్మతుల తర్వాత రైలు తిరిగి ప్రయాణం**



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సమీపంలో బుధవారం ఉదయం సిర్పూర్–కాగజ్‌నగర్ వెళుతున్న రైలులో స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే, రైల్వే సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది.వివరాల్లోకి వెళితే, రైలు బీబీనగర్ స్టేషన్ సమీపానికి చేరుకుంటున్న క్రమంలో, ఒక బోగీ చక్రానికి బ్రేక్ లైనర్లు పట్టేయడంతో ఏర్పడిన రాపిడి వల్ల పొగలు, మంటలు చెలరేగాయి. దీనిని వెంటనే గమనించిన కో–పైలట్, లోకో పైలట్‌ను అప్రమత్తంచేయడంతో రైలును బీబీనగర్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది, అగ్నిమాపక దళం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులెవరికీ ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. అనంతరం సాంకేతిక సిబ్బంది అవసరమైన మరమ్మతులు పూర్తి చేయడంతో రైలు తిరిగి సిర్పూర్–కాగజ్‌నగర్‌కు బయలుదేరింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# చండూర్ సబ్‌స్టేషన్ ముట్టడించిన రైతులు..

**9 నుంచి 12 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్**

**మెదక్ అక్టోబర్ 7:** విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో–వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం చండూర్ గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను రైతులు ముట్టడించారు. వరి పంటలు చివరి దశలో ఉన్న సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా విద్యుత్ సరఫరాలో లో–వోల్టేజీతోపాటు తరచూ ట్రిప్పింగ్ జరుగుతోందని రైతులు తెలిపారు. దీంతో వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ సమస్య తలెత్తడంతో సాగునీరు అందించలేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. రోజుకు 9 నుంచి 12 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సమస్యను ఇప్పటికే ఏఈ, ఏఈడీల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని ఆరోపించారు.

# గద్వాలలో ఆర్టీసీ ఐక్య కూటమి హోరాహోరీ ప్రచారం..

**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 7(స్కై న్యూస్):** ఆర్టీసీ గద్వాల డిపోలో ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ సభ నిర్వహించడం జరిగింది, ఈనెల 9 వ తారీకు జరగబోయే ఎలక్షన్ ఉద్దేశించి జరపడం జరిగినది. ప్రస్తుతము చాలా సంవత్సరాల తర్వాత ఆర్టీసీలో యూనియన్ ఎలక్షన్లు రావడం అందులో కార్మికులు చైతన్యంగా పాల్గొనడం చాలా శుభ పరిణామం.ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్టీసీలో యూనియన్లు రద్దు అయినప్పటి నుండి కూడా ఏమాత్రం విశ్రమించకుండా కార్మికుల తరఫున పోరాటాలు చేస్తూ వారి సమస్యలు పరిష్కారం కొరకు యాజమాన్యానికి మరియు ప్రభుత్వానికి ఎన్నో నివేదికలు సమర్పిస్తూ కార్మికుల తరఫున పోరాటాలు ఏనాడు ఆపలేదు. దానిఫలంగా ఆర్టీసీ జేఏసీ ఐక్య కార్యాచరణ రూపొందించి చాలా యూనియన్లను అందులో కలుపుకొని ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చి గత నెల ఏప్రిల్ లో సమ్మెకు వెళ్లడం అందులో సమ్మెను సక్సెస్ చేయడము మరియు 32 డిమాండ్లను సాధించుకోవడం జరిగింది. ముఖ్యంగా ఆ డిమాండ్లలో ప్రభుత్వ విలీనం అనేటువంటిది చాలా ప్రధానమైన డిమాండ్. ప్రభుత్వ విలీనము జరగాలంటే ఆర్టీసీలు ఎలక్షన్లు జరగాలి, అందులో గెలిచినటువంటి అధికార యూనియన్ కు ప్రభుత్వ విలీన ప్రక్రియలో భాగస్వామ్యం ఇవ్వాలి అనేటువంటిది చట్టం కాబట్టి ప్రభుత్వము ప్రస్తుతము ఆర్టీసీలో యూనియన్ ఎలక్షన్లకు అనుమతి ఇవ్వడము ఎలక్షన్లకు కార్మికులు సమయుక్తము అవడం జరుగుతున్నది, ప్రస్తుతము ఆర్టీసీలో జరుగుతున్నటువంటి యూనియన్ ఎలక్షన్లు అధికారానికి, ఆత్మ గౌరవానికి జరిగేటటువంటి ఒక యుద్ధము,ఎందుకంటే ప్రస్తుత ప్రజా ప్రభుత్వము కొన్ని యూనియన్లకు తనే మద్దతు తెలుపుతూ సమర్థించడం చాలా బాధాకరం. ఆర్టీసీలో గత ఆరు సంవత్సరాల క్రితం యూనియన్లు రద్దు అయిన తర్వాత



కార్మికులు ఎన్నో వేదనలకు గురికావడం ఇచ్చిన కిలోమీటర్ల భారము తట్టుకోలేక అసువులు బాసిన ఎందరో కార్మికులు అమరులయ్యారు, మరి ఆర్టీసీలో యూనియన్ లేకపోవడం వలన వారి సమస్యలు పరిష్కారం కాక అధికారుల వేధింపులకు గురి అవుతూ తమ ఆత్మగౌరాన్ని కోల్పోతూ ఎంతో అవమానాలు పడుతూ పెరిగిన కిలోమీటర్ల భారంతో అనారోగ్యాల పాలు అయినారు. మరి ఈరోజు ప్రజా ప్రభుత్వం వారి సమస్యలను గుర్తించి వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించకుండా ఒకే ఒక యూనియన్ కు మద్దతు తెలుపుతూ యూనియన్ ఎలక్షన్లకు వెనుక నుండి ప్రోత్సాహం అందించడం చాలా బాధాకరంగా కనిపిస్తుంది. కానీ ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమే ఈనాడు విశ్రమించకుండా ఎన్నో పోరాటాలు చేస్తూ కార్మికుల సమస్యలను పరిష్కార దిశ వైపు తీసుకెళ్లి సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మెను విజయవంతం చేసి 32 డిమాండ్లను సాధించడం ఇది కార్మికులకు అందరికీ తెలుసు, ఈరోజు ఎంప్లాయిస్ యూనియన్ ఆర్టీసీ కార్మికుల యొక్క ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ వారి సమస్యలను పరిష్కారం చేసేటట్టు అడుగులు వేస్తుంది. మరి ఈరోజు అధికార ప్రభుత్వము ఒక యూనియన్ కి మద్దతు తెలపడం వలన కార్మికుల ఆత్మగౌరవం దెబ్బతిన్నది కాబట్టి, ఈరోజు ఆర్టీసీలో జరిగేటటువంటి యూనియన్ ఎలక్షన్లు అధికారానికి ఆత్మ గౌరవానికి జరిగేటువంటి యుద్ధముగా మారింది, కావున ప్రతి కార్మికుడు తనకున్న బాధలు, కష్టాలు, అమరులైన తన తోటి ఉద్యోగులను గుర్తు చేసుకుంటూ ఆర్టీసీ ఎలక్షన్లలో నిజాయితీగా కష్టపడినటువంటి తమకోసం ఏనాడూ కూడా విశ్రమించకుండా పోరాటం చేసినటువంటి ఎంప్లాయిస్ యూనియన్, ఐక్య కూటమి గెలుపునకు నాంది పలకాలని ఇంతవరకు వారి యొక్క ఆత్మ గౌరవాన్ని కాపాడినటువంటి యూనియన్ కే తమ ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి విజయోత్సవ దుందుభిని మోగించాలని కోరుకుంటూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఐక్య కూటమి గద్వాల డిపోలో సభను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సిపిఐ పార్టీ కార్యదర్శి ఆంజనేయులు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రంగన్న, ఆటో యూనియన్ అధ్యక్షులు వెంకటేష్, ట్రెజరర్ ఆశన్న, ఎస్సీ ఎస్టీ రీజినల్ కార్యదర్శి సురేష్, డిపో ఎస్సీ ఎస్టీ అధ్యక్షులు సురేష్ వీర, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు పరమేశ్వరయ్య, గద్వాల డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గాలి రెడ్డి, కార్యదర్శి గిరిరాజు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బసన్న, మహబూబ్నగర్ ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంనాథ్, సహాయ కార్యదర్శి కవిత, శ్రీధర్ రావు , భాస్కర్ , డి ఆర్ రెడ్డి అలంపూర్ వెంకటేష్ , పృధ్విరాజ్ ,నాగరాజు, సరస్వతి, రాజ్యలక్ష్మి, వరలక్ష్మి, రాధా, శ్యామల, అనిత, ఇందిరా మొదలగు మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను దిగ్విజయము చేయడం జరిగినది.

# తాండాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**: ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్, అక్టోబర్ 7(స్కైన్యూస్ )**గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తాండాల సమగ్ర అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్నగర్ నియోజకవర్గ పరిధిలోని ఎల్లంబాయి తాండా నుంచి కొత్త తాండా వరకు ఎస్టీఎస్డీఎఫ్ నిధులతో రూ.1.06 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు బుధవారం ఆయన భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తాండాలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వర్షాకాలంలో ప్రజలు, రైతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా



ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. గ్రామాలు, తాండాల మధ్య మెరుగైన రహదారి సౌకర్యం ఉంటేనే అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్.పి. వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య, స్థానిక సర్పంచులు సతీష్, బొట్టు శ్రీను, లింగం నాయక్, ఉప సర్పంచ్ నీలిబాయి రాజు, నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, వాల్దాస్ ప్రతాప్ గౌడ్, జె వెంకటయ్య, యాదిరెడ్డి, చందర్ నాయక్, ఖలీం, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తగ్గించిన వేతనాలు పునరుద్ధరించాలి



**నల్లబ్యాడ్జీలతో కంప్యూటర్ వర్క్ పురపాలక సిబ్బంది నిరసన**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతి పత్రం అందదించిన సిబ్బంది**

**రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 7 (స్కై న్యూస్):** వేతనాల తగ్గింపును నిరసిస్తూ షాద్నగర్ పురపాలక సంఘంలోని పనుల పరిశీలకులు, కంప్యూటర్ నిర్వాహకులు ఏడో రోజు నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. గత జూలై 12న జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల కారణంగా తమ వేతనాలు తగ్గాయని సిబ్బంది తెలిపారు. పనుల పరిశీలకులకు గతంలో రూ.22,750 వేతనం చెల్లించగా ప్రస్తుతం రూ.16,600కు తగ్గిందని, కంప్యూటర్ నిర్వాహకుల వేతనం రూ.19,500గా ఉందని పేర్కొన్నారు. వేతనాల తగ్గింపుతో కుటుంబ పోషణ, పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, రుణాల వాయిదాలు, నిత్యావసర ఖర్చులు భరించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా తగ్గించిన వేతనాలను తీసుకోకుండా నిరసన కొనసాగిస్తున్నామని తెలిపారు. “అదనపు వేతనం కోరడం లేదు. గతంలో చెల్లించిన వేతనాలను యథావిధిగా కొనసాగించాలి” అని సిబ్బంది స్పష్టం చేశారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వేతనాలను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.

## వరి చేనులో తెగిపడిన విద్యుత్ వైర్లు

**విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి**

**రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 7 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం దేవునిబండ తండాకు చెందిన మూడవత్ బాలు (42)విద్యుత్ షాక్ తో బుధవారం నాడు తెల్లవారుజామున 5 గంటలకు మృతి చెందాడు



తెల్లవారుజామున పొలం దగ్గరికి వెళ్లిన రైతు వరిచేనులోకి నడుచుకుంటూ వెళుతుండగా తెగిపడిన విద్యుత్ వైర్లు కాళ్లకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

# గంజాయి స్మగ్లింగ్ ముఠా గుట్టురట్టు

**రూ. 17.60 లక్షల విలువైన 35 కిలోల సరుకు స్వాధీనం!**

**ఆమనగల్లు,అక్టోబర్ 07(స్కై న్యూస్):**సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశతో మాదకద్రవ్యాల స్మగ్లింగ్కు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను ఆమనగల్లు పోలీసులు, ఎస్ఓటీ బృందం శనివారం చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుండి 35 కిలోల గంజాయి (17 ప్యాకెట్లు), ఒక వీవో మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం సొత్తు విలువ రూ. 17,60,000/- ఉంటుందని అధికారులు వెల్లడించారు.

**రూ. 50 వేల ఆశ చూపి...**

మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి,.. ఆంధ్రప్రదేశ్లోని రంపచోడవరం ప్రాంతానికి చెందిన అభి అనే ప్రధాన గంజాయి డీలర్, నిందితులైన కుంజం చందు బాబు దొర (26, ఫ్లిప్కార్ట్ డెలివరీ బాయ్), కోసు వెంకట సాయి బాబు దొర (23, మేస్త్రీ)లకు భారీ ఆఫర్ ఇచ్చాడు. ఆంధ్రా నుండి తెలంగాణలోని ఆమనగల్లు కు గంజాయిని చేరవేస్తే.. ఒక్కొక్కరికి రూ. 50,000/- ఇస్తానని ఆశ చూపించాడు. డబ్బుకు ఆశపడ్డ నిందితులు గంజాయి ప్యాకెట్లతో రాజమండ్రి మీదుగా హైదరాబాద్ మార్గంలో ఆమనగల్లు పట్టణానికి చేరుకున్నారు. మార్కెట్ యార్డులో మాటు వేసి.. నిందితులిద్దరూ శనివారం మధ్యాహ్నం ఆమనగల్లు మార్కెట్ యార్డుకు చేరుకుని, అక్కడ సరుకును అందుకోవాల్సిన ఓ గుర్తు తెలియని వ్యక్తి కోసం వేచి చూస్తున్నారు. అయితే, ఈ లోపే నమ్మకమైన



సమాచారం అందుకున్న ఆమనగల్లు సీఐ ఎస్. వెంకటేశ్వర్లు, ఎస్ఐ సంతోష్ కుమార్ తమ సిబ్బంది, ఎస్ఓటీ బృందంతో కలిసి అక్కడికి చేరుకున్నారు. మార్కెట్ యార్డులో అనుమానాస్పదంగా ఉన్న నిందితులను చుట్టుముట్టి, వారి వద్ద ఉన్న 35 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, ఐపిఎస్ , మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి, ఏసీపీ శ్రీ జానకి రెడ్డిల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ అత్యంత విజయవంతంగా జరిగింది. ఎస్ఓటీ అడిషనల్ డీసీపీ షేక్ జహంగీర్, ఇన్స్పెక్టర్ రవికుమార్, ఆమనగల్లు పోలీస్ సిబ్బంది చూపిన ప్రతిభను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కేసులో కీలక పాత్ర పోషించిన అధికారులకు, సిబ్బందికి త్వరలోనే రివార్డులు అందజేయనున్నట్లు డీసీపీ ప్రకటించారు.

# నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 7( స్కై న్యూస్)** జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో నిర్వహించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బిల్ల కంటి హరిబాబు ఆలయ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి అంజయ్య కోరారు బుధవారం కార్యక్రమాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పుస్తకాన్ని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో వైభవోపేతంగా నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలను ఈ



పర్యాయం పట్టణ కమిటీ మరియు ఆలయ కమిటీతోపాటు ఆర్యవైశ్య కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూల విరాట్ ను ప్రతినిత్యం వివిధ రూపాయలతో అలంకరించడంతోపాటు ఉత్సవ విగ్రహానికి నిర్వహించే పూజా కార్యక్రమాలకు భక్తులు అశేష సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వివిధ ఆర్యవైశ్య సంఘాల నాయకులు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు

## ఆమనగల్లుకు ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పీఎస్ మంజూరు

**- సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం**

**ఆమనగల్లు, అక్టోబర్ 7 (స్కై న్యూస్):** ఆమనగల్లు మండల కేంద్రానికి ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషితో ఆమనగల్లుకు ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పీఎస్ మంజూరు కావడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, పరిపాలనా సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఏసీపీ కార్యాలయం రావడంతో ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కానున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రఘురాములు, మార్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, ఆదివాసీ కోఆర్డినేటర్ కృష్ణ నాయక్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్ ఎంపీపీ విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ఫరీద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండల్రెడ్డి, వగ్గు మహేష్, మల్లేష్ నాయక్, ఉప్ప సర్పంచ్ విజయ్ నాయక్,అమర్సింగ్, గాజుల శ్రీను, బాబా, అలీం, సురేష్, నాసర్, రాఘవేందర్, రహీం, కృష్ణ యాదవ్, కండె సాయి, రాజు, మహేష్, కరీం, గౌస్, రఫీ, శివ, , హరిలాల్, పరమేష్, నర్సింహ, గోపాల్, మైసయ్య, అంజాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలి

**కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి**

**ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్**

**రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 7 (స్కై న్యూస్):** కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ షాద్నగర్ డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఓటర్లు తమ పేర్లను పరిశీలించుకునేందుకు, అభ్యంతరాలు తెలిపేందుకు తగిన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియలో మార్పులు చేయాలని, ఎంపిక




విధానాన్ని పునఃపరిశీలించాలని శ్రీకాంత్ కోరారు. ఓటు హక్కును పరిరక్షించేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని ఆయన అన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ కసరత్తు

**అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డితో ఎమ్మెల్యే శంకర్ కీలక సమావేశం**

**రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 7 (స్కై న్యూస్):** మహబూబ్నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డితో షాద్నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సమావేశమయ్యారు. బంజారాహిల్స్లోని ఎమ్మెల్యేలు,



ఎమ్మెల్సీల క్లబ్హౌస్లో బుధవారం ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు ప్రక్రియ, అర్హతలు, ఎన్నికల విధివిధానాలపై చర్చించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఓటర్ల నమోదు ప్రక్రియ విజయవంతం అయ్యేలా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సియన్ రెడ్డితో పాటు షాద్నగర్ నేతలు పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, బాదేపల్లి సిద్ధార్థ, కరుణాకర్, మాధవులు, జంగయ్య, నరసింహ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి...

**ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 7( స్కై న్యూస్)** దసరా పర్వదినం సందర్భంగా మినీ ట్యాంక్ బండ్ పై నిర్వహించే కార్యక్రమాలకు వేలాదిమంది ప్రజలు తరలివస్తారని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మునిసిపల్ అధికారులకు



ప్రజాప్రతినిధులకు ఆదేశించారు బుధవారం మినీ ట్యాంక్ బండ్ ను సందర్శించి పారిశుద్ధ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని సూచించారు. ట్యాంక్ బండ్ పై విద్యుత్తు లైట్లు బతుకమ్మ ఘాటు సుందరీ కరణ కేసరి సముద్రంలో బతుకమ్మలను నిమజ్జనం సందర్భంగా ఇలాంటి అసౌకర్యాలు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు ట్యాంక్ బండ్కు చేరుకుంటారని శమీ పూజకు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ కమిషనర్ నాగిరెడ్డి కౌన్సిలర్లు పడిగే శంకర్ తదితరులు పాల్గొన్నారు



# వెల్జాల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరిన కాంగ్రెస్ నేతలు**



**ఆమనగల్లు,అక్టోబర్ 07(స్కై న్యూస్):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిశారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, ఐమాక్స్ లైట్ల కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు జి. శ్రీనివాసమూర్తి, ఎం. అంబాజీ, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏ. అంజయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచులు బి. నరసింహులు, అజీజ్, నాయకులు పి. అశోక్ బాబు, ఏ. వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఆరిఫ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ టి. కృష్ణయ్య గౌడ్, వద్దే రాజు, పులిజాల విష్ణు, ఈ. రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే దళితుల సాధికారత సాధ్యం...



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 7( స్కై న్యూస్)** దళిత బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి అనేక పథకాలను అమలు చేయడం వల్లే దళితులు ఆత్మగౌరవంతో జీవనం సాగిస్తున్నారని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వంకేశ్వరం నిరంజన్ లు అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన గాజుల భాస్కర్ కు నియామక పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి నిరంతరం పనిచేయడంతో పాటు వారికి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ దళితుల అభ్యున్నతే ప్రధాన ఎజెండాగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం దళితులకు అనేక హామీలను ఇచ్చి మోసం చేసిందని దళిత ముఖ్యమంత్రి హామీని అమలు చేయకుండా కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి దళిత కార్పొరేషన్ నిర్లక్ష్యం చేయడం వల్ల అనేకమంది దళిత యువకులు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్లించి దళితుల జీవితాలతో చెలగాట మాడారని మండిపడ్డారు. సందర్భంగా బాధ్యతలు తీసుకున్న గాజుల భాస్కర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తూ దళితులను చైతన్యం చూసి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తానని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు మద్దేల చంటి తదితరులు పాల్గొన్నారు

# గంటల విద్యుత్ కోసం రైతుల సబ్‌స్టేషన్ ముట్టడి

**గేట్లకు తాళాలు వేసి బైఠాయింపు.. ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.30 వేల పరిహారం డిమాండ్**



**కోదాడ, అక్టోబర్ 7 (స్కై న్యూస్):**సాగు పంటలకు నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ కోదాడ పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతులు ఆందోళనకు దిగారు. అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు గేట్లకు తాళాలు వేసి అక్కడే బైఠాయించారు. విద్యుత్ కోతల కారణంగా ఎండిపోయిన వరి పంటలకు ఎకరాకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకు సబ్‌స్టేషన్‌లోకి ఎవరినీ అనుమతించబోమంటూ ట్రాక్టర్‌ను గేటు వద్ద నిలిపి ఆందోళన కొనసాగించారు. ఇటీవల కోదాడ పర్యటనకు వచ్చిన మంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో నియోజకవర్గంలో 24 గంటల విద్యుత్ సరఫరాపై రైతులు ప్రశ్నలు లేవనెత్తారు. ఒక ప్రాంతంలో 24 గంటల విద్యుత్ సాధ్యమైనప్పుడు తమ ప్రాంతంలో ఎందుకు సాధ్యం కాదని నిలదీశారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, దీంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సాగుకు అవసరమైన విద్యుత్‌ను తక్షణమే అందించి, పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని అఖిలపక్ష నాయకులు, రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఎయిడ్స్‌పై అవగాహన కోసం రెడ్ రన్ కార్యక్రమం



**నారాయణపేట అక్టోబర్ 7: (స్కైన్యూస్)** హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజ ల్లో అవగాహన కల్పించ డం, హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్షను నివారించడం, ఆరోగ్యకర మైన సమాజ నిర్మాణం లక్ష్యంగా రెడ్ రన్ కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రెడ్ రన్‌లో ,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్య క్రమం ద్వారా "హెచ్ఐవీపై అవగాహన -- వివక్షకు దూరం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. హెచ్ఐవీ వ్యాప్తి నివారణకు సురక్షితమైన జీవన విధా నాన్ని పాటించాలని, అను మానం ఉన్నప్పుడు సమీ పంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో హెచ్ఐవీ పరీక్షలు మరియు కౌన్సెలింగ్ పొందాలని అధికారులు సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సమాజం అండగా నిలవాలని, వారి పట్ల ఎలాంటి వివక్ష చూప కూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.మెర్సీ వసంత, డాక్టరు.సీ హెచ్ శంకర్.ప్రోగ్రామ్ ఆఫీసర్ హెచ్ ఐ వి,టీబీ డాక్టర్.సత్యప్రకాశ్ రెడ్డి , శ్రీధర్ టీబీ కో ఆర్డినే టర్.యన్ సి సి.విద్యార్థు లు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పాల్గొన్నారు.

# నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి అక్టోబర్ 7( స్కై న్యూస్)** మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం లోని అన్ని పంపులలో నీటిని నిరంతరం సరఫరా చేస్తూ జూరాల నుండి రైతులకు నీళ్లు వదిలి రైతాంగాన్ని కాపాడాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంటనే నార్లాపూర్ రిజర్వాయర్ లోని పంపులను ప్రారంభించక పోతే ఈ నెల 12న వేలాది మంది రైతులతో రిజర్వాయర్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. మంత్రులు పొంగులేటి జూపల్లి తో పాటు అధికారులతో చర్చలకు వస్తే అభ్యంతరాలు ఏమిటో చర్చించేందుకు కామసిద్ధంగా ఉన్నామని వ్యవసాయ క్షేత్ర పర్యటనకు వచ్చే సమాచారం ముందస్తుగా తెలిపితే భోజనాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. చీకటి ఆదేశాలు రహస్య నివేదికలను కాకుండా పారదర్శకంగా చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అక్రమాలు తేలుతే ప్రజలకు క్షమాపణ చెప్పడంతో పాటు ముక్కు నేలకు రాస్తానని ఆయన సవాలు విసిరారు. ప్రజా సమస్యలపై ప్రజలు విమర్శలు చేస్తుంటే ఆందోళనలకు సిద్ధమవుతుంటే ప్రభుత్వానికి చేతకాక అసత్య ఆరోపణలతో విమర్శలు చేస్తున్నారని ఆయన విరుచుకుపడ్డారు. ఉమ్మడి జిల్లాలో రైతులు విద్యుత్ సరఫరా లేక నీరు అందక యూరియా రుణమాఫీ మరియు రైతు భరోసా అందకపోవటం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితులలో వాటిని పరిష్కరించవలసిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ రైతుల నోట్లో మట్టికోడుతున్నారని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సుమారు 7 లక్షల ఎకరాల పంట పొలాలు ఎండిపోయాయని అన్నారు విద్యుత్ లేకపోవటం వల్లే నీరు ఉన్న రైతుల పొలాలకు అందడం లేదని అన్నారు. కేఎల్ఐ లో పూర్తిస్థాయిలో మోటర్లను పనిచేయించాలని వాటి సామర్థ్యాన్ని 30 మెగావాట్లకు పెంచాలని డిమాండ్ చేశారు తమ ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాలో 11 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందని వివరించారు అబద్దాలు విష ప్రచారాలతో పాలకులు రాజకీయ లబ్ధి పొందేందుకు కుట్రలు చేస్తున్నారని వీటిని ప్రజలు విశ్వసించడం లేదన్నారు. తన వ్యవసాయ క్షేత్రంలో 90 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని చివరికి 19 అనే తేల్చడం జరిగిందని వాటిలో కూడా అసత్యమేనన్నారు. 663 సర్వే నెంబర్లు కాంగ్రెస్ పార్టీ నేత ఉబేదుల్లా కోత్వాలకు చెందినదని గుర్తు చేశారు అధికారులు రాజకీయ నేతల ఒత్తిడికి మురికాకుండా నిష్పక్షపాతంగా సర్వే చేయాలని కోరారు ఈ సమావేశంలో నాయకులు గట్టు యాదవ్ లక్ష్మయ్య వాకిటి శ్రీధర్ లక్ష్మారెడ్డి నందిమల్ల అశోక్ కృష్ణా నాయక్ మాణిక్యం రాములు కృష్ణయ్య పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

**ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా ఆన్లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి**

**విద్యార్థుల కెరీర్ కు ఉపయోగపడేలా బోధించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 7 (స్కై న్యూస్):**మారుతున్న కాలానుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలను మెరుగుపరచుకుంటూ, సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.జిల్లా విద్యాశాఖ జ్ఞాన దీప్తి కార్యక్రమం ఆధ్వర్యంలో బుధవారం గోనుపాడు గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గణిత ఉపాధ్యాయులకు డిజిటల్ లర్నింగ్ పై వారం రోజులుగా నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. గణితం, సైన్స్ సబ్జెక్టులకు ఎంతో ప్రాధాన్యత ఉన్నందున సృజనాత్మకతతో సాంకేతికతను వినియోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న ఉద్యోగాలు, వృత్తులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకునేలా ఏఐ వంటి సాంకేతికతను కూడా వినియోగించి బోధించేందుకు కృషి చేయాలన్నారు. ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, ఎఫ్ ఎల్ఎన్ఏఎక్స్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐఐటి, నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షలను రాసే విద్యార్థులు కూడా ఆన్లైన్ తరగతులను సద్వినియోగం చేసుకొని ప్రతిభ చాటుతున్నారని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులందరూ ప్రతిభ చాటేలా బోధించాలని వంద శాతం ఫలితాలు రావాలని ఆదేశించారు. ముఖ్యమైన పాఠ్యాంశాలు, పాత ప్రశ్నపత్రాలను క్షుణ్ణంగా సాధన చేసేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. గట్టు, కేటీ దొడ్డి వంటి వెనుకబడిన మండలాల్లోనూ ఇటీవలి కాలంలో విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారని, ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ఉపాధ్యాయులు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ పాఠశాలలలో అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, శిక్షకులు నరేష్, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# రూ.5,400 కోట్ల విద్యుత్ భారం ప్రజలపై మోపే కుట్ర!

**ఈఆర్సీ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలి: మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ, అక్టోబర్ 7 (స్కై న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం ఈఆర్సీ ద్వారా సుమారు రూ.5,400 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపేందుకు ప్రయత్నిస్తోందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. కోదాడలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతూనే ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని, ప్రస్తుతం విద్యుత్ కోతల కారణంగా రైతులు పంటలను కాపాడుకునేందుకు డీజిల్‌పై అదనపు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలవుతున్న సమయంలో విద్యుత్ బిల్లుల రూపంలో అదనపు భారం మోపడం సరికాదన్నారు.గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి, 201 యూనిట్లు దాటితే మొత్తం బిల్లును వసూలు చేస్తున్నారని విమర్శించారు. పెంచిన విద్యుత్ బిల్లుల విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే గతంలో జరిగిన ప్రజా ఉద్యమాలను గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందని, సచివాలయంలో మంచినీటి సరఫరా బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని బొల్లం ఆరోపించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంలో జాప్యం జరుగుతోందని, కమీషన్ల ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గురుకుల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందడం లేదని, బూట్లు, యూనిఫామ్స్ నాణ్యత విషయంలోనూ నిర్లక్ష్యం జరుగుతోందని ఆరోపించారు. కోదాడ ప్రభుత్వ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ కనీస వంటగది సౌకర్యం కల్పించలేకపోయారని విమర్శించారు. కళ్యాణలక్ష్మి, పెన్షన్లు తదితర సంక్షేమ పథకాల అమలులోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకు స్వస్తి పలికి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని బొల్లం మల్లయ్య యాదవ్ సూచించారు. ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపే నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి ప్రభుత్వ విధానాలకు ప్రజలు తగిన సమాధానం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

# మక్తల్‌లో ఇరిగేషన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి శ్రీహరి



**నారాయణపేట అక్టోబర్ 7:( స్కైన్యూస్)** మక్తల్ పట్టణంలో రూ.4 కోట్ల వ్యయంతో నూతనం గా నిర్మించనున్న ఇరిగేషన్ శాఖ భవన నిర్మాణానికి రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య శాఖ క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ప్రియాంకతో కలిసి బుధవా రం భూమిపూజ చేశారు. అధికారులతో కలిసి శంకు స్థాపన కార్యక్రమాన్ని నిర్వ హించి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సంద ర్భంగా మంత్రి వాకిటి శ్రీహ రి మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కార్యాలయాలు, సిబ్బంది విధుల నిర్వహణకు మెరు గైన వసతులు కల్పించేం దుకు నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సౌకర్యాలతో, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు.మక్తల్ పట్టణంలోని ఇరిగేషన్ శాఖకు చెందిన స్థలాల్లో గోదాముల నిర్మా ణానికి ప్రతిపాదనలు పంపించినట్లు మంత్రి తెలిపారు. గోదాముల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకకు సూచించారు. అదేవిధంగా మక్తల్ పట్టణంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణా నికి అవసరమైన మున్సి పల్ స్థలాన్ని కేటాయించా లని జిల్లా కలెక్టర్‌ను మంత్రి సూచించారు.మక్తల్ నియో జకవర్గ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధా న్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. సాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతు లను అభివృద్ధి చేస్తూ ప్రజ లకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, నీటి పారుదల శాఖ ఈ ఈ గోపాల చారీ, డీ ఈ ఈ లు సురేష్,మహేశ్, శివుడు, వెంకట రమణ, శేఖర్, ఏ. ఈ లు , వార్డు కౌన్సిలర్, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక

**నారాయణపేట అక్టోబర్ 7: (స్కై న్యూస్)** మక్తల్ పట్టణంలోని మహా త్మా జ్యోతిబా పూలే బాలు ర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల లోని పదో తరగతి తరగతి గదిని సందర్శించి విద్యార్థు లతో ముచ్చటించారు. వారి విషయ పరిజ్ఞానం, చదువు పై ఆసక్తి, భవిష్యత్ లక్ష్యాల ను అడిగితెలుసుకున్నారు.పదో తరగతి అనంతరం ఏం చదవాలని అనుకుంటు న్నారని విద్యార్థులను కలె క్టర్ ప్రశ్నించారు. డాక్టర్లు, ఇంజనీర్లు, పోలీసు అధి కారులు కావాలనుకునే విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకున్నారు. ఐఏఎస్ కావాలంటే ఏ విధంగా చదవాలి, సివిల్స్ పరీక్షల్లో ఎలాంటి అంశాలు ఉంటాయనే విషయాలను విద్యార్థులకు వివరించారు.సివిల్స్ పరీక్షల్లో ప్రాథమిక విషయ పరిజ్ఞానానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, 8, 9, 10వ తరగతుల్లో చదివే సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లోని ప్రాథమిక అంశాలపై అవ గాహన అవసరమని కలెక్టర్ తెలిపారు. కేవలం బట్టీ పట్టి చదవడం కాకుండా విషయాన్ని అర్థం చేసుకుని చదివే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.పోటీ పరీక్షల్లో లక్షలాది మంది పాల్గొన్నప్ప టికీ



తమ లక్ష్యాన్ని సాధిం చేందుకు నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఇతరులు చదవడం లేదనే కారణంతో తాము చదువును నిర్లక్ష్యం చేయవద్దని, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగా లని అన్నారు. చదువుతో పాటు ఆటలు ఆడాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం 5, 6వ తరగతి విద్యార్థులు రాస్తున్న ఎస్ఏ–1 పరీక్షను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష



నిర్వహణ తీరును, విద్యార్థుల హాజరును పరిశీలించారు.పాఠశాల వంటగదిని సందర్శించిన కలెక్టర్ కూరగాయల నిల్వ లు, విద్యార్థులకు అందిస్తు న్న మెనూ వివరాలను పరిశీలించారు. అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి అక్కడ పాఠశాల యూని ఫాంలు, బెడ్‌షీట్లు నిల్వ ఉంచడంపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ సతీష్ కుమార్, పాఠశాల హెచ్ ఎం, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

# అప్పాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల పనితీరు బెష్

**వనవాసి కళ్యాణ్ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి**

**అమ్రాబాద్ స్కైన్యూస్ అక్టోబర్ 7:**అరుణ్య గర్భాన ఉన్న అప్పాపూర్ చెంచు పెంటలో గిరిజన ఆశ్రమ పాఠశాల పనితీరు చాలా భేషు గా ఉన్నదని వనవాసి కళ్యాణ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి కితాబు ఇచ్చారు చెంచు గిరిజనులు గిరిజన పాఠశాలలు పరిశీలించడానికి వెళ్లిన



వనవాసి కళ్యాణ బృందం అప్పాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించి అక్కడ పనిచేస్తున్న వార్డెన్ ఆంజనేయులు శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా అశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ గతంలో మున్ననూర్ పిటిజి స్కూల్లో 500 మంది చెంచు పిల్లలు ఉన్నారని ఇప్పుడు వారి శాతం తగ్గుకుంటూ వస్తున్నదని కానీ అప్పాపూర్ లో తక్కువ పెర్సెంట్ ఉన్న స్కూలు ఈరోజు 65 మంది మగ పిల్లలు 65 మంది ఆడపిల్లలు మొత్తం 130 మంది చెంచు పిల్లలు ఈ స్కూల్లో ఉండడం పాఠశాలకు గర్వకారణం ఆయన తెలిపాశ్రీశ్రీరు అక్కడ ఉన్న విద్యార్థుల వెంట కూర్చొని భోంచేసి భోజనం చాలా బాగుందని అనుకోకుండా సందర్శించిన భోజనాలు స్వీట్ తో సహా ఆహారం బాగుందని వనవాసి కళ్యాణ్ పరిషత్ బృందం తెలిపారు సాధ్యమైనంత వరకు చెంచు పిల్లలు వేరే కులాలతో ఇమిడి ఉండరని ఇక్కడ మొత్తం చెంచు గిరిజనులు మాత్రమే ఉన్నారని అందుకే ఈ స్టేన్త్ పెరిగిందని పాఠశాల పరిశుభ్రత చదువు చాలా నీట్ గా మెయింటినెన్స్ చేస్తున్న అక్కడి హెడ్మాస్టర్లో మిగతా టికెళ్లను స్టాఫ్ నర్స్ శాల్వాలతో సన్మానించామని అలాగే నాలుగో తరగతి ఐదవ తరగతి లో ఫస్ట్ వచ్చిన వారికి బహుమాతులుగా బహుమతి ఇస్తామని వారి పరిశుభ్రత హాస్టల్లో సిబ్బంది పనితీరును పరిశీలించామని అందుకే 130 మంది బాల బాలికలు అడవిలో ఉన్న ఆశ్రమం పాఠశాలలో ఇంత క్రమశిక్షణతో ఉన్నారని ఆయన సంతృప్తీయుక్తపరిచారు

# వికసిత భారత్ కోసం ప్రధానికి వెన్నుదన్నుగా నిలుద్దాం

**ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి**

**నారాయణపేట అక్టోబర్ 7: (స్కైన్యూస్)** వికసిత భారత్ 2047 వరకు ప్రధాని నరేంద్రమోడీ కి ప్రజలంతా వెన్ను దన్నుగా నిలవాలని ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి కోరారు.బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు ప్రధాని నరేంద్రమోడీ 25 ఏళ్ల ప్రజాసేవ పూర్తి చేసుకున్న. సందర్భంగా వికసిత భారత్ సంకల్ప సభ లో భాగంగా పట్టణంలో భారీ కాగడాల ప్రదర్శన ర్యాలీ నిర్వహించా రు.అనంతరం ఎస్ ఆర్ గార్డెన్ లో డిజిటల్ తెరపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి మాట్లాడుతు ప్రధాని నరేంద్రమోడీ 13 ఏళ్లు గుజరాత్ సి ఎం గా 12 ఏళ్లు భారత ప్రధాని గా ప్రజాసేవలో ఉండడం గర్వకారణమని అన్నారు.12 ఏళ్లలో ప్రధాని నరేంద్రమోడీ భారత దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టారు అని అన్నారు.అన్ని రంగాల్లో అభివృద్ధితో పాటు ప్రజాసంక్షేమం లో మచ్చలేని ప్రధానిగా నిలిచారన్నారు.దేశాన్ని 2047 నాటికి విశ్వ గురు స్థానంలో నిలబెట్టాలని పట్టుదలతో ఉన్నారని



అన్నారు.అలాంటి ప్రధానికి దేశ ప్రజలంతా అండగా నిలవాలని కోరారు.కానీ ప్రతిపక్షాలకు అధికారం పగటి కలగా భావించి సర్ పేరుతో అసత్య ప్రచారం ఆందోళనలు చేస్తున్నాయ ని విమర్శించారు. వారి ఆరోపణల్లో విశ్వసనీయత లేదని అన్నారు.కాంగ్రెస్ కూటమి పార్టీలకు తగిన బుద్ది చెప్పాలని పిలుపు ఇచ్చారు.రాష్ట్రంలో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి బుద్ధి



చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,బి.కొండయ్య,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,బలరామ్రెడ్డి,తిరుపతి రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్,వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి,కౌన్సిలర్ల బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్,జిల్లా,మండల పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలేజీ లో సైబర్ క్రైమ్ పై అవగాహ సదస్సు..

**సరూర్నగర్ , అక్టోబర్ 7 ( స్కై న్యూస్):**సరూర్ నగర్ పోలీసులు, మల్కాజిగిరి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌తో సమన్వయం చేసుకుని, కర్మాన్‌ఘాట్‌లోని అమృత స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్నిమంగళవారం నిర్వహించారు. పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, ఉద్యోగ మరియు రుణ





సంబంధిత మోసాలు, అలాగే ఇతర సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు; ముఖ్యంగా సైబర్ మోసాలు జరిగినప్పుడు ‘1930’ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

# వైద్య ఆరోగ్య శాఖలో 49 పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 7 (స్కై న్యూస్):**జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో మొత్తం 49 పోస్టులను కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 49 పోస్టుల్లో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద 36,ఆయుష్ కింద 08,జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (ఎన్‌టీఈపీ) కింద 05 పోస్టులు ఉన్నాయని తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా అధికారిక వెబ్‌సైట్



**gadwal.telangana.gov.in** నుండి దరఖాస్తు ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను 08-10-2026 నుండి 13-10-2026 సాయంత్రం 5:00 గంటల వరకు సమర్పించాలని సూచించారు.పోస్టుల వారీగా ఖాళీలు, విద్యార్హతలు,వయోపరిమితి, ఎంపిక విధానం,దరఖాస్తు విధానం తదితర పూర్తి వివరాల కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణకు దరఖాస్తుకు నేడే చివరి అవకాశం

**ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట అక్టోబర్ 7: (స్కైన్యూస్)**నారాయణపేట జిల్లా నిరుద్యోగ యువతకు పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల సాధన కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఉచి త ప్రత్యేక శిక్షణ కార్యక్ర మానికి దరఖాస్తు చేసుకు నేందుకు ఈ నెల 8 చివరి తేదీ అని జిల్లా



ఎస్పీ డాక్టర్ జి. వినీత్ తెలిపారు.పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న బీద, మధ్యతరగతి కుటుంబా లకు చెందిన యువతకు ఉచితంగా నాణ్యమైన శిక్షణ, సరైన మార్గదర్శక త్వం అందించాలనే ఉద్దే శంతో ఈ ప్రత్యేక కార్యక్ర మాన్ని చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.ఈ శిక్షణకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఈ నెల 11వ తేదీన చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశా లలో ఎంట్రన్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు ఫిజికల్ ఫిట్నె స్, రాత పరీక్ష, మాక్ టెస్టు లు, పర్సనాలిటీ డెవల ప్మెంట్, పోటీ పరీక్షలపై మార్గదర్శకత్వం తదితర అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు అవసరమైన స్టడీ మెటీ రియల్‌ను కూడా అందించ నున్నట్లు ఎస్పీ తెలిపారు.ఎంట్రన్స్ పరీక్షకు దరఖాస్తు చేసుకోని నిరుద్యోగ యువ తకు నేటితో చివరి అవ కాశం ఉన్నందున, ఇప్పటి వరకు నమోదు చేసుకోని అర్హులైన యువత వెంటనే క్యూ ఆర్ కోడ్ లేదా గూగు ల్ లింక్ ద్వారా తమ వివ రాలను నమోదు చేసుకో వాలని ఎస్పీ సూచించారు.పోలీస్ ఉద్యోగం సాధించా లనే లక్ష్యం ఉన్న ప్రతి యువతి, యువకుడు ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నేటి లోపే నమోదు చేసు కోవాలని ఎస్పీ పిలుపు నిచ్చారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి

**రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి**

**కొనుగోలులో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 7 (స్కై న్యూస్):**పత్తి పంటను పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే పత్తి కొనుగోలు కేంద్రాల నిర్వహణపై బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. గద్వాలలో రెండు, ఆలంపూర్ నియోజకవర్గంలో ఒక పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసినప్పటికీ రైతులు ఎంతో కష్టపడి తమ పంటలను పండిస్తున్నారని, వారికి ఎలాంటి అన్యాయం



జరగకుండా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు. క్వింటాల్ పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.8667 గా పేర్కొన్నారు. ఆయా మిల్లుల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద తూకాల్లో ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీలు చేయాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఆయా మిల్లులలో ఫైర్ సేఫ్టీ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. రైతులు తాము పండించిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు ఎలాంటి అవాంతరాలు ఎదురవకుండా రవాణా, పోలీస్, విద్యుత్, తదితర శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడి కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకురాకుండా చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట నిఘా ఉండాలన్నారు. సీసీఐ ప్రతినిధులు పత్తి తేమ, ధర, తూకాలు, తదితర అన్ని విషయాల్లో పర్యవేక్షణ చేయాలని, అవకతవకలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శంకర్, డీఏవో వీరప్ప, మార్కెటింగ్ జిల్లా అధికారిని పుష్పమ్మ, ఆర్డీవో రాధిక, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి అశోక్, సిసిఐ ప్రతినిధులు అనీషా, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గోపూజ

**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ శ్రీ కలిమిచర్ల రమేష్**

రాష్ట్రంలో జరుగుతున్న వాసవి క్లబ్ సేవలను పరిశీలించడానికి రెండు రోజులు అమ్రాబాద్ పర్యటనను ఏర్పాటు చేసుకున్నాడు పకృతి అందాలకు నిలుబై సకల దేవతలకు కొలువైన అమ్మరాబాదు మండలం అరుణ్యం అంచులో ఉన్న మంచి వాతావరణంలో ఉందని దేవాలయాలు పురాతనమైన అద్భుతంగా ఉన్నాయని ఆయన తెలిపారు ముక్కోటి దేవతలు కొలువైయున్న ఆవును పూజించుకోవడం మన సంప్రదాయం అని కల్మచర్ల రమేష్ అన్నారు అమర్ ఈశ్వర ఆలయంలో పూజారి పూజారి శ్రీ కుమార్ తో కలిసి పూజలు జరిపించి అలాగే గోమాత పూజ కూడా జరిపించి హాస్టల్ లో పనిచేసే హాస్టల్ వర్కర్స్ కు చీరలు ఉచితంగా ఇచ్చి ప్రతి ఇంటిలో ఒక ఆవులు పెంచాలని ఆవు యొక్క లక్షణాలు యజమాని వీపు తట్టినప్పుడు అతనికి యజమానికి ఏం రోగముందు కనుక్కొని దానికి సంబంధించిన గడ్డిని మాత్రమే తిని వచ్చి పాలిస్తుందని భూమాత యొక్క అద్భుత శక్తి చాలా గొప్పతనం గోమూత్రంతో క్యాన్సర్ లాంటి భయంకర వ్యాధులు నయమవుతావని మన పెద్దలు మన సంస్కృతిలో గోమాతకు పెద్ద స్థానం ఇచ్చారని రమేష్ గారు తెలిపారు గోవుకు చీర అలాగే దాన ఇచ్చారు గోవు ఇంటి ముందు



ఉంటే సకల రోగాలు దూరం అవుతాయని ఆయన తెలిపారు చిన్న పిల్లలకు కూడా స్పష్టమైన అని ఎంతో ఔషధ గుణాలు ఉన్నాయని కల్మచర్ల రమేష్ తెలిపారు జాతి మత కుల భేదం లేకుండా ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉన్న ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వారిని ఆశ్రయిస్తే తప్పకుండా మాకు చేతనైన సహాయం చేస్తానని ఈ సందర్భంగా ఆయన సెలవిచ్చారు వందనూర్ మండలాల్లో ఉన్న వాసవి క్లబ్ సభ్యులు ఆయనకు పూల వర్షంతో స్వాగతం పలికారు కోలాటాలతో బతుకమ్మ పాటలతో స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో పాపిశెట్టి శ్యాంసుందర్ భాగ్యలక్ష్మి అలాగే సంబు వెంకటరమణ ఉమామహేశ్వర డైరెక్టర్ శంభు శోభ వాసవి క్లబ్ అధ్యక్షుడు కంశెట్టి శ్రీనివాసులు దంపతులు జూలూరు పద్మజ సత్యనారాయణ నీల కొండయ్య దంపతులు అలాగే పాండు దంపతులు గీత మాలి శంకరయ్య దంపతులు కామిశెట్టి అశోక్ పాపిశెట్టి సురేష్ అల్లాజి దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామంలో గోపూజ నిర్వహించి మళ్లీ 15 రోజుల తర్వాత ఒక ముఖ్య గ్రామాలను సందర్శిస్తారని కలిమిచర్ల రమేష్ మొన్న నువ్వు అమ్రాబాద్ పర్యటన నాకు మనశ్శాంతి నిత్యమని అలాగే అండగా ఆశ్రమంలో కూడా 15 రోజుల తర్వాత వచ్చి ఇచ్చి ఆయన తెలిపారు

వార్తాతరంగాలు

గురువారం 08 అక్టోబర్ 2026

## మున్సిపల్ కౌన్సిలర్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్, నాగమణి



**ఆత్మకూర్మ అక్టోబర్ 7 ( స్పైన్యూస్)** మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా విధి దీపాలు ఆస్తిపన్ను వస్తువులు మున్సిపల్ ఆదాయం వనరుల్లో ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాల గురించి ఇంకా తదితర అంశాల గురించి ఒక్కొక్క వార్డులో తమ వార్డు కౌన్సిలర్లు లోని ప్రజా సమస్యలను సమావేశంలో దృష్టికి తీసుకువచ్చారు ఈ సమావేశంలో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న మరియు ఇంట్ టాక్సు చాలావరకు బకాయిలు ఉండడం వలన ఆ విషయం గురించి ప్రత్యేక శ్రద్ధ చూపించారు ప్రతి ఒక్కరికి ట్రేడ్ లైసెన్సులు ఇంట్రి టాక్సు మరియు నల్ల బిల్లులు అందరు కట్టవలసిందిగా మున్సిపల్ చైర్ పర్సన్ వార్డు కౌన్సిలర్లు సమావేశంలో తెలియజేయడమైనది ప్రతి ఒక్కరు ప్రజల దగ్గరకు వెళ్లి ఇంటి టాక్సు వసూలు చేసుకుని రాగలరు మరియు ఏదైనా సమస్యలు ఉంటే వార్డు కౌన్సిలర్లకు గాని చైర్పర్సన్ లాగా గాని చేయవలసిందిగా కోరడమైనది ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ నరేష్ కుమార్ మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు సూచించిన సమస్యలను పరిశీలించి నిబంధన ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు పట్టణ పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరడమైనది వీధి దీపాలు ఇతర మున్సిపల్ సేవలను మరింత మెరుగుపరచడానికి అధికారులు సమన్వయంతో పనిచేస్తారని తెలియజేయడమైనది ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు మరియు వారి తోటి సిబ్బంది పాల్గొనడం జరిగింది

## శివయ్య ఆలయానికి కోటి రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం ప్రారంభం



**ఆత్మకూర్ అక్టోబర్ 7 (స్పైన్యూస్)** వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ శ్రీ పరమేశ్వర స్వామి చెరువు మధ్యలో కొలువైన స్వయంభు పరమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు సులభంగా చేరుకునేందుకు కోటి రూపాయల నిధులతో మంత్రిగారి ఆదేశాలతో పన్నులు ప్రారంభం కానున్నాయి ఈ నిర్మాణ పనులకు మార్కెట్ కమిటీ చైర్మన్ రైతుల గారు మరియు మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి గారు వైస్ చైర్పర్సన్ నల్గొండ శ్రీనివాసులు గారు మరియు రైచూర్ పరమేష్ గారు తులసి రాజు యాదవ్ గారు ప్రారంభించారు ఈ సందర్భంగా తెలంగాణ వాకిటి మంత్రివర్యులు ఒకటి శ్రీహరి గారు కృషి ఫలితంగానే ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యా అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు భక్తులకు ఈ బ్రిడ్జి పనులను రెండు నెలల లోపు పూర్తి చేస్తామని వారి హామీ ఇవ్వడం జరిగింది. అయితే ఈ బ్రిడ్జి మాత్రం ఇదివరకే మినీ ట్యాంక్ బండ్ మరియు సుందరీకరణం చేస్తామని ఎలక్షన్ టైం లో హామీ ఇవ్వడంతో అది ఈరోజు తెరపైకి వచ్చింది ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ ఏఈ నరేష్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వీర్లదిన్నె శ్రీనివాస్ గారు కొత్తూరు వెంకటేష్ పిన్నంచర్ల కాజన్న వడ్డే చిన్నన్న కతేపల్లి రాములు కురువ విష్ణు పిన్నంచర్ల కర్ణాకర్ లాల్ సాయి రాఘవ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక భక్తులు తదితర వ్యక్తులు పాల్గొన్నారు

## సబ్బండ సంక్షేమానికి వికసిత్ భారత్ నిర్మాణం...

**ప్రజా చైతన్యానికే సేవా జ్యోతి యాత్ర**



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 7( స్పై న్యూస్)** ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టిన 12 సంవత్సరాల కాలంలో సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా సేవా సంకల్ప జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యదర్శి వీరేందర్ గౌడ్ మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పార్టీ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు రాష్ట్ర నేత పార్లమెంటు అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్ తెలిపారు బుధవారం జిల్లా కేంద్రంలో సాయి గార్డెన్లో జ్యోతి ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రస్తుతాన్ని వీక్షించారు అనంతరం అంబేద్కర్ చౌరస్తా వరకు యాత్రను నిర్వహించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో 13 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నరేంద్ర మోడీ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా గుజరాత్ ను తీర్చిదిద్దారని గుర్తు చేశారు. 12 సంవత్సరాలుగా దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ తీసుకున్న అనేక నిర్ణయాలు ప్రపంచ చరిత్రలో నిలిచిపోయాయని అన్నారు. క్షేత్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పంపిణీని అవకతవకలను ఈ కార్యక్రమాల ద్వారా గుర్తించి అర్హులకు న్యాయం చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మండిపడ్డారు వికసిత్ భారత్ ద్వారా సప్పండ వర్గాలను ఆదుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కేవీఎల్ఎన్ రెడ్డి ముఖ్య నేత సోలంకి శ్రీనివాస్ తో పాటు శ్రీధర్ రెడ్డి సేవా అభియాన్ కో కన్వీనర్ పార్టీ కార్యదర్శి చంద్రకళ యువమోర్చా జిల్లా అధ్యక్షులు నరేష్ చారి పట్టణ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పోల్ దాస్ రాము తోపాటు ముఖ్య నేతలు జిల్లా పదాధికారులు మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## మూలమల్ల గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు



**ఆత్మకూర్ అక్టోబర్ 7 (స్పై న్యూస్)** మున్సిపల్ పరిధి లో మూలమల్ల గ్రామంలో ఒకటో వార్డు లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన టిఆర్ఎస్ సర్పంచ్ రంగారెడ్డి వార్డు సభ్యులు మమత ప్రదీప్ గారు సిసి రోడ్డు పనులు ప్రారంభం చేశారు కార్యక్రమం లో వార్డు సభ్యులు గ్రామస్తులు పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది

# సేవాజ్యోతి యాత్ర...



**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 7 (స్పై న్యూస్):**గద్వాల పట్టణంలోని స్వర్ణకారుల ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆద్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి యాత్రలో భాగంగా వర్చువల్ గా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడారు...ఈ కార్యక్రమాన్నీ జాతిని ఉద్దేశించి మాట్లాడిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి , జిల్లా ఇన్చార్జ్ బాపు రెడ్డి, సేవా సంకల్ప్ జిల్లా కన్వీనర్ రవి ఎక్బోటే, బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు ,కార్యకర్తలు వీక్షించారు..లిఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సెక్రెటరీ ఓ ఎస్ రెడ్డి మాట్లాడుతూ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా సేవ ప్రారంభించి, ఆ తర్వాత దేశ ప్రధానమంత్రిగా కొనసాగుతూ నేటితో సరిగ్గా 25 సంవత్సరాల పాటు ప్రజల చేత ఎన్నికై నిరంతరం ప్రజాసేవను పూర్తి చేసుకున్న ఘనత మన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారిది అని అన్నారు... తన జీవితాన్ని సంపూర్ణంగా దేశ సేవకే అంకితం చేసిన ఆయన నాయకత్వం భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయం.భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా, ఒక వికసిత్ భారత్‌గా, ఉన్నత భారత్‌గా తీర్చిదిద్దే సంకల్పంలో ప్రతి ఒక్క పౌరుడూ భాగస్వామి కావాలని ప్రధాని మోదీ గారు ఈ రోజు తన సందేశంలో పిలుపునిచ్చారని అన్నారు... 2014కు ముందు దేశంలో నెలకొన్న పరిస్థితులు ఏమిటి, 2014 తర్వాత దేశం అభివృద్ధి పథంలో ఏ విధంగా దూసుకుపోయిందో నేడు ప్రధాని దేశ ప్రజలకు గుర్తుచేశారు.అనంతరం.జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పదాధికారులు జిల్లా నాయకులు మండల నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలు అందరూ స్వర్ణ కారుల ఫంక్షన్ హాల్ నుండి సేవా జ్యోతి యాత్ర ప్రారంభించి గాంధీ చౌక్ నుండి వైయస్సార్ చౌక్ మీదుగా మార్కెట్ రోడ్డు వరకు సేవా జ్యోతి తో ర్యాలీ గా రావడం జరిగింది..ఈ సందర్భంగా బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశాన్ని సంపూర్ణ అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే మహత్తర లక్ష్యంలో భాగంగా 'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' సాధన కోసం ప్రజలందరితో 'మేం చేసి తీరుతాం' అనే ఉమ్మడి ప్రతిజ్ఞను చేయించారు.భారతీయులుగా మనమంతా కష్టపడి పనిచేసి, 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములవుతామని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పం తీసుకోవాలని ఆమె ఆకాంక్షించారు.ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని "ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి 25సంవత్సరాల నిరంతర దేశ సేవలకు గుర్తింపుగా ఆ ప్రాంతాన్ని సేవా జ్యోతి చౌరస్తా గా డికె. స్నిగ్ధ రెడ్డి నామకరణం" చేశారు..దేశవ్యాప్తంగానే కాకుండా, తెలంగాణలోని ప్రతీ జిల్లాలోనూ బీజేపీ శ్రేణులు, వేలాది మంది ప్రజల భాగస్వామ్యంతో ఈ సేవా జ్యోతి యాత్రలు, వికసిత్ భారత్ సంకల్ప సభలు విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్,రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి అక్కల రమదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు కృష్ణవేణి, బండల పద్మావతీ,గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివా రెడ్డి, అల్లంపూర్ పోటి చేసిన అభ్యర్థి రాజగోపాల్, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహ,బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా సమత మధు గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిష్టన్న, ఓబీసీ మోర్చ దేవా దాస్, కౌన్సిలర్లు కుమ్మరి శ్రీను, శాలన్న, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు..

# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి కలెక్టర్ అంకిత్

**ఇసుక రవాణాలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి**

**ఇసుక వాహనాల రాకపోకలకు సమర్థవంతమైన ప్రణాళిక రూపొందించాలి : ఎస్పీ రోహిత్ రాజు**

**హోల్డింగ్, పార్కింగ్ ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవాలి**






**కొత్తగూడెం అక్టోబర్ 7( స్పై న్యూస్):**జిల్లాలో ఇసుక రవాణా కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో కలిసి బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో ఇసుక రవాణా, వాహనాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ ప్రాంతాలు, అక్రమ ఇసుక రవాణా తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇసుక వాహనాల రాకపోకలు అధికంగా ఉన్న మణుగూరు, చర్ల, భద్రాచలం, బూర్గంపాడు ప్రాంతాల్లో రోడ్ల సామర్థ్యం, ప్రస్తుత ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాహనాల ఎంట్రీ, ఎగ్జిట్‌లను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఒకేసారి పెద్ద సంఖ్యలో లారీలు రోడ్లపైకి రాకుండా అవసరానికి అనుగుణంగా దశలవారీగా వాహనాలను పంపించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.మణుగూరు,రామాంజవరం ప్రాంతాల్లో అవసరమైన హోల్డింగ్, పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి వినియోగంలోకి తీసుకురావాలని, చర్ల నుంచి భద్రాచలం మార్గంలో భారీ వాహనాల రాకపోకల కారణంగా ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రాచలం రహదారి మరమ్మతుల నాణ్యతపై తక్షణమే పరిశీలన చేసి నివేదిక అందించాలని సూచించారు.బూర్గంపాడు పరిధిలో గొల్లగూడెం, సారపాక బ్రిడ్జి, తాళ్లగూడెం, ఉప్పాక, పినపాక పట్టినగర్ తదితర ప్రాంతాల్లో ఇసుక రవాణా వల్ల ఏర్పడుతున్న సమస్యలను గుర్తించి ప్రత్యామ్నాయ పార్కింగ్, హోల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, ఇతర అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఇసుక రవాణా పెరిగే ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా ట్రాఫిక్ మార్షల్స్‌ను అదనంగా ఏర్పాటు చేయాలని సూచించారు. మణుగూరు, చెర్ల ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా టీజీఎండీసీ అధికారులతో సమన్వయం చేసుకొని వాహనాల సాఫీ రాకపోకలకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఒకేసారి అదనంగా వాహనాలు వచ్చినప్పుడు వాటిని నియంత్రించే విధంగా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ నుంచి జిల్లాలోకి అక్రమంగా ఇసుక రవాణా జరిగే అవకాశాలను నిరోధించేందుకు సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని ఎస్పీ సూచించారు. సీజ్ చేసిన ఇసుకను అక్కడే నిల్వ ఉంచకుండా తదుపరి చర్యల కోసం తరలించేలా ప్రత్యేక మెకానిజం ఏర్పాటు చేయాలని తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వాహనాలు, జేసీబీలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిబంధనల ప్రకారం జరిమానాలు విధించాలని ఆదేశించారు.ఇసుక రవాణా, ట్రాఫిక్ నిర్వహణ, అక్రమ ఇసుక రవాణా నియంత్రణలో పోలీసు, రెవెన్యూ, టీజీఎండీసీ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్ఓ పద్మావతి,కొత్తగూడెం ఆర్డీవో మధు, ఏడి మైన్స్ దినేష్, జిల్లా రవాణా శాఖ అధికారి భూషిత్ రెడ్డి, తాసిల్దారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ట్రస్మ ఆమనగల్లు డివిజన్ నూతన అధ్యక్షుడిగా అవ్వారి శివలింగం**

**విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తాం**

**ఆమనగల్లు, అక్టోబర్ 7(స్పై న్యూస్):**తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మ) ఆమనగల్లు డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల్, కడ్తాల్, వెల్దండ మండలాలతో కూడిన ఆమనగల్లు డివిజన్‌కు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.నూతన అధ్యక్షుడిగా అవ్వారి శివలింగం, ప్రధాన కార్యదర్శిగా చెన్నయ్య, కోశాధికారిగా శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా జంగయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అవ్వారి శివలింగం మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల మనుగడను కాపాడుతూ, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు వారి విద్యా, వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించేందుకు తమ కార్యవర్గం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేసి, విద్యారంగ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ట్రస్మా సభ్యులు రాష్ట్ర సభ్యులు తల్లోజు వెంకటయ్య చారి, ట్రస్మ రంగారెడ్డి జిల్లా సభ్యులు చుక్క అల్లాజిగౌడ్, అవ్వారి నిరంజన్, సుధీర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మహమూద్, గోలి శ్రీనివాస్, మాడ్గుల్ శ్రీనివాస్, బీజు, శ్రీనివాస్, కోట్ల వెంకటేష్, శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మణ్, లక్ష్మణస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్, జంగయ్య, వెంకన్న, నిరంజన్ గౌడ్, డివిజన్ పాఠశాల కరస్పాండెంట్లు సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో గెలిపిస్తేనే హామీల అమలు సాధ్యం

**ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 7( స్పై న్యూస్)** ఈనెల తొమ్మిదిన ఆర్టీసీ సంస్థలో జరిగే గుర్తింపు ఎన్నికలలో కార్మికులు వివిధ విభాగాలలో పనిచేసే సిబ్బంది బాణం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కోరారు బుధవారం ఆర్టీసీ డిపో సమీపంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు తో కలిసి ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను అనేక ఇబ్బందులకు గురిచేసి సంస్థను నిర్వీర్యం చేయడం తో పాటు గుర్తింపు ఎన్నికలను కూడా రద్దు చేశారని గుర్తు చేశారు. ఉద్యోగ కార్మిక సంఘాలు బలోపేతం అవుతూనే కార్మికుల హక్కులు సాధ్యమవుతాయని ఆ దిశలో కార్మికులంతా ఐక్యంగా తమ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించి విశ్రాంత ఉద్యోగులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి రీజియన్ అధ్యక్షులు విఎస్ నారాయణ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు ఎన్నికలలో రెండు ఓట్లు బాణం గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో డిపో చైర్మన్ పరశురాం డిపో అధ్యక్షుడు బాబురావు కార్యదర్శి పెంటయ్య ప్రచార కార్యదర్శి పి ఎస్ రావు తోపాటు మహిళా కార్మికులు పద్మ నిర్మల వరలక్ష్మి చంద్రకళ మాధవి వెంకటమ్మ శోభ మహేశ్వరి సువర్ణ కళావతి స్వరాజ్యలక్ష్మి నాగమణి శ్రీదేవి వర్ధనమ్మ రాము వెంకటేష్ వంశీధర్ రావు బాలరాజు వివి గౌడ్ నంది లక్ష్మయ్య డిఎస్ నారాయణ వెంకటేష్ వేణుగోపాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు

# మూర్ఛకు కొత్త ఆశాకిరణం

## డ్రగ్-రెసిస్టెంట్ ఎపిలెప్సీలో సెనోబమేట్ -ఎపిలెప్టాలజిస్ట్

**మహబూబ్ నగర్ , అక్టోబర్ 7:** మూర్ఛ అనేది కేవలం స్పృహ కోల్పోయి చేతులు, కాళ్లు కొట్టుకోవడం మాత్రమే కాదని, వివిధ రకాల సీజర్స్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందించడం ద్వారా మెరుగైన నియంత్రణ సాధించవచ్చని ప్రముఖ న్యూరాలజిస్ట్ మరియు ఎపిలెప్టాలజిస్ట్ డా. సాయి సతీష్ కంద్రాజు తెలిపారు. కొంతమంది రోగుల్లో అకస్మాత్తుగా ఒక చేతి లేదా కాలి కదలికలు, వింత వాసన లేదా అనుభూతి, మాట ఆగిపోవడం, కొన్ని క్షణాల పాటు స్పందించకపోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చని, వీటిని ఫోకల్ సీజర్గా పరిగణించవచ్చని ఆయన వివరించారు. శరీరం మొత్తం ప్రభావితమయ్యే జనరలైజ్డ్ సీజర్స్ కూడా ఉంటాయని, అందువల్ల ప్రతి సీజర్‌ను ఒకే విధంగా చూడకూడదన్నారు. ఎపిలెప్సీ ఉన్నవారు వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా తీసుకోవడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. మందులను తమంతట తాము ఆపడం, మోతాదును మార్చడం వల్ల సీజర్స్ తిరిగి వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. తగినంత నిద్ర, క్రమబద్ధమైన జీవనశైలి, వ్యక్తిగత సీజర్ ట్రిగ్గర్లను నివారించడం కూడా




చికిత్సలో ముఖ్యమైన భాగాలని తెలిపారు.సరైన రెండు యాంటీ-సీజర్ మందులను తగిన మోతాదులో ఉపయోగించినప్పటికీ సీజర్స్ కొనసాగితే దానిని డ్రగ్-రెసిస్టెంట్ ఎపిలెప్సీగా పరిగణిస్తారు. అలాంటి రోగులకు మరిన్ని మందులతో పాటు ఎపిలెప్సీ సర్జరీ, ఎచీూ వంటి పరికర చికిత్సలు, ఇతర ఆధునిక చికిత్సా విధానాలను కూడా పరిశీలించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ నేపథ్యంలో జవఅశీఝఎవ (సెనోబమేట్) భారతదేశంలో అందుబాటులోకి రావడం డ్రగ్-రెసిస్టెంట్ ఫోకల్ ఎపిలెప్సీ చికిత్సలో మరో ముఖ్యమైన ఎంపికను అందిస్తోందని డా. సాయి సతీష్ తెలిపారు. క్లినికల్ అధ్యయనాల్లో కష్టతరమైన ఫోకల్ ఎపిలెప్సీ ఉన్న కొంతమంది రోగుల్లో సీజర్ నియంత్రణతో పాటు సీజర్-ఫ్రీ స్థితి కూడా సాధ్యమైనట్లు వెల్లడైందని చెప్పారు. అయితే సెనోబమేట్‌ను ప్రతి ఎపిలెప్సీ రోగికి ఇవ్వాల్సిన మందుగా భావించకూడదని, సరైన రోగి ఎంపిక, నెమ్మదిగా మోతాదు పెంచడం, ఇతర మందులతో పరస్పర చర్యలను పరిగణనలోకి తీసుకోవడం అవసరమని ఆయన స్పష్టం చేశారు. "డ్రగ్-రెసిస్టెంట్ ఎపిలెప్సీ అంటే చికిత్సకు మార్గం లేదని కాదు. సరైన నిర్ధారణ, మందుల క్రమశిక్షణ మరియు అవసరమైనప్పుడు ఆధునిక చికిత్సలను ఉపయోగించడం ద్వారా అనేకమంది రోగుల్లో మెరుగైన జీవన నాణ్యత సాధించవచ్చు" అని డా. సాయి సతీష్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మేనేజర్ బి సుదర్శన్ రెడ్డి మరియు రోహిత్ కుమార్
పాల్గొన్నారు

# ఎన్నికల ప్రధానాధికారి తక్షణమే రాజీనామా చేయాలి

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 7( స్కైన్యూస్):**భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి రాము డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.దేశంలో 13.30 కోట్ల ఓట్లను బిజెపి ప్రభుత్వం కనుసన్నల్లో కొల్లగొట్టారని, ఇందుకు ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పూర్తి బాధ్యత వహించాలని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వ కనుసన్నల్లో నడుస్తున్న జ్ఞానేష్ కుమార్ ఎన్నికల కమిషనర్ గా కొనసాగడానికి ఏ మాత్రం అర్హుడు కాదని హెచ్చరించారు.జ్ఞానేష్ కుమార్, ప్రధాని మోడీ, అమిత్ షా చెప్పిన విధంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం




చేశారు. ప్రతిపక్షాలకు చెందిన కొన్ని కోట్ల ఓట్లను తొలగించి, బిజెపికి అనుకూలంగా ఉన్నవారి ఓట్లను మాత్రమే జాబితాలో ఉంచడం దారుణమని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు.అప్పుడు బ్రిటిష్ వాళ్ళ నుంచి దేశ స్వాతంత్ర్యం కోసం ఏ విధంగా పోరాటం చేసి దేశాన్ని సాధించుకున్నామో, అదే విధంగా నేడు యువత, విద్యార్థులు, మేధావులు అందరూ ఏకమై ఈ ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేంత వరకు అఖిల భారత యువజన సమాఖ్య ముందుండి దేశ ప్రజల పక్షాన న్యాయం కోసం పోరాడుతుందని తెలిపారు. దేశంలో ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా విద్యార్థి, యువజన సంఘాలు, వామపక్ష పార్టీలు ముందుండి పోరాటం చేస్తాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ మధు గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ , యూసఫ్, కిరణ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఆస్తి పత్రాలను సృష్టించే ముఠాలోని నలుగురు నిధితులు అరెస్టు...

**మల్కాజిగిరి, అక్టోబర్ 7 ( స్కై న్యూస్)** మల్కాజ్‌గిరి,ఎల్.బి. నగర్ జోన్‌ల ప్రత్యేక ఆపరేషన్ బృందాలు, ఆయా పోలీస్ స్టేషన్‌లతో కలిసి, రెండు ప్రధాన ఆస్తి బోగస్ పత్రాల తయారు చేసే నెట్‌వర్క్‌ల ముఠాను అరెస్ట్ చేసినట్టు మల్కాజిగిరి సీపీ బడుగుల సుమతి తెలిపారు. బేగంపేట క్యాంపు ఆఫీసులో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు..నిందితుల నుంచి నకిలీ ఆస్తి పత్రాలు, 63 రబ్బరు స్టాంపులు/ముద్రలు, నాన్-జుడిషియల్ స్టాంప్ పేపర్లు, కంప్యూటర్లు, ప్రింటర్లు 9 మారణ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెట్‌వర్క్‌లు వేరొకరిగా నటించడం, నకిలీ సంతకాలు, నకిలీ ప్రభుత్వ ముద్రలు మోసపూరిత ఆస్తి లావాదేవీలకు




పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. పరారీలో ఉన్న నిందితులు, అదనపు మోసపూరిత



లావాదేవీలను గుర్తించేందుకు తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది సీపీ తెలిపారు.

## ఓటు హక్కు పరిరక్షణ కోసం

# భారీ నిరసన ర్యాలీ

**SIR ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీల ఆందోళన**

**కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు**

**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని: అక్టోబర్ 07(స్కై న్యూస్)**ఓటు హక్కు పరిరక్షణ కోసం, ా×= ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు లిరామగుండం మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, 54వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా ఆధ్వర్యంలో ఇండియా కూటమి లోని భాగస్వాములైన పార్టీలతో కలిసి బుధవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు హాజరయ్యారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇండియా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.ర్యాలీ అనంతరం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓట్ల సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించే పరిస్థితులు తలెత్తకుండా ఎన్నికల సంఘం పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.ా×= ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న మార్పులు, తొలగింపులపై సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడి ఓటు



హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని స్పష్టం చేశారు. ఓటు హక్కు కేవలం ఎన్నికల్లో పాల్గొనే హక్కు మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు.ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, జవాబుదారీతనం ఉండాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం, అన్యాయం లేదా అర్హులైన ఓటర్లకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తే ప్రజాస్వామ్య ప్రక్రియకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాల్సిందేనని నాయకులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని



తెలిపారు.అలాగే ా×= ప్రక్రియపై తలెత్తుతున్న అనుమానాలు, అభ్యంతరాలు మరియు ఓటర్ల హక్కుల పరిరక్షణ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీలైన సిపిఐ, సిపిఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ, ×చీుఖజ, మరియు గంగ పుత్ర, ముదిరాజ్, యాదవ్, విశ్వ బ్రాహ్మణ, నాయి బ్రాహ్మణ, మాల, మాదిగ, మైనారిటీ, గౌడ, మరియు మిగతా కుల సంఘాల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇండియా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎబివిపి వనపర్తి శాఖ ఆధ్వర్యంలో ధర్నా




**వనపర్తి, అక్టోబర్ 7(స్కైన్యూస్ ):** వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సులకు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని, దీనివల్ల పేద మరియు మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం పడుతోందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వనపర్తి జిల్లా కన్వీనర్ దేవర్ల కార్తిక్ తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల నుంచి కోర్సులను బట్టి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం బీఏ గ్రూప్‌కు సుమారు రూ.2,300, ఎంపీసీఎస్, బీఎస్సీ, బీకాం కోర్సులకు రూ.5,550, స్టాటిస్టిక్స్ గ్రూప్‌కు రూ.8,000కు పైగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలు ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత కలిగి ఉన్నాయని, అయితే అధిక ఫీజుల కారణంగా విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడటం ఆందోళన కలిగించే విషయమని ఏబీవీపీ పేర్కొంది. ఈ విషయంపై కళాశాల ప్రిన్సిపాల్‌ను కలిసి విద్యార్థుల సమస్యలను వివరించి, కళాశాలలో వసూలు చేస్తున్న ఫీజులను పునఃపరిశీలించి, అధికంగా ఉన్న ఫీజులను తగ్గించాలని వినతి పత్రం అందజేశారు. అలాగే ప్రతి కోర్సుకు సంబంధించిన ఫీజుల వివరాలను పారదర్శకంగా విద్యార్థులకు తెలియజేయాలని కోరారు. విద్యార్థుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కళాశాల సిబ్బంది సానుకూలంగా స్పందించి, అధిక ఫీజుల భారాన్ని తగ్గించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మణికంఠ తేజ ప్రకాష్, సాయి, చరణ్ సాయి, అఖిల్, చరణ్ మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25వ మెగా జాబ్ డ్రైవ్

**- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**ఆమనగల్లు, అక్టోబర్ 07 (స్కై న్యూస్):**నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఆమనగల్లులో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25వ మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఈ డ్రైవ్ జరగనుంది. గత 24 జాబ్ డ్రైవ్ ల ద్వారా వందలాది మంది యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించిన ఐక్యత ఫౌండేషన్ 25వ డ్రైవ్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.




ఇంటర్వ్యూ వివరాలు:
తేదీ: 13-10-2026, మంగళవారం
సమయం: ఉదయం 8:00 గంటలకు
వేదిక: ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం, హైదరాబాద్ రోడ్డు, ఆమనగల్లు అర్హతలు: 18 నుండి 32 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులు. ముఖ్యంగా మహిళలకు ఎక్కువ అవకాశాలు కలవు.ఉద్యోగ సౌకర్యాలు: ఎంపికైన వారికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉచిత బస్సు, ఉచిత భోజన వసతి కలదు. ప్రముఖ ఎలక్ట్రానిక్ మరియు ఇతర కంపెనీలలో ఉద్యోగాలు లభిస్తాయి.తీసుకురావాల్సిన పత్రాలు: ఆధార్ కార్డు, పాన్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు, బ్యాంక్ పాస్ బుక్, పాస్ పోర్ట్ ఫొటోలు-2 మరియు వీటి జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా తీసుకురావాలి. ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే తమ వివరాలను పంపించి పేర్లు నమోదు చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు.

## రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్టుకు నిరసన



**- ఆమనగల్లులో సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దహనం**

**ఆమనగల్లు, అక్టోబర్ 07 (స్కై న్యూస్):** రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ ఆమనగల్లు శ్రీశైలం జాతీయ రహదారిపై బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఈసీ జ్ఞానేష్ కుమార్ తీరుకు నిరసనగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, టౌన్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, ఖాదర్, రఘురాములు, వాస్పుల శ్రీశైలం, కృష్ణ నాయక్, మాజీ ఎంపీపీ విజయ్, ఎంగలి ప్రసాద్, వస్పుల శ్రీకాంత్, ఎండీ ఫరీద్, కొండల్ రెడ్డి, వగ్గు మహేష్, బాబా, మల్లేష్ నాయక్, విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### 21 నుంచి జియో ఐపీవో!




**న్యూఢిల్లీ, అక్టోబర్ 5 :** దేశంలో అతిపెద్ద ఐపీవోకి రిలయన్స్ ఇండస్ట్రీస్‌నకు చెందిన డిజిటల్ ప్లాట్‌ఫామ్ జియో సిద్ధమవుతున్నది. ఈ నెల 21న ప్రారంభంకానున్న వాటాల విక్రయం ఈ నెల 23న ముగియనున్నదని కంపెనీకి సంబంధించిన వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. ఈ డిజిటల్ సర్వీసును ఈ నెల 28న స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయాలని సంస్థ యోచిస్తున్నది. ఈ నెల చివర్లో లిస్ట్ కానున్న జియో ప్లాట్‌ఫామ్ విలువ 143-146 బిలియన్ డాలర్లు లేదా రూ.12 లక్షల కోట్ల స్థాయిలో ఉంటుందని అంచనా. ఈ ఐపీవోపై కంపెనీ వర్గాలు స్పందించడానికి నిరాకరించాయి. దేశంలో అతిపెద్ద ఐపీవో అయిన జియో ప్లాట్‌ఫామ్ ఐపీవో విలువ 3.8 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉంటుందని అంచనా. 2008 తర్వాత రిలయన్స్ గ్రూపు నుంచి వస్తున్న తొలి ఐపీవో ఇదే కానున్నది. ఈ ఐపీవోకి సంబంధించి ఆగస్టు 28న మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్న సంస్థ.. గత నెలలో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది

### యాదాద్రి పవర్‌ప్లాంట్‌కు నైని బొగ్గు



హైదరాబాద్ : యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌నకు బొగ్గు కొరత సమస్యను అధిగమించేందుకు టీజీ జెన్‌కో చర్యలు చేపట్టింది. ఒడిశాలోని నైని కోల్‌బ్లాక్ నుంచి రోజుకు 16 వేల టన్ను ల బొగ్గును కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు సంబంధించి టీజీ జెన్‌కో సీఎండీ ఎస్ హరీశ్ సోమవారం ఒడిశాలోని నైని కోల్‌బ్లాక్‌ను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా రైల్వే వ్యాగన్ల సంఖ్యను పెంచడం, స్థానిక రవాణా అడ్డంకులను అధిగమించడంపై సీఎండీ సింగరేణి అధికారులతో ప్రధానంగా చర్చించారు. నైనిలో లభిస్తున్న నాణ్యమైన బొగ్గు యాదాద్రి ప్లాంట్‌నకు అవసరమని, ఈ సరఫరాకు సింగరేణి అధికారులు సహకరించాలని కోరారు.

# మదుపర్లూ.. జర భద్రం.. అజ్ఞాత సలహాలను ఆచరించకండి

**ఫిన్‌ఫ్లుయెన్సర్లతో జాగ్రత్త**

**ఆకర్షణీయ రాబడులను నమ్మి మోసపోవద్దు**

**హెచ్చరించిన సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే**



**చండీగఢ్ :** అజ్ఞాత వ్యక్తుల సలహాలను అనుసరించవద్దని, ఫిన్‌ఫ్లుయెన్సర్లతో జాగ్రత్తగా ఉండాలని, ఆకర్షణీయ రాబడులను అందజేస్తామన్న మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దంటూ క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే సోమవారం మదుపర్లను హెచ్చరించారు. పెట్టుబడులపై మదుపర్లలో అవగాహనను పెంచడం కోసం 'ప్రాజెక్ట్ జాగరూక్' కార్యక్రమాన్ని సెబీ దేశవ్యాప్తంగా ప్రారంభించింది. పంజాబ్ విశ్వవిద్యాలయంలో 'ప్రాజెక్ట్ జాగరూక్' ప్రారంభం సందర్భంగా పాండే మాట్లాడుతూ.. కేవలం ఎవరో చెప్పారని ఎవరూ ఎక్కడా పెట్టుబడులకు దిగవద్దని సూచించారు. అందరూ మదుపు చేస్తున్నారని, పెట్టుబడులపై ఏమాత్రం అవగాహన లేకుండానే తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటే నష్టపోతారని హితవు పలికారు. పెట్టుబడులపై పూర్తిగా తెలుసుకున్నాకే ఓ నిర్ణయానికి రావడం ఉత్తమమని సలహా ఇచ్చారు.

**రెగ్యులేటెడ్ ప్రొడక్ట్స్‌ను వాడాలి**

గడిచిన దశాబ్దకాలంలో భారతీయ క్యాపిటల్ మార్కెట్లలో మదుపర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని పాండే గుర్తుచేశారు. ఈ క్రమంలోనే మోసపూరిత పెట్టుబడులపట్ల జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. అందుకే సెబీ నియంత్రణలోని ఉత్పత్తులు, వేదికలు, సంస్థలనే పెట్టుబడుల విషయంలో వినియోగించాలని సూచించారు. ఇక కెరియర్ ఆరంభంలోనే యువత పెట్టుబడులను మొదలుపెడితే లాభదాయకమని, మదుపును కొనసాగిస్తూపోతే చక్రవడ్డీ ప్రయోజనాలు అందుతాయని సలహా ఇచ్చారు.

**11 ప్రాంతీయ భాషల్లో..**

దేశవ్యాప్తంగా మోసపూరిత పెట్టుబడులపై మదుపర్లను అప్రమత్తం చేయడానికి ఇంగ్లిష్, హిందీతోపాటు మరో 11 ప్రాంతీయ భాషల్లోనూ అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు పాండే తెలిపారు. టెలివిజన్, ప్రింట్, రేడియో, సినిమా, ఔట్‌డోర్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, సోషల్ మీడియా, ఓటీటీ, వాట్సాప్ సహా ఇతర భౌతిక మార్గాల్లోనూ అమాయక మదుపర్ల ప్రయోజనాల రక్షణకు కృషి చేస్తున్నట్టు వివరించారు. 'ప్రాజెక్ట్ జాగరూక్'లో భాగంగా సెబీ, స్టాక్ ఎక్స్ఛేంజీలు, డిపాజిటరీలు, భారతీయ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్లు కలిసి సమన్వయంతో, పరస్పర సహకారంతో పనిచేస్తున్నట్టు తెలిపారు. అలాగే యూనివర్సిటీల్లోనూ ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలకు ప్లాన్ చేస్తున్నట్టు సెబీ చీఫ్ పాండే చెప్పారు.

# ఇండిగో విమాన చార్జీలకు రెక్కలు




**న్యూఢిల్లీ :** విమాన టికెట్ల ధరలకు రెక్కలొచ్చాయి. ఇంధన సర్‌చార్జిలను పెంచుతూ దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగో తీసుకున్న నిర్ణయంతో విమాన టికెట్ ధరలు పెరిగాయి. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా విమాన చార్జీలు రూ.100 నుంచి రూ.350 వరకు పెరుగనున్నాయి. ఈ పెరిగిన ధరలు మంగళవారం నుంచి అమల్లోకి రానున్నట్టు సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించింది. అలాగే అంతర్జాతీయ రూట్లలో ప్రయాణించేవారిపై కూడా మరింత భారం పడనున్నది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా గడిచిన నెల రోజుల్లో ఇంధన ధరలు 14 శాతం వరకు పెరిగాయని, దీంతో సంస్థపై పడుతున ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా సర్‌చార్జిని పెంచినట్టు పేర్కొంది. ఏప్రిల్ నెల నుంచి ఇప్పటి వరకు సర్‌చార్జిని పెంచడం ఇది రెండోసారి. 500 కిలోమీటర్ల దూరం వరకు ఫ్యూయల్ సర్‌చార్జిని రూ.375గా వసూలు చేయనుండగా, 501 నుంచి 1,000 కిలోమీటర్ల వరకు రూ.600, 1001-1,500 కిలోమీటర్ల వరకు రూ.900, 1,500-2 వేల కిలోమీటర్ల వరకు రూ.1,150 చొప్పున వసూలు చేయనున్నది. అలాగే 2 వేల కిలోమీటర్ల పైగా ప్రయాణంపై రూ.1,300 ఫ్యూయల్ సర్‌చార్జిని విధిస్తున్నది. భారత్ నుంచి సార్క్ దేశాల మధ్య నడిచే విమాన సర్వీసుల్లో ఫ్యూయల్ సర్‌చార్జిని రూ.1,000 నుంచి రూ.3 వేల వరకు, ఆఫ్రికా దేశాలకు రూ.6 వేల చొప్పున, యూరప్ సర్వీసులకు రూ.10 వేల చొప్పున వసూలు చేయనున్నది.

# పాకిస్తాన్ టీ20 జట్టుకు కొత్త కెప్టెన్

పాకిస్తాన్ క్రికెట్‌లో కీలక మార్పు చోటు చేసుకుంది. ఆ దేశ టీ20 జట్టుకు కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేశారు. ఏషియన్ గేమ్స్‌లో తాత్కాలిక సారథిగా వ్యవహరించిన సాహిబ్‌జాదా ఫర్హాన్‌కు పూర్తి స్థాయి టీ20 కెప్టెన్‌గా బాధ్యతలు అప్పజెప్పారు. త్వరలో స్వదేశంలో శ్రీలంకతో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌తో ఫర్హాన్ ఛార్జ్ తీసుకుంటాడు. ఇప్పటివరకు పాక్ టీ20 కెప్టెన్‌గా సల్మాన్ అఘా వ్యవహరించాడు. శ్రీలంకతో టీ20 సిరీస్ అక్టోబర్ 9, 11, 13 తేదీల్లో జరుగుతుంది. ఈ సిరీస్ కోసం పాక్ జట్టును కూడా ప్రకటించారు. ఈ జట్టులో స్టార్ ప్లేయర్లు బాబర్ ఆజమ్, షాహీన్ షా అఫ్రిదికి చోటు దక్కలేదు. అయితే ఈ ఇద్దరినీ ఆతర్వాత పాక్‌లోనే జరిగే వన్డే ట్రై సిరీస్‌కు ఎంపిక చేశారు.

ఈ ట్రై సిరీస్ అక్టోబర్ 18 నుంచి ప్రారంభమవుతుంది. ఈ టోర్నీలో పాక్, శ్రీలంకతో పాటు ఇంగ్లండ్ పాల్గొంటుంది. వన్డే టోర్నీలో పాక్ కెప్టెన్‌గా షాహీన్ అఫ్రిది వ్యవహరిస్తాడు.

**శ్రీలంకతో టీ20 సిరీస్‌కు పాక్ జట్టు**

సాహిబ్‌జాదా ఫర్హాన్ (కెప్టెన్), అబ్దుల్ సమద్, అబ్రార్ అహ్మద్, అరాఫత్ మిన్హాస్, ఫఖర్ జమాన్, హసన్ నవాజ్, మహ్మద్ ఇమ్రాన్, ఖ్వాజా నఫే (వికెట్‌కీపర్), మాజ్ సదాఖత్, నసీమ్ షా, రజావుల్లా, సైమ్ అయూబ్, సల్మాన్ మిర్జా, షాదాబ్ ఖాన్, సుఫియాన్ ముకీమ్.




**వన్డే ట్రై సిరీస్ కోసం పాక్ జట్టు**

షాహీన్ అఫ్రిది (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, అరాఫత్ మిన్హాస్, బాబర్ ఆజమ్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హారిస్ రౌఫ్, హసన్ నవాజ్, ఘాజీ ఘోరి (వికెట్‌కీపర్), నసీమ్ షా, రజావుల్లా, సాద్ బైగ్ (వికెట్‌కీపర్), సైమ్ అయూబ్, సల్మాన్ అలీ ఆఘా, షాదాబ్ ఖాన్, సుఫియాన్ ముకీమ్

# రేపటి నుంచి మాస్టర్స్ సూపర్ క్రికెట్ లీగ్

**హైదరాబాద్ :** క్రికెటర్‌గా రాణించాలన్న ఆకాంక్ష ఉన్నప్పటికీ వివిధ కారణాలతో ఆ కెరీర్‌ను కొనసాగించలేక ఇతర రంగాల్లో స్థిరపడిన వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు మాస్టర్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ (ఎంసీఏహెచ్)ను ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు ఎస్పీ రెడ్డి తెలిపారు. ఇందులో తొలి ప్రయత్నంగా ఈ నెల 7వ తేదీ నుంచి రెనోవా మాస్టర్స్ సూపర్ క్రికెట్ లీగ్ (ఎంఎస్ఎల్) నిర్వహిస్తున్నట్టు సోమవారం ప్రకటించారు. ఈ లీగ్ విన్నర్ ట్రోఫీని సినీ నటుడు అలీ ఆవిష్కరించారు. ఐదు రోజుల పాటు జరిగే టోర్నీలో కేఎల్‌ఆర్ ట్రాన్స్‌ఫార్మర్స్, మా స్పేసెస్, రేజింగ్ బుల్స్, జూపర్ ఎల్‌ఈడీ బుల్లెట్స్, సన్‌క్రెస్ట్ వారియర్స్, టెర్మినస్, రీట్ మేవరిక్స్ జట్లు బరిలోకి దిగనున్నాయి. 11న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.



## స్పోర్ట్స్

### వైభవ్ వెయిట్ చేయాల్సిందే!




**లక్నో:** టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ టీ20 జట్టులో సుస్థిర స్థానం సంపాదించాలంటే మరికొంతకాలం వేచి చూడక తప్పేట్టు లేదు. మంచి ఫామ్‌లో ఉన్న అతడిని వెస్టిండీస్‌తో సిరీస్‌లో ఆడిస్తారా? లేక ఓపెనర్లుగా అభిషేక్-సంజూనే కొనసాగిస్తారా? అని చర్చలు సాగుతున్న నేపథ్యంలో భారత ప్రధాన కోచ్ గౌతం గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గౌతీ స్పందిస్తూ.. 'ఇది నాక్కూడా కొత్త అనుభవమే. అతడు (వైభవ్) మంచి ఫామ్‌లో ఉన్నాడు. కానీ జట్టులో కొంతకాలంగా నిలకడగా రాణిస్తున్న నైపుణ్యం కల్గిన ఆటగాళ్లను తీసేసి ఉన్నఫళంగా అతడిని తీసుకోవడం కరెక్ట్ కాదు. ఈ విషయాన్ని నేను వైభవ్‌కు అర్థమయ్యేలా చెప్పా. అతడు ఇంకొంత కాలం వేచి చూడాల్సిందే. ఒకవేళ వైభవ్‌ను ఆడించాల్సి వస్తే అభిషేక్, సంజూలలో ఎవరిని తప్పించాలన్నది చాలా కష్టమైన ప్రశ్న. గత రెండేండ్లుగా మెరుగ్గా ఆడుతున్న ఈ జోడీని మూడు, నాలుగు మ్యాచుల్లో సరిగ్గా ఆడలేదని, అదీగాక ఒక యువ ఆటగాడి కోసం తప్పించడం సరైన నిర్ణయం కాదు' అని చెప్పుకొచ్చాడు. జట్టు ఎంపిక విషయంలో మ్యాచ్‌కు తగ్గట్టు పరిస్థితులను బట్టి కెప్టెన్, కోచ్ నిర్ణయాలు తీసుకుంటారే తప్ప సోషల్ మీడియా ఒత్తిడితో టీమ్‌ను ఎంపిక చేయబోమని గౌతీ నొక్కిచెప్పాడు.

### తన్మయ్ సిక్సర్.. 174 రన్స్‌కే ఆస్ట్రేలియా ఆలౌట్



**అహ్మదాబాద్ :** సొంతగడ్డపై భారత అండర్-19 జట్టు ఆస్ట్రేలియాకు చుక్కలు చూపిస్తున్నది. ఇదివరకే వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసి తొలి టెస్టులోనూ నెగ్గిన జోష్‌లో ఉన్న యువ భారత్.. సోమవారం నుంచి మొదలైన రెండో అనధికారిక టెస్టులోనూ సత్తాచాటింది. యువ స్పిన్నర్ తన్మయ్ బలోడా (6/32) ఆరు వికెట్లతో విజృంభించిన వేళ తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 174 రన్స్‌కే కుప్పకూలింది. అతడికి తోడు అయాన్ ఖాన్ (2/45) సైతం రాణించాడు. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు 2 వికెట్లు కోల్పోయి 38 రన్స్ చేసింది.




## రెట్టింపు కామెడీతో 'హుషారు-2'

2018లో విడుదలై విజయవంతమైన 'హుషారు' చిత్రానికి సీక్వెల్ తెరకెక్కుతున్నది. సోమవారం 'హుషారు-2' సీక్వెల్‌ను అధికారికంగా ప్రకటించారు. రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి ఆంథోని, దినేష్‌తేజ్, శశిధర్ కోచర్లకోట తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీహర్ష దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఆసక్తినిరేకెత్తిస్తున్నది. నేటి ట్రెండ్‌కు తగినట్లుగా విభిన్న కథాంశంతో ఆద్యంతం కామెడీ ప్రధానంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని దర్శకుడు తెలిపారు. తొలిభాగానికి మించిన రెట్టింపు వినోదంతో ఈ సీక్వెల్‌ను ఉంటుందని, షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. ఈ ఏడాది చివరలో చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: సన్ని ఎం ఆర్, నిర్మాతలు: రాహుల్ వర్మ, కె.వీణా రాణి, కె.హనుమంత్ రాజు, రచన-దర్శకత్వం: శ్రీహర్ష కొనుగంటి

# గ్రిప్పింగ్ హారర్ ఎలిమెంట్స్‌తో 418

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీమూవీమేకర్స్ నుంచి రానున్న ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ '418'. అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్న ఈ చిత్రంలో చైత్ర ఆచార్, సూర్యరాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల, శశాంక్ పాటిల్ కీలకపాత్రధారులు. కీర్తన్ నాదగౌడ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం దసరా కానుకగా ఈ నెల 23న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్నది. హారర్ మిస్టరీతో ఈ సినిమా సంచలనం సృష్టించడం ఖాయమని, స్టన్నింగ్ విజువల్స్, చిల్లింగ్ పెర్‌ఫార్మెన్స్, హంటింగ్ స్కోర్, సూపర్ నేచురల్ థ్రిల్స్‌తో గ్రిప్పింగ్ హారర్ ఎక్స్‌పీరియన్స్‌ను ఈ సినిమా అందివ్వబోతున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: దినేష్ దివాకర్, సంగీతం: వెంకీ జీజీ, నిర్మాతలు: నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్.



## భయపెట్టే పోతిరెడ్డిపల్లి

పవన్, మౌనిక, సిరి ప్రధానపాత్రధారులుగా రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ 'పోతిరెడ్డిపల్లి'. అశోక్ రొయ్య దర్శకత్వంలో జేరమ్ విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రారంభోత్సవం సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నటుడు బాబూమోహన్ క్లాప్ కొట్టగా, ప్రముఖ దర్శకుడు, కొరియోగ్రాఫర్ అమ్మ రాజశేఖర్ కెమెరా స్విచాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు వీఎన్ ఆదిత్య తొలిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య, దర్శకుడు వి.సముద్ర, ఓయూ శంకర్ గుండేటి ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఆసక్తికరమైన హారర్ థ్రిల్లర్ కథాంశంతో ఈ సినిమా రూపొందుతున్నదని హీరో పవన్ తెలిపారు. ఇరుముడి సాయిస్వరూప్, సునీత మనోహర్, ఆనంద్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి సంగీతం: ర్యాప్ రాక్ షకీల్, సమర్పణ: త్రిపుర మీడియా, ఆరాధ్య క్రియేషన్స్.



## 'కాకా' మూవీ.. కీలక పాత్రలో బాలీవుడ్ నటుడు



చిరంజీవి ప్రధాన పాత్రలో, దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న చిత్రం 'కాకా'. ఈ సినిమా 2027 జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో చిరంజీవి 'కదిరి కాళిదాస్'గా కనిపించనున్నారు. అయితే తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేశారు. దర్శకుడు బాబీ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.'ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం ప్రముఖ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్‌ను 'కాకా' చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో ఆయన అత్యంత కీలకమైన పాత్రలో కనిపించనున్నారు' అని ఆయన పేర్కొన్నారు.



## అప్పులన్నీ తీరిస్తే అదే ఆనందం

ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతున్నారు హీరో కిరణ్ అబ్బవరం. స్వీయ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న తాజా చిత్రానికి 'రియాలిటీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. జాయ్ ఫిల్మ్స్ పతాకంపై సుధాకర్ చాగంటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం మచిలీపట్నంలో చిత్రీకరణ జరుగుతున్నది. సోమవారం టైటిల్‌ను ప్రకటిస్తూ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఇందులో హోటల్‌ను నడుపుకునే ఆనంద్ అనే వ్యక్తిగా కనిపించారు కిరణ్ అబ్బవరం. కుటుంబానికి ఉన్న అప్పులన్నీ తీర్చినరోజే తనకు నిజమైన ఆనందమని చెబుతుంటాడు. మధ్యతరగతి యువకుడి జీవితాన్ని ప్రతిబింబిస్తూ 'రియాలిటీ' టైటిల్‌కు తగినట్లుగా ఆయన పాత్ర సాగింది. డిసెంబర్ 25న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. దేవికాభట్, శరత్‌కుమార్, సాయికుమార్, రోహిణి, అన్నపూర్ణమ్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, రచన-దర్శకత్వం: కిరణ్ అబ్బవరం.

# సాధారణ టికెట్ రేట్లతోనే 'రణబాలి'

అగ్ర హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'రణబాలి' ఈ నెల 16న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాల్లో బిజీగా గడుపుతున్నది. ఈ సినిమా టికెట్ రేట్లను పెంచబోమని, సాధారణ రేట్లకే సినిమాను ప్రదర్శించబోతున్నామని మేకర్స్ సోషల్‌మీడియా ద్వారా వెల్లడించారు. ఏపీలో ఈ సినిమా ధరల్ని పెంచబోతున్నారనే వార్తల్ని చిత్రబృందం ఖండించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో టికెట్ రేట్ల పెంపు కోసం ప్రభుత్వాలకు ఎలాంటి దరఖాస్తు చేయలేదని, సినిమా కంటెంట్‌పై తమకు పూర్తి నమ్మకం ఉందని మేకర్స్ ఆ ప్రకటనలో వెల్లడించారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై వై.రవిశంకర్, నవీన్ యెర్నేని ఈ చిత్రాన్ని నిర్మించారు. 8వ తేదీన ట్రైలర్: 'రణబాలి' ట్రైలర్‌ను ఈ నెల 8న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, విజయ్-రష్మిక ఇంటర్వ్యూలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు.



వార్తాతరంగాలు


# విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

ఓటు చోరీ అంశం, సీఈసీ ఏకపక్ష నిర్ణయాలపై రగులుతున్న విపక్షాలు ఈసీ ముట్టడికి దిగాయి. సేవ్ డెమోక్రసీ పేరుతో పార్లమెంట్ నుంచి నిర్వచన్ సదన్ వరకు విపక్ష ఎంపీలు భారీ పాదయాత్ర చేపట్టారు. ూ×= పేరుతో ఏకంగా 13 కోట్ల ఓట్లను గల్లంతు చేశారని ఆరోపిస్తున్న విపక్షాలు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. ర్యాలీలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, జైరాం రమేశ్ సహా పలువురు విపక్ష నేతలు పాల్గొన్నారు. చేతుల్లో భారీ బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేస్తూ దూసుకెళ్లారు. నీతి ఆయోగ్ ఆఫీస్ వద్ద పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే బైఠాయించారు. కేంద్ర ప్రభుత్వానికి, జ్ఞానేశ్ కుమార్?కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ తదితరులు బారికేడ్లు ఎక్కిమరీ ముందుకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత రాహుల్?, ప్రియాంక సహా పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. బస్సులో తరలించారు.

ూ×= పేరుతో దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓట్లను తొలగించారని ఇది భారత రాజకీయ చరిత్రలోనే అతిపెద్ద మోసమని ఇండీ కూటమి నేతలు మండిపడుతున్నారు. స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమ కనుసన్నల్లో నడిచేలా వాడుకుంటోందని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ నిర్ణయాలు మిగతా ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుండానే జరిగాయని కొన్ని నివేదికలను విపక్షాలు ఉటంకిస్తున్నాయి. ఫామ్–6 మార్పులను సుప్రీంకోర్టు ఆమోదించిందంటూ సెప్టెంబర్ 26న ఎన్నికల సంఘం తప్పుదోవ పట్టించిందని సీపీఐ ఎంపీ సంతోష్ కుమార్ ఆరోపించారు. సీఈసీ కాస్త చీటింగ్ ఎలక్షన్ కమిషనర్‌గా మారిపోయారని విపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. తక్షణమే ఎస్ఐఆర్‌ను రద్దు చేసి, తొలగించిన ఓటర్లందరినీ తిరిగి జాబితాలో చేర్చాలని విపక్షాలు డిమాండ్ చేశారు.

విపక్ష ఎంపీల ర్యాలీ నేపథ్యంలో దిల్లీలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పార్లమెంట్ నుంచి నిర్వచన్ సదన్‌కు వెళ్లే మార్గాలన్నింటినీ పోలీసుల అధీనంలోకి తీసుకుని, బ్యారికేడ్లు పెట్టి ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఈసీ కార్యాలయం, మంత్రుల నివాసాల వద్ద పారామిలిటరీ, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ బలగాలను మోహరించారు. భద్రతా కారణాల దృష్ట్యా పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలను సైతం నిలిపివేశారు.

ఇక ఈ నెల 10వ తేదీ నుంచి 20 వరకూ దేశవ్యాప్తంగా శాంతియుత ర్యాలీలను కాంగ్రెస్ పార్టీ నిర్వహించనుంది. ఈ




నెల 25 నుంచి నవంబరు 25వ తేదీ వరకూ ఓటు బచావో దేశ్ బచావో సీఈవో హటావో పేరుతో రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ర్యాలీలను పార్టీ నిర్వహించనుంది. గ్రామ స్థాయిలో రచ్చబండలను జరపనుంది. ఈ సమయంలో కార్యకర్తలు ఓట్లు కోల్పోయిన వారిని కలుస్తారు. ఓటర్ల జాబితాలో వారి పేర్లను చేర్పించేందుకు చర్యలు చేపడతారు. నవంబరు 1వ తేదీన దిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరగనుంది. సీఈసీ కార్యాలయం వద్ద మంగళవారం విపక్ష ఇండియా కూటమి నిర్వహించే నిరసనకు తాము హాజరు కాబోమని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించింది.

### 'ఇక చాలు బ్రో'

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాల్సిందేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టిన ఆయన "జ్ఞానేశ్ కుమార్, ఇక చాలు బ్రో. రాజీనామా చేసే సమయం ఆసన్నమైంది" అని అన్నారు. దిల్లీలో సేవ్ డెమోక్రసీ పేరుతో విపక్ష ఎంపీలు ర్యాలీ చేస్తున్న సమయంలోనే రాహుల్ ఈ పోస్టు చేయడం గమనార్హం.

### హిట్లర్ తరహా పాలన వస్తుంది!

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ సర్కార్?పై తీవ్ర విమర్శలు చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజల హక్కులను హరించివేస్తోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఈసీ పనిచేస్తున్నారని ఖర్గే ఆరోపించారు. "చూడండి, మోదీ ప్రభుత్వం ప్రజల హక్కులన్నింటినీ హరించివేస్తోంది. అందుకే మేము ఆ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం. స్వాతంత్రం తర్వాత మనం పొందిన సార్వత్రిక వయోజన ఓటు హక్కును ఈ ప్రభుత్వం ఈ రోజు అంతం చేయడానికి పనిచేస్తోంది. సీఈసీ కేవలం ప్రభుత్వం చేతిలోని ఓ కీలుబొమ్మ. మోదీ, అమిత్ షా ఏమి చెబితే జ్ఞానేశ్ కుమార్? అది చేస్తున్నారు. ఎన్నికల సంఘం పనితీరు ఇలా ఉండడం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి హానికరం. దీని వల్ల ప్రజాస్వామ్యం నాశనం అవుతుంది. రాజ్యాంగం అంతమవుతుంది. హిట్లర్ తరహా పాలన వస్తుంది. దీనితో మొత్తం ప్రజానీకం బానిసత్వంలోకి నెట్టివేయబడుతుంది. స్వాతంత్రం పొందిన ప్రజలు మరోసారి బానిసత్వంలోకి బలవంతంగా నెట్టబడుతున్నారు" అని ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. అందుకే దీనికి వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతలు పోరాడుతున్నారని ఆయన చెప్పారు. తాము కచ్చితంగా తమ లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### ఓటు హక్కు హరిస్తున్నారు!

కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఎస్?ఐఆర్? ప్రక్రియ ద్వారా పౌరుల ఓటు హక్కును హరిస్తోందని ఆరోపించారు. ఫారమ్ 6, 7ల్లో చేసిన మార్పులపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. "ఇది చాలా తీవ్రమైన సమస్య. 18 ఏళ్ల పైబడిన ప్రతి భారతీయ పౌరుడికి తమకు నచ్చే వ్యక్తి ఓటు వేసే హక్కు ప్రాథమిక హక్కు ఉంటుంది. కానీ ఎన్నిక సంఘం చేపట్టిన ఎస్?ఐఆర్? ప్రక్రియ మన పౌరులను వారి ప్రాథమిక హక్కుకు దూరం చేస్తోంది. అందుకే సుప్రీంకోర్టు కూడా ఈ సమస్యను పరిగణనలోకి తీసుకుందని, ఎస్?ఐఆర్? ప్రక్రియలో ఫారమ్ 6, 7ల్లో మార్పులను ఆందోళనకర అంశాలుగా గుర్తించింది" అని కార్తీ చిదంబరం పేర్కొన్నారు.

2017, 2019, 2022, 2024 ఎన్నికల్లో అక్రమాలు జరిగాయ్! సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా సీఈసీపై తీవ్ర ఆరోపణలు చేశారు. 2017, 2019, 2022, 2024 ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ అక్రమాలకు పాల్పడిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. "గతంలో కూడా జ్ఞానేశ్ కుమార్?పై ఆరోపణలు వచ్చాయి. 2017. 2019, 2022, 2024ల్లో ఎన్నికల సంఘం అక్రమాలకు పాల్పడింది. ఇక బంగాల్?లో అయితే వారు పూర్తిగా బహిరంగంగానే అక్రమాలకు పాల్పడ్డారు. ఇది ఎవరికీ కనిపించదు? ఇక యూపీ ఉపఎన్నికల్లో ఓట్ల చోరీ ఎలా జరిగిందో స్పష్టంగా కనిపించింది. చండీగఢ్? ట్రిక్?ను ఎవరైనా మరిచిపోగలరా?" అని ఆయన అన్నారు. అందువల్ల సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### మోదీ, షా, జ్ఞానేశ్ రాజీనామా లిచేయాల్సిందే!

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి నేతలు, మద్దతుదారులు దిల్లీ వీధుల్లో మంగళవారం ర్యాలీ చేశారు. ఆ తర్వాత కూటమికి చెందిన ఎంపీలు నీతి ఆయోగ్ కార్యాలయం సమీపంలో నిరసన చేపట్టారు. ఈ నిరసన ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్?సీపీ –ఎస్పీ ఎంపీ సుప్రియా సూలేతోపాటు పలువురు ఇండీ కూటమి నేతలు పాల్గొన్నారు.

# మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు

ప్రధాని మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నలుగురూ కలిసి దేశానికి వ్యతిరేకంగా 'ఓటు చోరీ' కుట్రకు పాల్పడ్డారని, ఇది ముమ్మాటికీ 'దేశద్రోహం' అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో వీరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం తథ్యమని హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా మంగళవారం ఇండీ కూటమి ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కదం తొక్కారు. పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దాదాపు 300 మంది ర్యాలీగా వెళ్లారు. అయితే ఆకాశ్ వాణి భవన్, నీతి ఆయోగ్ కార్యాలయాల సమీపంలో భద్రతా సిబ్బంది రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇతర ఎంపీలను అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఆకాశ్ వాణి భవన్ కాంప్లెక్స్ లోపల బైఠాయించిన విపక్ష నేతలు అక్కడి నుంచే తమ నిరసన తెలిపారు. నరేంద్ర మోదీ, అమిత్ షా, మోహన్ భాగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారు. ఈ విషయం దేశమొత్తానికి తెలుసు. కానీ మేం రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రయత్నిస్తున్నాం. కొద్దిసేపటి క్రితం దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఇతర కమిషనర్లను కలవడానికి నిర్వచన్ సదన్(ఎన్నికల ప్రధాన కార్యాలయం) వైపు వెళ్లాం. అయితే, ఈసీ కార్యాలయానికి




కేవలం 50 గజాల దూరంలో పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు. నాకు అర్థం కాని విషయం ఏంటంటే, కోట్లాది మంది ప్రజలు ఓట్లేసి గెలిపించిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటి ఎన్నికల కమిషనర్లు మమ్మల్ని ఎందుకు కలవడం లేదు పోలీసులు మమ్మల్ని ఎందుకు అడ్డుకుంటు న్నారు? ప్రజల గొంతుకగా వచ్చిన ఎంపీలను కలవడానికే సీఈసీ నిరాకరిస్తే దేశంలో ప్రజాస్వామ్య పరిస్థితి ఏంటి"

### సీఈసీ రాజీనామా చేయాల్సిందే!

భారీ భద్రత నడుమ ప్రతిపక్ష ఎంపీలను ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారని సీపీఐ ఎంపీ పి సందోశ్ కుమార్ పేర్కొన్నారు. సీఆర్‌పీఎఫ్, ఆర్ఏఎఫ్, ఇతర బలగాలతో భద్రతా సిబ్బందిని భారీగా మోహరించి సీఈసీ ప్రధాన కార్యాలయం వైపు వెళ్లకుండా నిలువరించారని చెప్పారు. మరోవైపు, విపక్షాల పాదయాత్రను అడ్డుకున్న తర్వాత, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓ బ్రియన్‌తో సహా పలువురు ప్రతిపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే అరెస్టులు తమ సమస్యకు పరిష్కారం కాదని, సీఈసీ రాజీనామా చేయాల్సిందేనని విపక్ష నేతలు స్పష్టం చేశారు. అంతవరకు తమ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. కాగా, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ సమయంలో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు, సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి 14 సార్లు అభ్యంతరాలు లేవనెత్తారని వార్త కథనాలు వెలువడడంతో రాజకీయంగా తీవ్ర దుమారం తలెత్తింది. దీంతో ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై విరుచుకుపడ్డాయి. అలాగే, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫారం– 6లో చేసిన మార్పుపై కూడా ప్రతిపక్ష నాయకులు ప్రశ్నలు లేవనెత్తారు. మరోవైపు, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) కూడా ఈ అంశంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఈసీ రాజీనామా చేసి, క్రిమినల్ చర్యలను ఎదుర్కోవాలని పేర్కొంది.

### పోలీసుల అదుపులో రాహుల్

దిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద కొనసాగుతున్న విపక్షాల నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనతో పాటు కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా, అమరీందర్‌సింగ్‌తో పాటు ఇండీ కూటమి నేతలు, కార్యకర్తలను కూడా అదుపులోకి తీసుకున్నారు.

# వాయు కాలుష్యంతో వరదలను ముందే అంచనా వేయొచ్చా?

నగరాల్లో భారీ వర్షాలు కురిసినప్పుడు వరదలు ఏ ప్రాంతాలను ముంచెత్తుతాయో ముందుగానే అంచనా వేయడం అధికారులకు పెద్ద సవాల్‌గా మారుతోంది. ముఖ్యంగా వేగంగా విస్తరిస్తున్న మహానగరాల్లో వర్షం ఎంత పడుతుంది ఎక్కడ ఎక్కువగా కురుస్తుంది ఆ నీరు ఎటువైపు ప్రవహిస్తుంది రిజర్వాయర్లకు ఎంత నీరు చేరుతుంది వంటి అంశాలపై కచ్చితమైన అంచనాలు అవసరం. ఈ దిశగా ఐఐటీ మద్రాస్ నేతృత్వంలోని అంతర్జాతీయ పరిశోధన కొత్త అవకాశాన్ని సూచిస్తోంది. వాతావరణంలో ఉండే కాలుష్య కణాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా భారీ వర్షాలు, తద్వారా పట్టణ వరదల అంచనాలను మరింత మెరుగుపరచవచ్చని అధ్యయనం వెల్లడించింది. వాతావరణంలో తేలియాడే అత్యంత సూక్ష్మ కణాలను ఏరోసోల్స్‌గా పిలుస్తారు. ఇవి మేఘాల ఏర్పాటు, వర్షపాత ప్రక్రియపై ప్రభావం చూపగలవు. ముఖ్యంగా మేఘాల్లో నీటి బిందువులు ఏర్పడటానికి దోహదపడే కణాలను క్లౌడ్ కండెన్సేషన్ న్యూక్లియై (సీఎన్ఎన్) అంటారు. ఇప్పటివరకు పట్టణ వరదల అంచనాల్లో ప్రధానంగా వర్షపాతం నుంచి నీటి ప్రవాహాన్ని లెక్కించే విధానాలపైనే దృష్టి ఉండేది. అయితే వర్షం పడటానికి ముందూ, వర్షం కురిసే సమయంలోనూ వాతావరణంలో జరిగే మార్పులు వర్షం పడే ప్రాంతం, తీవ్రత, వ్యవధిపై ప్రభావం చూపుతాయని పరిశోధకులు చెబుతున్నారు. ఈ అంశాలను వాతావరణ నమూనాల్లో చేర్చడం ద్వారా భారీ వర్షాల అంచనాలను మరింత కచ్చితంగా రూపొందించవచ్చని తెలిపారు.

### 2015 చెన్నై వరదలే ప్రాతిపదిక

ఈ పరిశోధన కోసం 2015 డిసెంబరులో చెన్నైని అతలా కుతలం చేసిన భారీ వర్షాలు, వరదలను కేస్ స్టడీగా తీసుకున్నారు. అప్పటి విపరీత వర్షపాతం కారణంగా నగరంలోని అనేక ప్రాంతాలు నీట మునిగాయి. రిజర్వాయర్లకు భారీగా నీరు చేరడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. చెన్నైలోని అడయార్ బేసిన్‌ను ప్రధానంగా తీసుకున్న పరిశోధకులు.. వాతావరణంలోని ఏరోసోల్స్, సీఎన్ఎన్ స్థాయిల్లో మార్పులు వర్షపాతంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో పరిశీలించారు. అనంతరం ఆ వర్షపు నీరు ఎలా ప్రవహిస్తుంది, రిజర్వాయర్లకు ఎంత నీరు చేరుతుంది, ఏ ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశముంది వంటి అంశాలను మోడలింగ్ ద్వారా విశ్లేషించారు.

అధ్యయనంలో వాతావరణ ప్రక్రియలను అంచనా వేయడానికి వెదర్ రీసెర్చ్ అండ్ ఫోర్‌కాస్టింగ్ (డబ్ల్యూఆర్ఎఫ్) మోడల్‌ను ఉపయోగించారు. వివిధ ఏరోసోల్ పరిస్థితుల్లో 2015 చెన్నై వర్షాలను అనుకరించారు. డబ్ల్యూఆర్ఎఫ్ ద్వారా లభించిన వర్షపాత సమాచారాన్ని అనంతరం హైడ్రాలజికల్ మోడల్ హెచ్?ఈసీ– హెచ్?ఎంఎస్?తో అనుసంధానించారు. దీని ద్వారా వర్షం నుంచి ఏర్పడే నీటి ప్రవాహాన్ని అంచనా వేశారు. ఆ తర్వాత హెచ్?ఈసీ–ఆర్?ఏఎస్ మోడల్‌ను ఉపయోగించి నీరు ఏ ప్రాంతాల్లో ఎంత మేరకు విస్తరిస్తుందో, వరద ముంపు పరిస్థితి ఎలా ఉంటుందో విశ్లేషించారు. అంటే వాతావరణంలో మొదలయ్యే ప్రక్రియ నుంచి వర్షపాతం, నీటి ప్రవాహం, చివరకు పట్టణ వరదల వరకు మొత్తం ప్రక్రియను ఒకదానితో ఒకటి అనుసంధానించి అధ్యయనం చేశారు.

### వర్షపాత అంచనాల్లో 22 శాతం మెరుగుదల

అధ్యయనంలో కీలక ఫలితాలు వెలుగులోకి వచ్చాయి. వాతావరణంలోని ఏరోసోల్స్‌ను ప్రత్యేకంగా మోడల్‌లో చేర్చినప్పుడు అడయార్ బేసిన్‌లో అనుకరించిన వర్షపాతంలో దాదాపు 22 శాతం మెరుగుదల కనిపించింది. ఇదే మెరుగుదల తదుపరి దశల్లోనూ కొనసాగింది. వర్షపాత అంచనాలను హైడ్రాలజికల్, హైడ్రాలిక్ మోడళ్లతో అనుసంధానించినప్పుడు వరద ముంపు అనుకరణ కచ్చితత్వం దాదాపు 50 శాతం మెరుగుపడినట్లు పరిశోధకులు గుర్తించారు.

## భారత వాయుసేన నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

భారత వాయుసేనకు తదుపరి అధిపతిగా ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్ నియమితులయ్యారు. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా సేవలందిస్తున్న ఆయన, వాయుసేన 29వ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. అక్టోబర్ 31 ప్రస్తుత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజున నూతన ఎయిర్? చీఫ్‌గా ఆశుతోష్ దీక్షిత్ బాధ్యతలు చేపట్టనున్నారు.

### దాదాపు 40 ఏళ్ల సేవ

ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్ వాయుసేనలో దాదాపు నాలుగు దశాబ్దాల అనుభవం కలిగిన సీనియర్ ఫైటర్ పైలట్. 1966 డిసెంబర్ 9న జన్మించిన దీక్షిత్ 1986 డిసెంబర్ 6న భారత వాయుసేన ఫైటర్ స్ట్రీమ్‌లో చేరారు. అప్పటి నుంచి వివిధ కీలక హోదాల్లో సేవలందించిన ఆయనకు ఆపరేషనల్, శిక్షణ, విధాన రూపకల్పన, విమాన పరీక్షలు, వ్యూహాత్మక ప్రణాళిక వంటి విభాగాల్లో విస్తృత అనుభవం ఉంది. ఆయన ప్రయాణంలో ఫైటర్ పైలట్‌గా మాత్రమే కాకుండా ప్రయోగాత్మక టెస్ట్ పైలట్, ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఎయిర్? మార్షల్ దీక్షిత్?కు 3,500 గంటలకు పైగా విమాన ప్రయాణ చేశారు. అలాగే భారత వాయుసేనలోని పలు కీలక యుద్ధ, శిక్షణ విమానాలను నడిపిన అనుభవం కూడా ఉంది. మిరాజ్–2000, వివిధ మిగ్ సిరీస్ విమానాలు, కిరణ్, జాగ్వార్, ఐఎల్–78, హాక్‌తో పాటు స్వదేశీ తేజస్‌లోనూ ఆయన ప్రయాణించారు. ప్రయోగాత్మక టెస్ట్ పైలట్‌గా పనిచేసిన అనుభవం, భవిష్యత్ విమాన సాంకేతికత, యుద్ధ సామర్థ్యాలపై ఆయనకు ప్రత్యేక అవగాహనను కల్పించింది.

### కీలక ఆపరేషన్లలో అనుభవం

అశుతోష్ దీక్షిత్ కెరీర్‌లో పలు ముఖ్యమైన సైనిక ఆపరేషన్లలో కూడా పాల్గొన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో చేపట్టిన ఆపరేషన్ సఫేద్ సాగర్, దేశంలోని అంతర్గత భద్రతకు సంబంధించిన ఆపరేషన్ రక్షక్, ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో కూడా కీలక పాత్ర పోషించారు. ఫైటర్ స్క్వాడ్రన్‌కు నాయకత్వం వహించడంతో పాటు పశ్చిమ రంగంలోని కీలక ఫైటర్ ఎయిర్‌బేస్‌కు కమాండర్‌గా వ్యవహరించారు. దక్షిణ ప్రాంతంలోని ఫైటర్ ట్రెనింగ్ బేస్‌కు కూడా నాయకత్వం వహించారు.

### పలు కీలక హోదాల్లో సేవలు

వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా బాధ్యతలు చేపట్టకముందు ఆశుతోష్ దీక్షిత్ సెంట్రల్ ఎయిర్ కమాండ్‌కు అధిపతిగా పనిచేశారు. అనంతరం చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ చైర్మన్‌కు చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా సేవలందించారు. అంతకుముందు డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఈ హోదా ప్రధానంగా వాయుసేన భవిష్యత్ ప్రణాళికలు, విధాన నిర్ణయాలు, ఆపరేషనల్ సామర్థ్యాల అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను పర్యవేక్షిస్తుంది. ఎయిర్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ రిక్వైర్‌మెంట్స్, అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ (ప్రాజెక్ట్స్), అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ (ప్లాన్స్) వంటి బాధ్యతలు కూడా నిర్వహించారు.

### పలు పురస్కారాలు

ఆశుతోష్ దీక్షిత్ నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. బంగ్లాదేశ్‌లో స్టాఫ్ కోర్సును పూర్తి చేసిన ఆయన, దిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజీ నుంచి కూడా పట్టా పొందారు. దీర్ఘకాలిక సేవలకు గుర్తింపుగా ఆయనకు పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. 2006లో వాయుసేన, 2011లో విశిష్ట సేవా, 2023లో అతివిశిష్ట సేవా మెడల్స్ అందుకున్నారు. తాజాగా 2026లో పరమ విశిష్ట సేవా పతకం కూడా ఆయనకు లభించింది.

## ప్రభుత్వ అధినేతగా 25ఏళ్లు



25 ఏళ్ల సుదీర్ఘ కాలంపాటు ప్రభుత్వ అధినేతగా పనిచేసిన ప్రధాని మోదీ నాయకత్వాన్ని కేంద్ర కేబినెట్ మంగళవారం ప్రశంసించింది. తొలుత గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత భారత ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడింది. 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళ్తున్నారని పేర్కొంది. విశేష జనాదరణ పొందుతూ మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేస్తూ, ఈ మేరకు కేంద్ర కేబినెట్ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. గుజరాత్‌లో వరుసగా మూడుసార్లు సేవలందించిన మోదీ విజయవంతమైన కార్యక్రమాలు చేపట్టారని, అక్కడ అమలు చేసిన పథకాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ దార్శనికతతో ముందుకెళ్తున్నారని క్యాబినెట్ వెల్లడించింది. ఇదిలా ఉండగా, ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్, లాజిస్టిక్స్ అథారిటీ–ఝూూ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్రవేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రవాణా రంగంలో పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఝూూ తోడ్పడనుందని కేంద్ర ఐటీ, సమాచారశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వివిధ మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయ లోపాలను అరికట్టి మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచేలా ఈ సంస్థ పనిచేస్తుందని వెల్లడించారు. 500 కోట్లు పైబడి చేపట్టే మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల సాంకేతిక అర్హతలను ఝూూ మదింపు చేస్తుందని వివరించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటుకు ఆమోదం లభించిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ గ్రోత్ ఫండ్ ద్వారా మీవీజులకు దీర్ఘకాలంలో అవసరమైన పెట్టుబడులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తద్వారా వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకోవడానికి, నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి వీలవుతుందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

## సాయంత్రం 4 వరకు ఏ పార్టీ మాతో భేటీకి సమయం కోరలేదు




కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిల్లీలో చేపట్టిన ధర్నాపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది. సాయంత్రం 4 గంటల వరకు ఏ రాజకీయ పార్టీ కూడా భేటీకి సమయం కోరలేదని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘాన్ని కలవాలంటే అధికారిక ప్రతినిధి ద్వారా ముందుగా అపాయింట్‌మెంట్ కోరాలని పేర్కొంది. ఇరు పక్షాల పరస్పర అంగీకారంతో భేటీ సమయం ఖరారు చేయడం గతేడాది నిర్దేశించిన విధానమని తెలిపింది. 240 మంది ఎంపీలతో పార్లమెంట్ అనెక్స్‌లో భేటీ నిర్వహించాలని కాంగ్రెస్ నుంచి ప్రతిపాదన వచ్చిందన్న ఈసీ ఆ ప్రతిపాదన అసాధారణమైనదని స్పష్టం చేసింది. ఎంపీల వినతిపత్రం స్వీకరించేందుకు సీనియర్ అధికారిని పంపుతామని తేల్చిచెప్పింది. తమ ప్రతిపాదనను ఎంపీలు తిరస్కరించారని వివరించింది. రాజకీయ పార్టీలు ఎప్పుడైనా తమను కలిసేందుకు కోరవచ్చన్న ఎన్నికల సంఘం సౌకర్యాన్ని బట్టి భేటీ తేదీ, సమయాన్ని నిర్ణయిస్తామని వెల్లడించింది.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137